సాక్షి
గురువారం 31-8-2017
24|7 హైదరాబాద్



లావణ్య లుక్.. తాప్సీ తళుక్


అందాల తారలు తాప్సీ..లావణ్యా త్రిపాఠీ బుధవారం సిటీలో సందడి చేశారు. కూకట్‌పల్లి మంజీరా మాల్‌లో రెడ్ ఎఫ్‌ఎం నిర్వహించిన కార్యక్రమంలో పాటలు పాడుతూ..అభిమానులతో ముచ్చటిస్తూ లావణ్యా త్రిపాఠీ హుషారెత్తించింది. బంజారాహిల్స్‌లో ఓ బ్రాండెడ్ దుస్తుల షోరూంను ప్రారంభించిన తాప్సీ ఫ్యాషన్ ముచ్చట్లతో అభిమానులను అలరించింది.



- సెంటర్‌స్ప్రెడ్‌లో▸

కొత్తగా ఉంది..
ఇదే బాగుంది

భళా..బాలె



20లో▸

రవీంద్రభారతిలో బుధవారం రాత్రి స్టెప్స్ స్టూడియో ఆధ్వర్యంలో అమెరికన్ డ్యాన్సర్ టేలర్ గోర్డాన్ నిర్వహించిన బాలెలో ఓ దృశ్యం ...

'పంపింగ్' ముప్పు!

- కోర్ సిటీలో వర్షం నీరు డ్రైనేజీల్లోకి మళ్లింపు
- సెల్లార్ గుంతల్లో నిలిచిన వరద నీరు యథేచ్ఛగా పంపింగ్ చేస్తున్న వైనం...
- ఉప్పొంగుతున్న పైపులైన్లు, మ్యాన్‌హోళ్లు
- నీట మునుగుతున్న ప్రధాన రహదారులు
- అక్రమాలను గుర్తించిన జలమండలి
- 500 భవంతులకు నోటీసులిచ్చేందుకు సన్నాహాలు

నగరంలో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. పైపులైన్లు ఉప్పొంగుతున్నాయి. రోడ్లు జలాశయాలను తలపిస్తున్నాయి. ఇందుకు వర్షం ఒక్కటే కారణం కాదని జలమండలి గుర్తించింది. బహుళఅంతస్తుల భవంతులు, మాల్స్, ప్రధాన ఆస్పత్రులు, షాపింగ్‌మాల్స్, హోటళ్ల సెల్లార్ గుంతల్లో భారీగా నిలిచిన వర్షపునీటిని అక్రమంగా మురుగునీటి పైపులైన్లలోకి పంపింగ్ చేయడం వల్లే కోర్ సిటీలో వరదనీటి సమస్యలు అధికమవుతున్నాయని జలమండలి క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ఒకటి కాదు..రెండు కాదు..ప్రధాన నగరంలో ఇలాంటి భవంతులు సుమారు 500 వరకు ఉన్నట్లు బోర్డు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ భవనాల యజమానులకు నోటీసులు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

- సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 6లో

పాయింట్ల వరద

- యథేచ్ఛగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన
- నెల రోజుల్లోనే 70, 804 పాయింట్ల నమోదు
- రెండు సార్లు డ్రంకన్ డ్రైవింగ్‌లో ఒకే ఒక్కడు

నగరంలో వాహనదారులు యథేచ్ఛగా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించారు. హెల్మెట్, సీటు బెల్టు వంటి నిబంధనలను బేఖాతర్ చేశారు. ప్రమాదకరమైన డ్రైవింగ్‌తో హడలెత్తించారు. మద్యం సేవించి పట్టుబడ్డారు. ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసులు కొత్తగా ప్రవేశపెట్టిన పెనాల్టీ పాయింట్‌లు అమల్లోకి వచ్చిన నెల రోజుల వ్యవధిలో ఏకంగా 70, 804 పాయింట్‌లు నమోదయ్యాయి. ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో పెద్దగా అవగాహన పెంపొందడం లేదనేందుకు ఇదే నిదర్శనం.

- సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 6లో

స్పందించిన మంత్రులు

సాక్షి ఎఫెక్ట్..

కంటోన్మెంట్: కంటోన్మెంట్ అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించిందని 'చెంతనే ఉంటూ చింతలు తీర్చరే.!' శీర్షికతో 'సాక్షి' బుధవారం కంటోన్మెంట్ జోన్‌లో ప్రచురించిన కథనానికి మంత్రులు స్పందించారు. కేసు విషయమై బుధవారం సికింద్రాబాద్ రైల్వే కోర్టులో హాజరయ్యేందుకు వచ్చిన మంత్రులు కేటీఆర్, నాయిని, పద్మారావుల దృష్టికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఈ కథనాన్ని తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బోర్డు ఉపాధ్యక్షుడు రామకృష్ణ, సభ్యుడు పాండుయాదవ్ మంత్రులను కోరారు. స్పందించిన మంత్రి కేటీఆర్ గురువారం మెట్రో భవన్‌లో తన ఆధ్వర్యంలో జరగనున్న సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే సాయన్నతో కలిసి రావాలని వారికి సూచించారు.



కోర్టు ఆవరణలో 'సాక్షి' కథనాన్ని చదువుతున్న మంత్రులు

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

NIT నం.	పని పేరు	అంచనా మొత్తం/ECV	బిడ్ స్వీకరణకు ప్రారంభ తేదీ/ ఆఖరి తేదీ & సమయాలు	అధికారి పేరు, చిరునామా &సెల్ నం.
32/SE(H)GHMC/ 2017-18	రూ. 3736.80 లక్షల నుండి రూ. 135459.00 లక్షల వరకు వ్యయంతో మౌలిక వసతుల పనుల కొరకు ఐటం రేట్ ప్రాతిపదిక మరియు హౌసింగ్ పనుల కోసం చ.అ.ల (చదరపు అడుగులు) రేటు ప్రాతిపదికన కన్వెన్షనల్ RCC ఫ్రేమ్డ్ స్ట్రక్చర్ లేదా ఏదేని నిరూపిత టెక్నాలజీతో 09 లొకేషన్లలో 2 BHK హౌసింగ్ నిర్మాణం మరియు మౌలిక వసతుల పనులు. మొ॥వి.	272598.00 లక్షలు	05.09.17న సా.4.00 గం./ 22.09.17న మ.3.30 గం.	S.E.(H) GHMC సెల్ నం. 9963333741
29/SE(P-CZ)/ GHMC/ 2017-18 (3RD CALL)	1) GHMCలో పురానాపూల్ జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్‌లో జంక్షన్ అభివృద్ధి చేయుట 2) యశోద హాస్పిటల్ (CHO నుండి ch15 వరకు) mt వైపు పిక్‌నిక్ బేకరీ మరియు యశోద హాస్పిటల్ ఆవరణ ముందు (ch 375 నుండి Ch 455 వరకు) mts నుండి ప్రస్తుత ఓపెన్ డ్రెయిన్ (పంజాగుట్ట నాలా), EE (PD-CZ), GHMC వరకు గతంలో MCH ఏరియా - బ్యాలెన్స్ గ్యాప్ పోర్షన్‌గా గల పంజాగుట్ట నాలా (MN II) - జోన్-I యొక్క వరద నీటి డ్రెయిన్‌కు అభివృద్ధి పనులు 3) పెన్షన్ ఆఫీస్ (1/12) జంక్షన్, బంజారా ఫంక్షన్ హాల్ వద్ద రోడ్ నం.12 వైపు ప్రత్యామ్నాయ రూటు కోసం వంతెన నిర్మించుట మొ॥వి.	360.00 లక్షలు	29.08.17న సా.5.00 గం./ 07.09.17న మ.2.00 గం.	S.E.(Projects-CZ) GHMC సెల్ నం. 9989930184
20/SE(P-N&EZ) GHMC/2017-18	ఆలుగడ్డ బావి జంక్షన్, సికింద్రాబాద్ (ఒక్కొక్క వెంట్ - 2.5m x 1.5m) వద్ద ట్విన్ బాక్స్ డ్రెయిన్/ కల్వర్టు నిర్మించుట మొ॥వి (3వ పిలుపు)	98.00 లక్షలు	29.08.17న సా.5.00 గం. 05.09.17న మ.2.30 గం.	O/o S.E.(P-N&EZ) సెల్ నం. 9989930408
GHMC/KC/E/01/29 /2017-18	మహిళా మండలి నిర్మాణం, కమ్యూనిటీ హాల్ మిగిలిన పని, ప్రస్తుత పాడైన బోర్ వాటర్ పైపు లైన్ రిప్లేస్‌మెంట్ మొ॥వి (8 పనులు)	62.20 లక్షలు	28.08.17న మ.3.00 గం. 08.09.17న మ.2.00 గం.	E.E.- కాప్రా డివిజన్ నం.1 సెల్ నం. 9989094468
41/EE/DIV.10/SZ/ GHMC/2017-18	E.E.Div-5B, SZ. GHMCలో CC రోడ్ మరియు డ్రెయిన్ వేయుట మరియు ఇతర పనులు	64.95 లక్షలు	31.08.17న సా.5.00 గం. 12.09.17న మ.1.00 గం.	E.E.Div.10. SZ.GHMC సెల్ నం. 9849906775
34/E/HD/UPL/GHM C /2017-18	నల్ల చెరువు వద్ద CC రోడ్లు మరియు అప్రోచ్ రోడ్లు మొ॥వి	54.20 లక్షలు	31.08.17న సా.4.00 గం./ 07.09.17న మ.3.30 గం.	E.E. ఉప్పల్ డివిజన్ నం.2 సెల్ నం. 7993354265
GHMC/KC/E/01/30 /2017-18	పాడైన BT రోడ్‌పై BT ప్యాచ్‌లు వేయుట మరియు ఎత్తుపల్లాలుగా ఉన్న రోడ్లను చదును చేయుట మొ॥వి.	36.80 లక్షలు	30.08.17న మ.3.00 గం. 05.09.17న మ.2.00 గం.	E.E.- కాప్రా డివిజన్ నం.1 సెల్ నం. 9989094468

తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @-https://www.tender.eprocurement.gov.inలో చూడవచ్చును. 24x7 GHMC సేవల కోసం కాల్ చేయండి 040-21111111. కమిషనర్ RO No. 155/CPRO/GHMC/2017-18

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆసిఫ్‌నగర్ బ్రాంచ్
పట్టపు ఎన్‌క్లేవ్, 10-3-291/9, విజయనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ - 500057

డిమాండ్ నోటీసు

1. రుణగ్రహీత/గ్యారంటార్ పేరు, చిరునామా : 1) బేగ్ యాసీన్, ఇం.నం. 8-2-469/11, ఫ్లాట్ నం. 201, ఆర్.ఎల్. నం. 5, బంజారాహిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500034. **2) బేగ్ యాసీన్, బేగ్స్ మోటార్స్,** ఇం.నం. 9-5-190/2, రాజిరెడ్డి నగర్, చంపాపేట్, హైదరాబాద్ - 500079

విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ వేలం ప్రకటన - మా వద్దమీరు వినియోగించుకున్న రుణసదుపాయాలకు సంబంధించి - ఎన్‌పిఎ గా వర్గీకరించబడినవి

బకాయిలు / వడ్డీ తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైన కారణంగా మా ఆసిఫ్‌నగర్ బ్రాంచ్ వద్ద మీ రుణఖాతా **31-05-2017** నాటికి ఎన్‌పిఎ ఖాతాగా వర్గీకరించబడినదని మీకు మేము తెలియజేస్తున్నాము. దిగువ తెలిపిన స్థిరాస్తి తనఖాద్వారా మిగులు బకాయి మొత్తం పూచీ కల్పించబడింది. రుణఖాతాలలో మిగులు బకాయి మొత్తం వివరాలు దిగువ తెలియజేయబడినవి. (29-02-2016 నాటికి)

పరిమితి స్వభావం	ఖాతా నం.	పరిమితి (రూ.లక్షలలో)	బకాయి మొత్తం (రూ.)
హౌసింగ్‌లోన్ - టర్మ్‌లోన్	456106650030431	44.80	46.29
మార్టిగేజ్ లోన్ - 0 టర్మ్ లోన్	456106680000025	5.00	5.03
హౌసింగ్‌లోన్ - టర్మ్‌లోన్	456106650030439	8.00	7.54
మొత్తం		57.80	58.86

పలుమార్లు డిమాండ్ చేసినప్పటికి మీ రుణఖాతా లోని మిగులు బకాయి మొత్తం నిమిత్తం ఎటువంటి మొత్తాన్ని మీరు చెల్లించలేదు / మీరు మీ రుణబాధ్యతలను తీర్చలేదు.

ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా మీరు అమలు చేసిన రుణడాక్యుమెంట్ల లోని నియమ నిబంధనల ప్రకారం నెలవారీ వాయిదాలతో అంగీకరించిన రేటు వంతున వడ్డీతో సహా **రూ. 58,86,027.00** (యాభై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) లను చెల్లించి మరియు మీ రుణబాధ్యతలను తీర్చవలసిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్-13 (2) లోని నిబంధనల మేరకు మేము మిమ్మల్ని ఇందుమూలంగా కోరుతున్నాము. ఆ విధంగా చేయడంలో విఫలమైతే సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా బ్యాంకు పేరున మీరు కల్పించిన దిగువ సెక్యూరిటీలను జప్తు చేసుకొనుట మాకు తప్పనిసరి కాగలదు. ఆస్తుల ఇఎం -

క్ర.సం.	ఆస్తి వివరణ	సరిహద్దులు
1.	రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి సర్కిల్, ఎల్‌బి నగర్, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, చంపాపేట్ గ్రామం, సుల్తాన్‌వల్హా, బ్లాక్ నం.5, వార్డ్ నం.8, సర్వే నం. 45, ఇం.నం. 9-5-99/26	**ఉత్తరం:** రామచంద్రారెడ్డి ఇల్లు, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** ఖాళీ భూమి, **పశ్చిమం:** 20' వెడల్పు రోడ్డు

1) 60 రోజులలోగా బకాయిలు చెల్లించడంలో మీరు విఫలమైన మరియు ఈ చట్టం క్రింద తమ అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకున్న మరియు సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం ప్రతిఫలాల తో బకాయిలు పూర్తిగా తీర్చలేక పోయిన మీ నుండి మిగిలిన మొత్తాన్ని రాబట్టుకునేందుకు న్యాయస్థానం / డెట్ రికవరీ ట్రిబ్యునల్ లో మీ పైన తగిన చట్టపరమైన చర్య చేపట్టుట మాకు తప్పనిసరి కాగలదని గమనించవలెను.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) (సవరణ) రూల్స్ 2002 లోని రూల్ 3 (5) తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం SARFAESI చట్టం లోని నిబంధనలను మీరు గమనించవలసిందిగా మరియు మీ దృష్టికి తీసుకురావడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కొరకు బహిరంగ వేలం కొరకు లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండరు కోరడం ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఏ సమయంలోనైనా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అయిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతో సహా సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయి మొత్తాలు మీరు తీర్చవలెను. పైన తెలిపిన విధంగా బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండరు కోరడం ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కొరకు నోటీసు ప్రచురణ తేదీకి ముందు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అయిన ఖర్చులు, చార్జీలు, వ్యయాలతో సహా బకాయి మొత్తం తిరిగి చెల్లించకపోతే సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకునేందుకు మీకు తదుపరి హక్కు ఉండదు.

2) చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ఈ నోటీసు అందిన మీదట బ్యాంకు యొక్క సమ్మతి లేకుండా సాధారణ వ్యాపార లావాదేవీలు మినహా పైన తెలిపిన సెక్యూరిటీలతో వ్యవహరించుటనుంచి లేదా విక్రయించుటనుండి మీరు నిరోధించబడినారని / నిషేధించబడినారని మీరు గమనించవలసిందిగా కోరడమైనది. ఈ సెక్షన్‌ను ఏ రకంగానైనా ఉల్లంగిస్తే తీవ్ర పరిణామాలకు బాధ్యులవుతారని కూడా తెలియజేయడమైనది.

తేది: 29-08-2017 సం/- **అధీకృత అధికారి**
ప్రదేశం : హైదరాబాద్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆసిఫ్‌నగర్ బ్రాంచ్**

నాడి చూసి వైద్యమందించడమే ఉత్తమం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సుబ్బారావు, రమేష్‌రెడ్డి

గాంధీ ఆస్పత్రి: బాధితుల నాడి చూసి వైద్యమందించడమే ఉత్తమ విధానమని పద్మశ్రీ గ్రహీత, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ కాకర్ల సుబ్బారావు అన్నారు. సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో 2013 బ్యాచ్ వైద్య విద్యార్థులు ఏర్పాటు చేసిన 'ఏజిస్-2017' సింపోజియాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే వృత్తిపై అంకిత భావం పెంపొందించుకోవాలని సూచించారు. చిత్తశుద్ధితో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గాంధీ విద్యార్థులు ఇంటర్ మెడికల్ సింపోజియం ఏర్పాటు చేయడం అభినందనీయమని డీఎంఈ రమేష్ రెడ్డి అన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సింపోజియంలో వైద్య విద్యకు సంబంధించిన 54 స్టాళ్లు ఏర్పాటు చేశారు. మెడిసిన్, సర్జరీ, వేస్ట్ మేనేజ్‌మెంట్, పిడియాట్రిక్, రేడియాలజీ, మైక్రోబయోలజీ, స్నేక్ అండ్ లాడర్, ట్రెజర్‌హంట్ తదితర ఇందులో చేర్చారు. విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేందుకు సింపోజియాలు ఉపయుక్తంగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బీఎస్వీ మంజుల, సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

తక్కువ విద్యుత్‌తో ఎక్కువ ఉత్పత్తి చేయాలి

ఇండియన్ పేపర్ మ్యాన్‌ఫ్యాక్చర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎ.ఎస్.మెహతా



సదస్సులో మెహతా తదితరులు

మాదాపూర్: కంపెనీలు తక్కువ విద్యుత్ వినియోగంతో ఎక్కువ ఉత్పత్తి చేయాలని జేకే పేపర్ లిమిటెడ్, ఇండియన్ పేపర్ మ్యాన్‌ఫ్యాక్చర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎ.ఎస్.మెహతా సూచించారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో సీఐఐ ఎనర్జీ ఎఫిషియంట్ సమ్మిట్ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 కంపెనీల ప్రతినిధులు దీనికి హాజరై ఆసక్తికర విషయాలు వెల్లడించారన్నారు. కంపెనీల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ విద్యుత్ శక్తిని తక్కువగా వాడుతున్నామన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సదస్సులో విద్యుత్‌శక్తి వినియోగంపై చర్చించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో షుగర్ టెక్నాలజీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సంజయ్ అవాస్తి, టాటా పవర్ కంపెనీ చీఫ్ ప్రవీణ్‌చోర్ గాడే, పేపర్ టెక్ చైర్మన్ కె.ఎస్.కాశీవిశ్వనాథన్, సీఐఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

జమున.. మహానటి



జమునను సత్కరిస్తున్న రోశయ్య

వివేక్‌నగర్: సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జమున.. మహానటి అని తమిళనాడు మాజీ గవర్నర్ కె.రోశయ్య కొనియాడారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాయ గానసభలో జమున జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య.. జమునను ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జమున సమాజ సేవలోనూ ముందున్నారన్నారు. సభకు అధ్యక్షత వహించిన సారపల్లి కొండలరావు మాట్లాడుతూ.. జమున తన నటనతో ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారన్నారు. రచయిత్రి కృష్ణకుమారి, బద్రినాథ్, ఎస్వీ రామారావు, రఘురామ్, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సూప్..సలాడ్...స్టార్టర్ల తయారీలో శిక్షణ

- రేపటి నుంచి 6వ తేదీ వరకు సాక్షి మైత్రి మహిళ ఆధ్వర్యంలో తరగతులు
- నేటితో ముగియనున్న రిజిస్ట్రేషన్లు

సాక్షి మైత్రి మహిళ

సాక్షి, సిటీబ్యూరో: వర్షాకాలంలో వేడివేడి పకోడీలు, మిర్చి బజ్జీలు తినడం షరామామూలే. అయితే చక్కని ఆరోగ్యానికి పోషకాలు అందించే సూప్స్, సలాడ్స్, స్టర్టర్స్‌లకు ప్రయత్నించడం సమ్‌థింగ్ స్పెషల్ కదూ. అందుకే సాక్షి మైత్రీ మహిళ ఆధ్వర్యంలో వాటి తయారీపై శిక్షణ తరగతులు జరుగనున్నాయి. టమాటో, రజ్మా సూప్, మిక్స్‌డ్ వెజిటేబుల్ సూప్, థాయ్ నోడిల్ సూప్, స్వీట్‌కార్న్ సూప్, మష్‌రూమ్ సూప్, క్రిమి స్వీట్ పొటాటొ సూప్, స్వీట్ అండ్ సూర్ చికెన్ సూప్, చెప్పడ్ మెక్సికన్ సలాడ్, మిక్స్‌డ్ వెజిటేబుల్ సలాడ్, గ్రీక్ సలాడ్, బ్రోకాయిల్ సలాడ్, స్ప్రవుట్ సలాడ్‌లతో పాటు పన్నీర్ టిక్కా, క్రీమీ మష్‌రూమ్ టిక్కా, కార్న్, స్పినచ్ టూ క్యాప్సికమ్ టిక్కా తయారీలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనుంది. ఇందులో పాల్గొనాలకునే వారు సోమవారం నుంచి బుధవారం వరకు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1లోని సాక్షి కార్యాలయంలో రూ. 1,000ల ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

రిజిస్ట్రేషన్లకు నేడు ఆఖరి రోజు

వివరాలకు **9505555020** నంబర్‌లో సంప్రదించవచ్చు.

మిషన్ భగీరథ సూపర్

- 134 దేశాల ప్రశంసలు
- 'వరల్డ్ వాటర్ వీక్'లో ప్రశంసల వెల్లువ
- తెలంగాణ ప్రభుత్వం తరపున జలమండలి ఎండీ దానకిశోర్ ప్రసంగం

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకానికి 134 దేశాల ప్రశంసలు లభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల దాహార్తిని సమూలంగా తీర్చడం, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల మేరకు నాణ్యమైన, స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించడం ద్వారా నీటిసంబంధ వ్యాధులు రాకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పలు దేశాల ప్రతినిధులు అద్భుతం అని కొనియాడారు. స్వీడన్‌లో ఈనెల 29, 30వ తేదీల్లో జరిగిన 'వరల్డ్ వాటర్ వీక్–2017' సదస్సులో మిషన్ భగీరథ పథకం లక్ష్యాలపై తెలంగాణా ప్రభుత్వం తరపున జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దానకిశోర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మూడేళ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం మిషన్ భగీరథ పథకంతో ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ఇతర దేశాల నుండి కూడా ప్రశంసలు అందుకునే స్థాయికి ఎదుగుతున్నదని వివరించారు. సరైన నాయకత్వం ఉంటే ఒక రాష్ట్రం కూడా అద్భుతాలు సృష్టించగలుగుతుందని తెలంగాణ నిరూపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలను భారత దేశంలోని ఇతర రాష్ట్రాలతోపాటు ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా ప్రశంసిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజలందరికీ ఇంటింటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన గోదావరి, కృష్ణా జలాలను అందించే మిషన్ భగీరథ ప్రాజెక్టు లక్ష్యాలను వివరించారు. ఒక రాష్ట్ర ప్రభుత్వం 43 వేల కోట్లు ఖర్చు చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందివ్వాలనుకోవడం గొప్ప విషయమని ఈ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు ప్రశంసించడం విశేషం.



ప్రసంగిస్తున్న జలమండలి ఎండీ దానకిశోర్

మిషన్ భగీరథపై మధ్యప్రదేశ్ బృందం భేటీ..

మిషన్ భగీరథ ప్రాజెక్టు పనుల పరిశీలనకు మూడురోజుల పర్యటనపై రాష్ట్రానికి వచ్చిన మధ్యప్రదేశ్ తాగునీటి ఇంజినీరింగ్ అధికారుల బృందం మంగళవారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులను కలిసింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు స్వరూపం, లక్ష్యాలను ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ) బీ సురేందర్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. బుధవారం మెదక్,సింగూరు, గురువారం ఎల్లూరు, మహబూబ్‌నగర్ సెగ్మెంట్‌లో జరుగుతున్న పనులను మధ్యప్రదేశ్ బృందం పరిశీలించనుందని ఈఎన్సీ సురేందర్‌రెడ్డి తెలిపారు.చీఫ్ ఇంజినీర్లు విజయపాల్‌రెడ్డి, విజయ్‌ప్రకాశ్, ఓఎస్డీ సత్యపాల్‌రెడ్డి, కన్సల్టెంట్లు నర్సింగరావు, బాబూరావు, ఈఈ విజయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు ఇవ్వకుండా కొత్త పథకాలా?


కె.శివకుమార్

సాక్షి, సిటీబ్యూరో: టీఆర్‌ఎస్ ప్రభుత్వం గతంలో చెప్పినట్టుగా ఇంటికొక ఉద్యోగం ఇవ్వకుండా కొత్త కొత్త పథకాలు ప్రవేశ పెట్టడం ఏంటని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. 31 జిల్లాలోని చాలా మండలాలకు తహసిల్దార్లు లేక పక్కమండలాల తహసిల్దార్లు ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇటువంటి సమయంలో రెవెన్యూ వ్యవస్థలో మార్పుల పేరుతో మండలానికి ఒక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటు చేయటం ఎంత వరకు సమంజసమన్నారు. రోజుకు మండలంలో ఎన్ని రిజిస్ట్రర్లు అవుతాయో సీఎం కేసీఆర్ కి తెలియదా అని ప్రశ్నించారు. భూముల రేట్లు పడిపోయి రిజిస్ట్రార్ కార్యాలయాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయన్నారు. రెవెన్యూ వ్యవస్థలో మార్పులు చేసే టప్పుడు విశ్రాంత రెవెన్యూ అధికారుల సలహాలు-సూచనలు తీసుకొంటే బాగుంటుందని చెప్పారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

అబిడ్స్: ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లీజును రద్దు చేసిన సీఎం కేసీఆర్ 24 ఎకరాల ఆ స్థలంలో గోషామహల్ నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎమ్మెల్యే రాజాసింగ్ లోథా డిమాండ్ చేశారు. బుధవారం ధూల్‌పేట్‌లోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. వేలాది మంది పేద ప్రజలకు ఉపాధి కలిగే ఈ స్థలంలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించేందుకు శంకుస్థాపన చేయాలన్నారు. ఈ విషయమై తాను ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తానన్నారు. గోషామహల్ నియోజకవర్గంతో పాటు నగరంలోని జర్నలిస్టులందరికీ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టించేలా తాను ముఖ్యమంత్రి కేసీఆర్‌ను డిమాండ్ చేస్తానని రాజాసింగ్‌లోథ అన్నారు.

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇంట్లోనే డబ్బు డిమాండ్

సాక్షి, సిటీబ్యూరో: ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేయడానికి రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ ఇంట్లోనే డబ్బు డిమాండ్ చేసినందుకు ట్యాబ్ ఆపరేటర్ పై కేసు నమోదు చేయడంతోపాటు సంబంధిత ఏజెన్సీకి జీహెచ్ఎంసీ అధికారులు షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఇంటింటి ఓటరు సర్వే వివరాలు ట్యాబ్‌లో నమోదు చేస్తున్న ఆపరేటర్ ఇలియాస్ హుస్సేన్ బుధవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి సమీపంలోని రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ ఆనంద్‌రావు ఇంటికి వెళ్ళారు. ఓటరు జాబితాలో ఆయన పేరును యథావిధిగా ఉంచడంతోపాటు ఆయన సతీమణి సీతామహ లక్ష్మి పేరును కొత్తగా నమోదు చేశారు. వారింట్లోనే సర్వెంట్స్ క్వార్టర్స్ లోఉంటున్న తొమ్మిది మంది పేర్లను కొత్తగా నమోదు చేయాల్సి ఉందని గుర్తించారు. ఈ సందర్భంగా వారిని రూ.200 డిమాండ్ చేయడంతో వారు విషయాన్ని ఆనంద్‌రావు దృష్టికి తీసుకువచ్చారు. ఆనంద్‌రావు వారిని తీవ్రంగా హెచ్చరించడంతో పాటు ఈ విషయాన్ని ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్ లాల్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జీహెచ్ఎంసీ కమిషనర్ డిప్యూటీ కమిషనర్‌ను చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ఇలియాస్ హుస్సేన్‌పై ఫిర్యాదు చేయడంతో పాటు ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

15 మంది జూదరుల అరెస్టు

అమీర్‌పేట: వినాయక మండపాల వద్ద పేకాట ఆడుతున్న పలువురిని ఎస్ఆర్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. గురుగోవిందసింగ్ మున్సిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పేకాట ఆడుతున్నారనే సమాచారంతో మంగళవారం రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు. 15 మందిని అరెస్టు చేసి రూ.23వేలు స్వాధీనం చేసుకున్నారు.

ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి



నిరుద్యోగుల గర్జనలో మాట్లాడుతున్న కృష్ణయ్య


పాల్గొన్న నిరుద్యోగులు

లింగోజిగూడ: తెలంగాణ రాష్ట్రంలో 40వేలకు పైగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 12 లోగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లో బుధవారం సాయంత్రం జరిగిన నిరుద్యోగుల గర్జనలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెప్టెంబర్ 12లోగా పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇప్పటికే డీఎస్సీపై సాకులు చెబుతూ ఆరుసార్లు నిర్ణయాన్ని వాయిదా వేసుకుందన్నారు. డీఎస్సీ రాకుండా ఉపాధ్యాయ యూనియన్లు ప్రభుత్వానికి తొత్తులుగా మారి కుట్రలు చేస్తున్నారని ఇప్పటికే రెండు యూనియన్లు రహస్యంగా ప్రభుత్వానికి లేఖలు ఇచ్చినట్లు సమాచారం ఉందన్నారు. కేవలం 8972 మాత్రమే భర్తీ చేస్తామని ఇటీవల విద్యాశాఖమంత్రి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగుల జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, కార్యదర్శిగుజ్జ రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెట్రో స్టేషన్ల సమీపంలో
సోలార్ బస్ షెల్టర్లు


ప్రసంగిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: మెట్రో రైల్‌స్టేషన్ల సమీపాల్లో సోలార్ బస్ షెల్టర్‌లను ఏర్పాటు చేయడంతో పాటు వాహనాల రద్దీ సమస్యను దృష్టిలో పెట్టుకుని బస్‌షెల్టర్లకు తగిన స్థలాలను సమకూర్చే దిశగా ఆర్టీసీ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైల్ కార్యకలాపాల అనుసంధాన అంశాలపై బస్‌భవన్‌లో బుధవారం సాయంత్రం టీఆర్అండ్‌బీ, హెచ్ఎంఆర్, జీహెచ్ఎంసీ అధికారులు కలిసి సమన్వయ సమావేశంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ జోన్ సొకర్యాలతో బస్‌బేలతో పాటు వాహనం ట్రాకింగ్, సమాచార వ్యవస్థఅంశాలపై చర్చించారు. టీఎస్ఆర్టీసీ అధ్యక్షుడు సోమారపు సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ జీవీ రమణరావు, జీఎచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శంకరయ్య, దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎం సుమీత్ శర్మ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ అసభ్య ప్రవర్తన


నిందితుడు ఖలీల్

రాంగోపాల్‌పేట్ : ప్రయాణికురాలితో అసభ్యంగా మాట్లాడిన ఓ ఆటో డ్రైవర్‌కు కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. గోపాలపురం పోలీసులుతెలిపిన మేరకు.. ముషీరాబాద్‌కు చెందిన ఓ మహిళ ఈ నెల 28న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఆటోలో వెళ్లాలని నిర్ణయించుకుంది. ఖలీల్ అనే ఆటోడ్రైవర్ వద్దకు వెళ్లి అడగ్గా రూ.300 డిమాండ్ చేశాడు. తాను అంత ఇవ్వలేనని చెప్పి వేరే ఆటోలో వెళ్లింది. అయితే ఆమె పట్ల ఖలీల్ అసభ్యకరంగా మాట్లాడాడు. బాధితురాలు వెంటనే గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ జరిపి కోర్టులో హాజరు పరిచారు. దీంతో న్యాయమూర్తి ఆటో డ్రైవర్ ఖలీల్‌కు మూడు రోజుల జైలు శిక్ష విధించారు.

'జాగృతం చేసేది సాహితీమూర్తులే'


స్వామిగౌడ్, సత్యనారాయణలతో పురస్కార గ్రహీత మద్దాలి వెంకటేశ్వర్‌రావు

నాంపల్లి: సమాజాన్ని జాగృతం చేసేది సాహితీమూర్తులేనని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ కె.స్వామిగౌడ్ అన్నారు. బుధవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో సాహిత్య రంగంలో విశేషమైన సేవలందించిన 16 మందికి కీర్తి పురస్కారాలు–2016 అందజేశారు. తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా స్వామిగౌడ్ హాజరై పురస్కారాలను ప్రదానం చేశారు. ప్రాథమిక స్థాయిలో లలిత కళలను ప్రవేశపెడితే కళల పట్ల అభిరుచి పెరిగి ప్రావీణ్యతను పొందుతారని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులు మంగారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిజంలో సుదీర్ఘకాలం పని చేసిన జర్నలిస్టు, చదువుకోవాలి సినిమా దర్శకుడు మద్దాలి వెంకటేశ్వర్‌రావుకు జర్నలిజం– రచన విభాగంలో పురస్కారం అందజేయడంతో పాటు పలువురికి అందజేశారు.

Automobiles

VEHICLE FOR SALE

■ 4 TATA ACE, 2 Dost and 3 407 Available for Sale. For Details Contact. Gujjari Gardens, Quthbullapur. 9334116963. [H-693628]

Education

■ CA-IPCC-2nd గ్రూప్ (ఇదే ఎటెమ్ట్‌లో తప్పక పాసయ్యే విధంగా) ట్యూషన్ ప్రోగ్రామ్! కాన్ఫిడెన్స్‌తో సంప్ర॥ AK's ఆనంద బాగ్ మల్కాజ్‌గిరి, Hyd-47 ఫోన్: 9703558265 [HA-48542]

TUITIONS

■ Maths 99 Academy Home Tuitions 1-X/ Inter/ IIT/ Eamcet/ B.Tech/ Degree/ Diploma/ GRE/ GMAT/ Arithmetic: 8297797077 [H-693623]

■ Sairam Home Tutions offer Exp, I - XII SSC, CBSC,ICSC, Inter, EAMCET, AIEEE, IIT, B.Tech, Deg Welcome M/F. Ph: 8328099273, 9247315777 [HA-005]

Real Estate

■ అభివృద్ధి చెందుతున్న చోట పెట్టుబడి పెట్టండి అధిక రాబడి పొందండి. HYD- వరంగల్ హైవేలో ఆలేరు వద్ద ప్రగతి రిసార్ట్స్ వారి DTCP వెంచరులో ప్లాట్లు కలవు. Ph: 93917 72345 [G-617319]

BUILDING CONSTRUCTION

■ HMDA/ GHMC/ DTCP... Building Plans & Designs, Layout Permis sions, online Submissions/ Approvals, LRS Shortfalls. 9030745554. [H-693240]

FLAT FOR SALE

■ SFT 3,300/లకే VJA బందర్‌రోడ్డు దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధం గా కలవు. ✆ 73372 43565, 94401 20033 [B-1105]

HOUSE FOR SALE

■ Indp. Duplex హౌస్ HMDA Lay out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [HA-8270]

■ హైదరాబాద్‌లో 12 లక్షలకే డూప్లెక్స్ ఇల్లు. సకల సౌకర్యాలు గల హౌసింగ్ సొసైటీలో ఇండ్లు, ప్లాట్లు కలవు. & 100 Ft. Govt. రోడ్డుకు కమర్షియల్ ప్లాట్లు కలవు. ప్లాట్లపై 50 వేలు డిస్కౌంట్ కొద్ది రో॥ మా॥. 8247779826. [H-693979]

LAND FOR SALE

■ "18" ఎకరాలు నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద 2 పంటలవరి మాగాణి భూమి హాలియా టౌన్ దగ్గరలో అమ్మకమునకు కలదు. Interested Parties only. Contact: 9948854465 [H-693796]

■ Road Facing Fencing 2 Acr, 5 Acr land for sale in Yacharam Nandhiva naparthi, Nizampet, Pragathi Nagar Flat for Sale. 8686353486 [H-618941]

■ 100 Acres farmlands near Amangal (Mucherla Pharma City) @ Srisailam Highway 399/- per Sqyd with Malabara Plantation & 6 Yrs Maintainance Free. 9550471625 [HA-2421]

PLOT FOR SALE

■ అతి తక్కువ పెట్టుబడితో మీ పిల్లల భవిష్యత్తుకు పది రెట్లు ఆదాయనిచ్చే శ్రీ గంధం ప్లాట్లు అద్భుతమైన డెవలప్‌మెంట్‌తో బీబీనగర్, భువనగిరికి చేరువలో కలవు. 7036385239 [H-691467]

■ విజయవాడ NH-5 దగ్గర K.L. Unive rsity ఎదురుగా CRDA approved Plots చ॥గ॥కు 8000/- మాత్రమే Limited Plots available. Ph: 9703552277 [H-693795]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 1.49 వేలకే. షాద్‌నగర్, సంగారెడ్డి, వికారాబాద్ 7వేలకే బుకింగ్ & మిగితా 7000x20 నెలల వాయిదాలు. 9553877779 [HA-5833]

■ మౌలాలి, ఇండస్ట్రియల్ ప్లాట్ 1023 Sq.Yds నార్త్/ వెస్ట్ కార్నర్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర: 9849619544. [H-693685]

■ ఇల్లు కట్టు కోవడానికి 100 గం॥ 95 వేలకే బుకింగ్ 9 వేలకే & 9000x10 నె॥ Nr. ఎయిర్ పోర్ట్ @ షాద్‌నగర్, నీయర్ సువర్ణ భూమి. ఫోన్: 9553877779 [HA-5832]

■ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న యాదగిరి గుట్టలో సకల సౌకర్యాలుగల హైవే ఫేసింగ్ లేఅవుట్స్ లో ప్లాట్లు EMI అవకాశం (మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. జీతం+ కమీషన్). 9949230370. [H-693978]

■ 150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5831]

■ అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 95057 22843 [B-380]

■ Adibatla HMDA అప్రూవ్డ్ All డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1908]

■ గుంటూరు ఎనమదల నందు 55 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ నందు 17 లక్షలకే 2 BHK అపార్ట్‌మెంట్స్ విల్లాస్ ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్ర॥ 9642707777, 7013416216 [H-691615]

■ ముద్ర రిసార్ట్స్ రూ. 1818/-లకే చ॥ గ॥ రామోజీఫిల్మ్‌సిటీ చౌటుప్పల్ టోల్‌ప్లాజా దగ్గర శ్రీగంధం మొక్కలతో ఫాం ప్లాట్లు & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ ఫ్రీ. సంప్ర॥ 8897318726 [HA-5839]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రి॥సైట్, విజిట్ సంప్ర॥ మాతృ భూమి హౌసింగ్ ప్రై లి॥ # 73/A, 2nd ఫ్లోర్ మాస్టర్ బ్లిస్ APTS శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. 8185936389, 040-40246023 [H-693845]

■ N/E Corner Plot 1783 Sq.Yds. with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691465]

Services

FOR SALE

■ మంచి రన్నింగ్‌లో ఉన్న ఫుడ్‌కోర్టు ఇంకా సరికొత్త రెస్టారెంట్ & లాడ్జి అతిసుందరమైన హయత్ నగర్ ORR జంక్షన్ హైవే బిల్డింగ్‌లో అమ్మకం. ఫోన్: 7842894515/9916222702 [H-693977]

ASTROLOGY

■ కేరళ మాంత్రిక జ్యోతిష్యం. మీ ఎటువంటి కఠిన సమస్యయైన 2 గంటలలో పరిష్కారం చూపబడును. 100% గ్యారంటీ. పండిట్ విశ్వనాథ్ భట్. 99637 51033. [V- 596944]

■ బ్రహ్మనాడి 8700 సం॥నాటి లిపి ఆధారంగా మీ బ్రొటన వేలు చూసి జాతకము పరిష్కారాలు చెప్పబడును. సోమశేఖర రెడ్డి, 3-4-376/30, బసంత్ నగర్, కాచిగూడ "X" రోడ్. ఫోన్: 9848372482 [HA-48553]

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-693242]

■ (Govt. Regd) నెలకు అధిక సంపాదన. అగర్‌బత్తి పరిశ్రమను నెలకొల్పండి. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనది మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. ఆర్థికంగా ఉన్నవారు Factory No. 7680885134 [H-693874]

■ సువర్ణావకాశం తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. సంప్రదించండి: DSNR: 9550075465. [H-691417]

■ మీ బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థల లో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబ డును. మరియు మీ బంగారం కొనబడు ను. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ RJ ఎం॥ ప్రై॥ 95818 75105 [R-213]

■ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ ఆర్థిక స్వేచ్ఛ పొందుతూ & విదేశీ ప్రయాణం ఉచితం (Age: 25+) వివరాలకై 9390327842, 7013775609 [H-693970]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంట్ కలదు. సంప్ర॥ బాలాజీ ఎం॥ప్రై॥ 95810 56712. [R-294]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంటు కలదు. సంప్ర॥ RJ ఎం॥ప్రై॥- 82978 55042. [R-265]

■ మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ తయారు చేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయా రు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాము. శిక్షణ ఫీజు : 500/-. 7036583788, 8790356590. [H-691658]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693246]

■ Invest in our Business and Earn upto 15% Benefit per Month (Running 2nd year). Contact: 9705671867. [H-693688]

HEALTH CARE

MEDICAL

■ Wanted Exp. B.Pharmacy, D. Pharmacy, Pharmacist & Pharma Assistants (M/F) for, fast Growing Retail Pharmacy Chain & Wanted Delivery boy Vacancy at KPHB & Hitech City. Ph: 8142003928. [H-616927]

HOME NEEDS

PEST CONTROL

■ OM KSR Pest Control చెదలు ప్లైఉడ్/ డోర్స్, కబోర్డ్స్, ఫర్నిచర్ నుండి పౌడర్ రాలుట 10సం॥ గ్యా॥ లిజర్డ్, బొద్దింకలు, కిచెన్, స్ప్రే జెల్ Rs. 499/-.ఫోన్:9550446581, 9666566081. [H-691081]

PERSONAL CARE

OLD AGE HOME

■ కాశీలో వృద్ధాశ్రమం నెలకు 7000/- భో॥ వ॥ గంగా నది వద్దున విశ్వనాధునికి దగ్గర కొద్ది మందికి మాత్రమే గీతాప్రచార సమితి. ఫోన్: 8897988391 [H-691037]

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య భోజనం, వసతి అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

TOURS & TRAVELS

■ కాశీలో 9 రోజుల నిద్ర 7000/- మాత్రమే భో॥ వ॥ శ్రీలంక శాంభవీదేవి శక్తి పీఠం, రామాయణ యాత్ర హైదరాబాద్ to హైదరాబాద్ ఫ్లైట్ 7 రోజులు, 37,000/- భక్త సురేష్. 8897988391 [H-691038]

Wanted

■ రాఘవ ఆటో ఫైనాన్స్‌లో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, వెహికల్ సీజర్స్ Exp 0-2 కావలెను. నాంపల్లి. 7680880500, 9100204445 [H-691466]

■ 5 & 3 స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300-600 & కం॥ లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, టె॥కా॥. జీ: 6- 15,000/-. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-691566]

■ ఫీజు లేదు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్స్‌లో సేల్స్ బాయ్స్ & ప్రముఖ Ltd. కం॥లో హెల్పర్స్, సూ॥వైజర్స్, ప్యాకింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్ కా॥. జీ: 9- 20వేలు, ఫ్రీ రూం, మీల్స్, ESI, P.F. ఫోన్: 7995921759. [HA-7172]

■ 5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 400- 800/-, P/F టైం, రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7995280048, 8187872321 [H-693981]

■ స్పాట్ జాయినింగ్ All Pvt బ్యాంక్ ఏజెన్సీ లలో 400 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. జీతం: 19,000/-, Q: 10 to PG. అన్ని ఏరి యాలకు. Ph: 9010129425, 8897051375. [H-693937]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలకై 500 ఖాళీ పోస్టులకు M/F స్టాఫ్ కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. ఫోన్: 8374091793, 9553374370. [H-693938]

■ ఓల్డ్ అల్వాల్‌లో టిష్యర్స్ కుట్టుటకు టైలర్స్ కావలెను. ఇండస్ట్రీయల్‌లో పనిచేసినవారై ఉండాలి. ఫోన్: 9000901651/ 9676751851 [H-693625]

■ ప్రముఖ కంపెనీ సికింద్రాబాద్‌నందు పనిచేయుటకు టెలికాలర్స్ Females కావలెను. సాలరీ +Incentives. Ph: 7799524946. [HA-1010]

■ ప్రముఖ Delivery కంపెనీలకై (250) మంది కా॥సెంటర్, కం॥ ఆపరేటర్, డెలివరీ బాయ్ (Bike Must) Van డెలివరీ, ప్యాకింగ్, సె॥గార్డ్స్ కావలెను. జీ: 10 to 15+ పెట్రోల్ అన్ని ఏరియాలకు. 9290902902. [H-693877]

■ డెలివరీ బాయ్స్ కావలెను. అమీర్‌పేట్, షేక్‌పే ట్, హఫీజ్‌పేట్, మాదాపూర్, సికింద్రాబాద్, కొత్త పేట ఏరియాలలో పనిచేయుటకు Part Time 4AM-8AM. 7997217773, 9666661872. [H-693790]

■ అర్జంటుగా ప్రముఖ లిమిటెడ్ కం॥లకై డెలివరీ(బైకర్స్), కా॥సెం॥, HR, Admin, Acnts, కం॥ ఆపరేటర్. D/N. కా॥. Q: 10th-PG, B.Tech, MBA. జీ:Up to 20K. Ph:9666458157 [H-693873]

■ టైలరింగ్ 3 నెలల్లో నేర్పించబడును. బాగా నేర్చుకున్న వారికి మా దగ్గరనే వర్క్ ఇవ్వబడును. (M/F టైలర్స్ కావలెను) J.N.T.U. ప్రగతి నగర్. కూకట్‌పల్లి. సంప్ర: 7995322963. [H-691702]

■ తెలంగాణ వార్తలు TV చానల్‌లో టెలికాలర్స్ కావలెను. Qly: ఇంటర్/డిగ్రీ (టార్గెట్ 50 Ads) జీ॥ 10,000/- Aramysamma Temple Bus stop. 9394096141 [H-691612]

■ 100% కన్సల్టెన్సీకాదు! స్పాట్ జాయినింగ్. MNC కంపెనీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ మేనేజ్‌మెంట్ కై M/F, D/N, P/F, స్టాఫ్ కావలెను. Q:10th-PG,. Sal: 9K-20K. ఫోన్: 9704060937, 9704060867. [H-691030]

■ తెలుగురాష్ట్రాల్లో సరికొత్త న్యూస్‌చానల్ వీఎస్9లో పనిచేయుటకు ఆసక్తిగల యాంకర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి సెల్ నెం. 9100474849 [HA-1814]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691418]

■ అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ మణికొండ, ఫిలిమ్‌నగర్, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, ఏరియా లో కావలెను. చదువు SSC, జీతం: 11,000/-. ఫోన్:69996992, 7675980623, 7675980636 [HA-6842]

■ అద్భుత అవకాశం రియల్ రంగంలో Exp ఉన్నా లేకున్నా మీ క్రియేటివ్ మేథస్సుతో మరియు కృషితో మేనేజర్స్‌గా ఎదుగుటకు సంప్ర॥ 9246355388, 8317593389 ఒక్కకాల్ మీ జీవిత గమనాన్నే మార్చేయవచ్చు [HA-1812]

■ ప్రముఖ బ్యాంక్‌ల కొరకు లేడీ టెలికాలర్స్ & Pickup Boy's కావలెను. Qly: 10th- డిగ్రీ మంచి జీతం+ ఇన్సెంటివ్స్ RTC 'X' రోడ్, స్పెన్సర్ ప్రక్కన సంప్ర॥ 9391325740, 8520053443 [H-691085]

■ ప్రముఖ కంపెనీకి లేడీ రిషెప్షనిస్ట్ కావలెను. Q: డిగ్రీ, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి హిందీ, ఇంగ్లీషు మాట్లాడగల వారు కా॥ మంచి జీతం కలదు. అమీర్‌పేట్. 9985818333 [H-691704]

■ ప్రముఖ కంపెనీ కూకట్‌పల్లి నందు పనిచేయుటకు టెలికాలర్స్ Females కావలెను. జీతము+ ఇన్సెంటివ్స్. ఫోన్: 9866891916 [HA-1034]

■ ప్రముఖ కం॥ తెలంగాణలో బ్రాంచి ప్రారంభం చేయుటకు బ్రాంచి మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ కా॥ M/F, 18-32 Y, Q:12th-P.G., జీ: ట్రైనింగ్‌లో 8K-10, తరువాత 10K-20K+ వసతి+ ప్రమోషన్ (L.B.నగర్). 9032309872, 9182506076. [H-691075]

■ డైరెక్ట్ జాబ్: బాలానగర్‌లోని కార్పొరేట్ కంపెనీకై సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సె॥గార్డ్స్ వెంటనే కా॥. జీ: 12వేలు/ 8గం॥, 9000/- 8గం॥. ఫోన్: 9492494292, 8897475304. [HA-9256A]

WANTED

■ ఎలక్ట్రీషియన్లు కావలెను. హౌస్ వైరింగ్ చేయుటకు (1-10) సం॥లు Experience గల వ్యక్తులు, భోజనం+ వసతి సౌకర్యం కలదు సైట్ బాచుపల్లి, Near మియాపూర్ 'X' రోడ్. సం॥ 9985557778, 8688857778 [H-693788]

■ జూబ్లీహిల్స్, బాలానగర్ ఏరియాలకై S.O, ASO's సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కా॥ జీ: 10-15 వేలు రూము ఉచితం సంప్ర: 7989189307, 9000488262 [H-691609]

■ తెలుగు టెలీకాలర్స్ స్పాట్ జాయినింగ్ జీ: 19,000/- Exp/ Fresh కలెక్షన్ ఎగ్జి॥, రిసెప్షనిస్ట్, డెటాఎంట్రీ, M/F స్టాఫ్ కా॥. P/F టైం, Q:10th-PG, All Areas. 9100369963, 9100349964. [H-691413]

■ S.R. నగర్/ అమీర్‌పేట్ కాల్‌సెంటర్, టెలీకాలర్స్, కస్టమర్‌కేర్, కంప్యూటర్ ఆప॥, వ: 18-30, D/N షిఫ్ట్స్, M/F, మంచి జీతం, # 303, గ్రీన్ హౌస్, పాస్ పోర్ట్ ఆఫీస్ ప్రక్కన, మైత్రి వనమ్. 9391339848. [HA-16514]

■ బాయ్స్ హాస్టల్‌కు, వంట మాస్టర్, హెల్పర్స్, డ్రైవర్స్, ఆయాలు, 24Hrs, అన్వేషి న్యూస్ చానెల్‌కు AP, TS, HYD లో రిపోర్టర్లు, యాంకర్లు, ఆ॥ బాయ్స్, (చదువు లేకున్నా), జీ: 6-15 వేలు, ఫ్రీ హాస్టల్, వ: 18-65, 9640814777 [H-693880]

■ ప్రముఖ MNC పిలుపు నెలకి 20K. సంపాదనకు అవకాశం. Age: 30+, గ్రాడ్యుయేట్స్ Welcome VRS, టీచర్స్, హౌజ్‌వైఫ్, అడ్వకేట్స్, చిట్/ మ్యూచల్/ పోస్టల్/ రియల్ ఎస్టేట్. 8885748375. [H-691703]

■ నాన్ ఫార్మా & ఫార్మా కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సూపర్ వైజర్స్ కా॥. L.B.నగర్, మియాపూర్, బాలా నగర్, కాజిపల్లి, హయత్‌నగర్, జీడిమెట్ల ఏరియాలో. జీ: 11-18K, రూం+మీల్స్+బస్ సౌకర్యం. 9966446815. [H-691367]

■ హోటల్‌లో పనిచేయుటకు వెజ్ & నాన్ వెజ్ మాస్టర్స్, బిర్యానీ మాస్టర్స్, టిఫిన్ మాస్టర్స్, చైనీస్ మాస్టర్స్, కటింగ్ మాస్టర్స్ సప్లయర్స్ & వర్కర్స్ కావలెను. సంప్ర: 9491159499 [HA-054]

■ డైరెక్ట్ తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్‌లకై M/F స్టాఫ్. Q:10th-P.G., జీ:10-18,000/- Exp. ఉప్పల్, KPHB, అ॥పేట్, సి॥బాద్, MP, ECIL, DSNR.:9525792337, 9912522479. [H-691419]

■ అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే కాల్ సెంటర్లకు M/F స్టాఫ్ LB నగర్, DSNR, ఉప్పల్, ECIL, సి॥బాద్, అ॥పేట్, KPHB, మె॥పట్నం, బ॥హిల్స్, హై॥సిటీ. Q: 10th-PG జీ॥ 8-18K P/F డే/నైట్. ఫోన్:8801237500 [H-693989]

■ ప్రముఖ బ్యాంక్ (DSA) MNC కం॥లలో జాబ్స్ 10th (inter) B.Com/ M.Com/ B.Sc/ M.Sc, B.Tech, ITI, Diploma, All Jobs అన్ని ఏరియాలకు Fre/ Exp. జీ: 16వేలు పైన 9866687141/ 9676880208. [HA-370]

■ అనుభవం కలిగిన వెల్డర్స్, ఫిట్టర్స్, హెల్పర్స్ కావలెను. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. 9182167856, 9966620387 [H-693800]

■ ఇంట్లోనే ఉండి వంటపని పిల్లలను చూసుకొనుటకు లేడీస్, పేషెంట్ కేర్‌కై (M/F) & కుక్స్ (M) కావలెను. జీ॥ 9000/- - 20,000/- + బోనస్ ఫుడ్ రూం ఫ్రీ. ఫోన్: 9030517771, 8185890206 [H-691322]

■ Ameerpetలోగల మా ప్రముఖ కంపెనీ యందు ఉద్యోగ అవకాశాలు కలవు. 60 మంది యువకులు కావలెను. Qual: 10th to Degree Pass/ Fail, Sal: 15,000+ Incen, Age: 18-30 సం॥. ఫోన్: 7893393129 [H-693844]

■ మీ ఇంటి వద్ద నుండి మీ Mobile ద్వారా పనిచేసుకుంటూ వారం వారం అధికంగా సంపాదించుకొవచ్చు పూర్తి వివరాలకు కొత్తపేట్. 8121440809, 9100355646 [H-691040]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693244]

■ ప్రముఖ బ్యాంక్ DSA ఏజెన్సీలకై M/F స్టాఫ్ KPHB, ఉప్పల్, DSNR, ECIL, అ॥పేట్, సి॥ బాద్, హై॥సిటీ, బ॥హిల్స్, Q:10th-PG, జీ: 18,000/-. Exp. P/F టైం. 9000985573, 7893738342. [H-693245]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-691087]

■ జిలాని వర్క్స్ ఈవెంట్స్ కంపెనిలో పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. బోరబండ మాదాపూర్ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్: 9949936173 [H-693847]

■ డ్రైవర్ (హోండాసిటీ) నడుపుటకు కావలెను. జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, అల్విన్ కాలనీ, జీడిమెట్ల వాసులకు ప్రాధాన్యత. ఫోన్: 8555861386, 9985187777 [H-693686]

■ **Urgently required Telecallers (Telugu)** & field Executives good Salary+ Incen, direct Joining P.No: 508, Topaz building, Panjagutta. Ph: 9177138323, 9550108315 [H-616928]

■ **Wanted Guards to work at** Dilsuknagar, Hubsiguda, Punjagutta & Jubileehills. Contact: 7799017683 [HA-6841]

■ **Wanted Office Assistant & Office** Boy For Part Time Job: Q: 10th or Inter. Good Salary, SV. Gems & Jewellor-Hyd. Cont: 9100522814, 9966709787. [HA-111]

■ **Required Media Promoter. No Sales,** No Targer, No Consultancy Direct Joining. Salary: 7K to 9K, Balkampet Road. Call: 7730037956/040-31005509 [H-691316]

■ **Walk-In-Interview Data Entry Executives.** ADONI BPO Solutions Pvt Ltd., 2nd Floor, Above Volkswagen Showroom, Opp. HP Petrol Bunk, Tirumalagiri 'x'Road, Sec-Bad. [H-693241]

■ **Wanted Lady Office Assistant with** Good Communication Skills and Computer Knowledge to work at Dr. A.S. Rao Nagar. Sal: 8000/-. Ph: 9440438580, 8885538580. [H-693442]

■ **Shreem Business Solutions Ameerpet,** Wanted Female Telecallers Freshers/Exp, required T.L.S for P.L and Insurance, Qly: Inter/Degree Pass/ Fail. 9010175599, 7207775599 [H-693794]

■ **Offline & Online form filling** Home based works with daily Weekly & Monthly billings per form Rs. 10/-. 9177532893 [H-691610]

■ **Required Female Office Co- Ordinator with** good Communication Skills in English, Hindi & Kannada for reputed Company Kothapet, Hyd good Salary. Contact: 9000268599 [H-693783]

■ **Wanted Good Looking Fresh/ Exp.** Receptionist, Computer knowledge, Telugu & English Must Masabtank. Ph: 9885193855, 7993149930. [HA-9256]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జూలో మరణ మృదంగం

వరుసగా వన్యప్రాణుల మృత్యువాత



బహదూర్‌పురా: నెహ్రూ జూలాజికల్ పార్కులో మరణమృదంగం మొగుతోంది. గత కొన్ని నెలలుగా వన్యప్రాణులు వరుసగా మృత్యువాత పడుతున్నాయి. ఈ నెల 27న ఇండియన్ గౌర్ (అడవి దున్న) మృతి చెందింది. అంతకు ముందు మరో అడవి దున్న, ఎలుగుబంటి, మొసలి మృతి చెందాయి. జూలై-ఆగస్టు నెలల్లో వన్యప్రాణులు పెద్ద సంఖ్యలో మృతిచెందినా వాటి వివరాలు బయటికి పొక్కకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గత ఆదివారం గర్భంతో ఉన్న అడవి దున్న బలహీనత కారణంగా మృతి చెందినట్లుగా జూ క్యూరేటర్ శివానీ డోగ్రా పేర్కొన్నారు. జూలోని వన్యప్రాణుల్లో ఎక్కువగా కాలేయం (లీవర్), శ్వాసకోశ ఇబ్బందులతో మృత్యువాత పడుతున్నట్లు సమాచారం. జూలో వెటర్నరీ విభాగం డాక్టర్లు ఎప్పటికప్పుడు జంతువుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయకపోవడం, జాగ్రత్త తీసుకోకపోవడమే ఇందుకు కారమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అడవిలో నుంచి తెచ్చిన బలమైన అడవి దున్న సైతం పది రోజుల క్రితం మృత్యువాత పడింది. జంతువు మార్పిడిలో భాగంగా వన్యప్రాణుల జూకు తీసుకొస్తున్న అధికారులు వాటి పరిరక్షణపై శ్రద్ధ చూపడం లేదు. జూకు ప్రధాన ఆకర్షణగా ఉన్న నామాల కోతులను తీసుకువచ్చిన కొద్ది రోజులకే వాటిలో ఒక జత మృతి చెందాయి. చిరుతలు, జింకలు, పెద్ద పులి వంటి అరుదైన ప్రాణులు సైతం మృతి చెందాయి.

అడవి దున్న నమునాలు సేకరించాం



శివానీ డోగ్రా, జూపార్కు క్యూరేటర్

నెహ్రూ జూలాజికల్ పార్కులో మృతి చెందిన అడవి దున్నకు పోస్టుమార్టం నిర్వహించి కారణాలను తెలుసుకునేందుకు నమునాలను సేకరించామని జూపార్కు క్యూరేటర్ శివానీ డోగ్రా తెలిపారు. అడవి దున్న బలహీనత కారణంగా మృతి చెందిందా... లేదా కాలేయ సంబంధిత వ్యాధితో మృతి చెందిందా అనే వివరాలు పోస్టుమార్టం నివేదికలో వెల్లడవుతాయన్నారు. వన్యప్రాణుల మృతి పలు కారణాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. జూలో వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

నాంపల్లి : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు ఆందోళన చేపట్టారు. బుధవారం నాంపల్లిలోని టీజీవో కార్యాలయంలో సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, టీజీవో అధ్యక్షురాలు మమతాలు హాజరై ర్యాలీని ప్రారంభించారు. నాయకులు సత్యనారాయణ, కృష్ణాయాదవ్, వెంకటేశ్వర్లు, ముజీబ్, ప్రతాప్, మీర్జా అలీబేగ్, రవీందర్ రావు, అరుణ్‌కుమార్, వెంకటయ్య, రవీందర్ కుమార్, డాక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కృష్ణయాదవ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేసింది.



బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహాగణపతికి మహిళా కార్పొరేటర్ల పూజలు



ఖైతరాబాద్: ఖైరతాబాద్ మహాగణపతిని బుధవారం రాత్రి ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డితో పాటు మహిళా కార్పొరేటర్లు నందిత, అరుణ, తరుణి, పద్మ, స్వప్న, సరస్వతి, ప్రశాంతి, విజయ తదితరులు దర్శించుకొని పూజలు చేశారు.

మొక్కల సంరక్షణలో బల్దియా భేష్

పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి కితాబు

సాక్షి,సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీ హరితహారం లో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం పట్ల హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి అభినందించారు. బుధవారం ఆయన జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డితో కలిసి బాలాపూర్ వినాయకుడిని దర్శించుకు న్నారు. మార్గ మధ్యంలోని డీఆర్‌డీఎల్ ఆవరణలో నాటిన మొక్కలను పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి పరిశీలించారు. గత ఏడాది నిర్వహించిన హరితహారంలో డీఆర్‌డీఎల్ ఆవరణలో 7,800 మొక్కలు నాటగా వీటిలో 98శాతం మొక్కలు ఏపుగా పెరగడం పట్ల పోలీస్ కమిషనర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ నిర్వహిస్తున్న రిజిస్టర్‌లో లిఖితపూర్వకంగా పేర్కొన్నారు. మొక్కల పెంపకంలో జీహెచ్‌ఎంసీ బయోడైవర్సిటీ విభాగం చూపిస్తున్న నిబద్ధత, పనితీరుకు నిదర్శనం డీఆర్‌డీఎల్ ప్లాంటేషన్ ఉదాహరణగా పేర్కొన్నారు.

మొక్కలకు జియోట్యాగింగ్...

హరితహారంలో నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ చేసినట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో వివిధ శాఖల సమన్వయంతో కోటి మొక్కలు నాటాలనే లక్ష్యానికిగాను ఇప్పటి వరకు 53లక్షల 50వేల మొక్కలు నాటామన్నారు. జీహెచ్‌ఎంసీ ద్వారా నాటే మొక్కలను పరిరక్షించేందుకు 465 గ్రీన్ బ్రిగేడ్‌లను ఏర్పాటు చేశామని, ఇందులో 10,097 మంది సభ్యులు ఉన్నట్లు తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ కింద వివిధ సంస్థలు జీహెచ్‌ఎంసీకి అందజేస్తున్న ట్రీగార్డ్‌లను ప్రధాన రహదారులు, రోడ్లపై నాటిన మొక్కల పరిరక్షణకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. హరితహారంలో నాటిన 753 ప్రాంతాల్లోని 38లక్షల మొక్కలకు జియోట్యాగింగ్ చేసినట్లు ఆయన వివరించారు.

రూట్ మ్యాప్ పరిశీలన

సెప్టెంబర్ 5వ తేదీన జరగనున్న గణేష్ నిమజ్జన శోభయాత్ర మార్గాన్ని జీహెచ్‌ఎంసీ, పోలీస్ శాఖల అధికారులు పరిశీలించారు. తొలుత బాలాపూర్ గణేష్‌కు పూజలు నిర్వహించిన అనంతరం బాలాపూర్ చాంద్రాయణగుట్ట, చార్మినార్, అఫ్జల్‌గంజ్, బేగంబజార్, ఆబిడ్స్, లిబర్టి మీదుగా ట్యాంక్‌బండ్ వరకు రహదారుల పరిస్థితిని తనిఖీ చేశారు. నిమజ్జన శోభయాత్ర సందర్భంగా ఏవిధమైన ఇబ్బందులు లేకుండా రోడ్ల మరమ్మతులు, గుంతలను పూడ్చివేయనున్నట్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్ పేర్కొన్నారు.

జీహెచ్‌ఎంసీలో 'మర్యాద మాసం'

సాక్షి, సిటీబ్యూరో: జీహెచ్‌ఎంసీలో సెప్టెంబర్ మాసాన్ని 'మర్యాద మాసం'గా పాటించాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే 'మర్యాదగా మాట్లాడుకుందాం, ఐ లవ్ మై జాబ్, సేవ్ ఎనర్జీ, చిన్న పొరపాటుకు భారీ మూల్యం' తదితర సందేశాలు కలిగిన స్టిక్కర్లను రూపొందించి జీహెచ్‌ఎంసీలోని అధికారులు, సిబ్బందికి గతంలో పంపిణీ చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అధికారి, ఉద్యోగి తమ విధులను వందశాతం నిబద్ధతతో నిర్వహించడానికి దోహదపడ్డాయి. జీహెచ్‌ఎంసీ అధికారులు..ఇతర శాఖల అధికారులు, ఉన్నతాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని, ఈ నేపథ్యంలో సంయమనాన్ని కోల్పోకుండా ఉండాలని, అప్పుడే మెరుగైన పౌరసేవలు అందించడం వీలవుతుందని డా.జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతిఒక్కరిని గౌరవంగా చూడడంతో పాటు జవాబుదారిగా విధులు నిర్వహించాలనే ఉద్దేశంతో సెప్టెంబర్ మాసాన్ని మర్యాద మాసోత్సవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

నిమజ్జనంపై నేడు బల్దియాలో సమావేశం

సాక్షి, సిటీబ్యూరో: సెప్టెంబర్ 5వ తేదీన గణేష్ నిమజ్జనం సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించేందుకు గురువారం బల్దియాలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.ఉదయం 11 గంటలకు జీహెచ్‌ఎంసీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, పోలీసు, ఫైర్ సర్వీసులు తదితర శాఖల అధికారులు, మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు హాజరవుతారని జీహెచ్‌ఎంసీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

డిస్కం ప్రత్యేక ఏర్పాట్లు

గణేష్ నిమజ్జనానికి డిస్కం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. గ్రేటర్ పరిధిలోని ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలతో పాటు సరూర్‌నగర్, కాప్రా, మీరాలం చెరువు, కూకట్‌పల్లి, ఏదులాబాద్, హష్మత్ ట్యాంక్, అల్వాల్ ట్యాంక్‌ల వద్ద అదనపు ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు ప్రత్యేక లైటింగ్‌ను ఏర్పాటు చేసింది. విగ్రహాలు తరలించే రూట్లలో వదులుగా ఉన్న...వేలాడుతున్న వైర్లను ఇప్పటికే సరిచేసింది. లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను నరికివేసినట్లు సీఎండీ రఘుమారెడ్డి చెప్పారు. ఈ మేరకు బుధవారం ఆయా సర్కిళ్లు, డివిజన్ ఇంజనీర్లతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ నిమజ్జనం పూర్తిగా ముగిసే వరకు సబ్ స్టేషన్లలోని సిబ్బంది అంతా అక్కడే అందుబాటులో ఉండాలని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. లైన్‌మెన్లు, సీబీడీ గ్యాంగ్‌లు సమన్వయంతో పనిచేయాలన్నారు.

'పంపింగ్' ముప్పు!

సాక్షి, సిటీబ్యూరో:

అసెంబ్లీ, రాజ్‌భవన్, సీఎం క్యాంపు కార్యాలయం...పంజాగుట్ట, ఖైరతాబాద్, బషీర్‌బాగ్..బంజారాహిల్స్..జూబ్లీహిల్స్ తదితర ప్రధాన ప్రాంతాల్లో చిన్నపాటి వర్షం కురిస్తే చాలు ప్రధాన రహదారులు నీటమునుగుతున్నాయి.. ముంపు ముప్పు ..ఉప్పొంగే మురుగు సమస్యలు స్థానికులకు ఆందోళన కలిగిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం..బహుళ అంతస్తుల భవంతులు, మాల్స్, ప్రధాన ఆస్పత్రులు, షాపింగ్‌మాల్స్, హోటళ్ల సెల్లార్‌గుంతల్లో భారీగా నిలిచిన వర్షపునీటిని మురుగునీటి పైపులైన్లలోకి అక్రమంగా పంపింగ్ చేయడమేనని జలమండలి క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. ఇలాంటి భవంతులు నగరంలో సుమారు 500 వరకు ఉన్నట్లు బోర్డు అధికారులు అంచనావేస్తున్నారు. ప్రధాన రహదారులకు ఆనుకొని ఉన్న భవంతుల్లో..పార్కింగ్ అవసరాల కోసం భూగర్భం (రోడ్ లెవల్ నుంచి)లో మూడు అంతస్తుల దిగువనకు సెల్లార్ గుంతలు తవ్వారు. దీంతో భారీ వర్షం కురిసిన ప్రతిసారీ రహదారులపై పోటెత్తుతోన్న వరదనీరు ఆ భవంతుల సెల్లార్‌గుంతల్లో నిండుతోంది. ఈ నీటిని బయటికి పంపేయత్నంలో భవన యజమానులు మోటార్లు, పైపుల సాయంతో ఈ నీటిని మురుగునీటి పైపులైన్లలోకి అక్రమంగా పంపింగ్ చేస్తున్నారు. దీంతో మురుగు పైపులైన్ల సామర్థ్యం సరిపోక పైపులైన్లు పగలడం, మ్యాన్‌హోళ్లు ఉప్పొంగుతూ మురుగునీరు ప్రధాన రహదారులను ముంచెత్తుతోంది.

ఇవిగో సాక్ష్యాలు...

ఇటీవల వినాయక చవితి పర్వదినం రోజున భారీ వర్షం కురిసిన సమయంలో బంజారాహిల్స్ రోడ్‌నెం.3లో ఉన్న ఓ ప్రధాన హోటల్ సెల్లార్ ఇలానే నీటితో నిండిపోయింది. యాజమాన్యం 2 హెచ్‌పీ మోటారు,పైపు సాయంతో ఈ నీటిని హోటల్‌కు సమీపంలోఉన్న 400 ఎంఎం డయా వ్యాసార్థం గల మురుగునీటి పైప్‌లైన్ పైనున్న మ్యాన్‌హోల్‌ను తొలగించి అందులోకి పంపింగ్ చేసింది. ఫలితంగా పంజగుట్ట ప్రాంతంలో ఒక్కసారిగా మురుగునీటి మ్యాన్‌హోళ్లు ఉప్పొంగాయి. ప్రధాన రహదారిని మురుగునీరు ముంచెత్తింది. వాహనదారులు తీవ్ర అవస్థలుపడ్డారు. ఇలాంటి భవనాలు ప్రధాన నగరంలో సుమారు 500 వరకు ఉండడం గమనార్హం. వీటికి తక్షణం నోటీసులు జారీచేసేందుకు జలమండలి సన్నాహాలు చేస్తోంది. ఈ జాబితాలో ప్రధాననగరంలో ఉన్న ప్రముఖ షాపింగ్‌మాల్స్, మల్టీప్లెక్స్‌లు, హోటళ్లు, ఆస్పత్రులు, హాస్టళ్లు, బహుళ అంతస్తుల భవంతులుండడం గమనార్హం.



బంజారాహిల్స్‌లో ఇటీవల ఓ ప్రముఖ హోటల్ సెల్లార్‌గుంతలోకి చేరిన నీటిని మురుగునీటి పైపులైన్లలోకి వదులుతున్న వైనాన్ని పరిశీలిస్తున్న జలమండలి అధికారులు

పెరుగుతోన్న మురుగు సమస్యలు...

జలమండలికి రోజువారీగా ఉప్పొంగే మురుగు సమస్యలపై 700–800 వరకు ఫిర్యాదులందుతాయి. ఇక వర్షం కురిసిన ప్రతీసారి ఫిర్యాదుల సంఖ్య 1100–1200 కు చేరుకుంటుంది. దీనికి ప్రధాన కారణాలను అన్వేషిస్తే.. పలు బహుళ అంతస్థుల భవనాల సెల్లార్‌లోనిండిన వరదనీటిని మురుగునీటి పైపులైన్లలలోకి బలవంతంగా పంపింగ్ చేయడమేనని జలమండలి క్షేత్రస్థాయి అధికారుల పరిశీలనలో తేలినట్టు బోర్డు ఆపరేషన్స్ విభాగం డైరెక్టర్ అజ్మీరా కృష్ణ 'సాక్షి'కి తెలిపారు. మురుగు సమస్యలు సహా వినియోగదారుల నుంచి 53 రకాల సమస్యలపై అందుతున్న ఫిర్యాదులను 24 గంటల్లోగా పరిష్కరిస్తున్నామన్నారు.

సమస్యల తక్షణ పరిష్కారంలో రోజువారీగా 76 శాతం పురోగతి నమోదవుతోందని తెలిపారు. ఇప్పటికే ప్రవేశపెట్టిన 70 మినీ ఎయిర్‌టెక్ యంత్రాలతో మురుగు సమస్యలు గణనీయంగా తగ్గుముఖం పడుతున్నాయన్నారు.

పరిష్కారమిలా..

- రెండు, మూడు అంతస్తుల మేర సెల్లార్ గుంతలున్న భవంతుల యాజమాన్యాలు వర్షం నీటిని భూగర్భంలోకి మళ్లించేందుకు సెల్లార్ల లోపల భారీస్థాయిలో ఇంకుడు గుంతలు నిర్మించాలి.
- పెద్ద మొత్తంలో వర్షపునీరు నిలిచే ప్రాంతాల్లో ఇంజెక్షన్ వెల్స్(బోర్‌వెల్ లోపల ఏర్పాటుచేసే కేసింగ్ పైపుకు చిల్లులు పెట్టి)ను ఏర్పాటుచేయడం ద్వారా వర్షపునీటిని నేలగర్భంలోకి మళ్లించి సమీప ప్రాంతాల్లో భూగర్భజలమట్టాలు పెంపొందించేలా చేయవచ్చు.
- హోటళ్లు, మెస్‌లు, మాల్స్, ఆస్పత్రుల యాజమాన్యాలు తమ భవంతుల నుంచి వెలువడే మురుగునీటిని ఫిల్టర్ చేసేందుకు సిల్ట్ ఛాంబర్‌లలోకి విధిగా మళ్లించాలి. ఇందుకోసం తక్షణం సిల్ట్ ఛాంబర్‌లు సొంతంగా ఏర్పాటుచేసుకోవాలి.
- సిల్ట్‌ఛాంబర్‌ల ఏర్పాటుతో మురుగునీటిలో ఉండే ప్లాస్టిక్, ఇతర ఘన వ్యర్థాలు ఛాంబర్‌లో పోగుపడతాయి. ఆ తరవాత ఈ మురుగునీటిని సీవరేజి పైపులైన్లలోకి వదలాలి. పోగుపడిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి.
- దీంతో ఉప్పొంగే మురుగు సమస్యలు గణనీయంగా తగ్గుముఖం పడతాయి.

పాయింట్ల వరద

- యథేచ్ఛగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన
- ఒకే నెలలో 70 వేలకు పైగా పాయింట్లు నమోదు

సాక్షి, సిటీబ్యూరో:

వాహనదారుల్లో క్రమశిక్షణను అలవాటు చేసి తద్వారా రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేసే లక్ష్యంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి పాయింట్‌ల పద్ధతిని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. రవాణాశాఖ, పోలీసులు విభాగం సంయుక్తంగా చేపట్టిన ఈ విధానం ప్రకారం రెండేళ్ల కాలవ్యవధిలో 12 పాయింట్‌లు నమోదైతే సదరు వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్సును ఏడాది పాటు సస్పెండ్ చేస్తారు. ఆ తరువాత రెండేళ్లలో మరో 12 పాయింట్‌లు నమోదైతే రెండు సంవత్సరాలపాటు డ్రైవింగ్ లైసెన్సు రద్దవుతుంది. ఆటోమేటిక్‌గా ఈ ప్రకియ జరిగేందుకు సరికొత్త సాంకేతిక



పరిజ్ఞానాన్ని కూడా ఆర్టీఏ అందుబాటులోకి తెచ్చింది. దీనిప్రకారం ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో వాహనదారులు పట్టుబడినప్పుడు వివిధ రకాల ఉల్లంఘనలపై కేసులు పెట్టి డ్రైవింగ్ లైసెన్సు నెంబర్‌ను నమోదు చేసిన క్షణాల్లోనే ఆర్టీఏ ప్రధాన కార్యాలయంలో ఆటోమేటిక్‌గా పాయింట్‌లు కూడా నమోదవుతాయి.

ఈ లెక్కన ఇప్పటి వరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సుమారు 70, 804 పాయింట్స్ నమోదు కాగా వాటిలో సింగిల్ పాయింట్‌లే 63 వేల వరకు ఉన్నాయి. ఈ నెల రోజుల్లో ఎక్కువ శాతం హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపిన పాయింట్‌లే ఉన్నట్లు ఆర్టీఏ ఉన్నతాధికారులు తెలిపారు. ఆ తరువాత సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడపడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడడం, రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేయడం వంటి వివిధ రకాల ఉల్లంఘనలు ఉన్నాయి.

అవగాహన అంతంత మాత్రమే...

ఆగస్టు 1వ తేదీ నుంచి పెనాలిటీ పాయింట్‌ల పద్ధతిని పటిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం విస్తృత ప్రచారం చేపట్టింది. డ్రైవింగ్ లైసెన్సు పైన సస్పెన్షన్ విధించే తీవ్రమైన శిక్షలను అమల్లోకి తెచ్చింది. అయినప్పటికీ వాహనదారుల్లో పెద్దగా అవగాహన కనిపించకపోవడం గమనార్హం. కొత్త నిబంధనల ప్రకారం 12 పాయింట్‌లు నమోదైన వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్సును ఆటోమేటిక్‌గా సస్పెండ్ చేయడమే కాకుండా దానిని పోలీసులు జప్తు చేసేవిధంగా కూడా నిబంధనలు తెచ్చారు.

ఇక లెర్నింగ్ లైసెన్సు కలిగి ఉండి నిబంధనలు ఉల్లంఘించే కేసుల్లో కేవలం 5 పాయింట్‌లకే వారి లెర్నింగ్ లైసెన్సు రద్దయ్యేవిధంగా మార్పులు చేశారు. చట్టాలు కఠినంగా ఉన్నప్పటికీ వాటి అమలు తీరులోని ఉదాసీనతకు ఈ నెల రోజుల్లో నమోదైన కేసులు, పాయింట్‌లే నిదర్శనం. ఈ నెల రోజుల్లో ఒకే వ్యక్తి రెండు సార్లు మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడడంతో 8 పాయింట్‌లు నమోదయ్యాయి.

ఆగస్టులో నమోదైన కేసులు

హెల్మెట్ ధరించకపోవడం	40,000
సీటు బెల్టు లేకుండా వాహనం నడిపిన వారు	6500
రాంగ్‌రూట్ డ్రైవింగ్	600
సెల్‌ఫోన్ డ్రైవింగ్	800
డ్రంకన్ డ్రైవింగ్	800
డేంజర్ డ్రైవింగ్	380
సిగ్నల్ జంపింగ్	250

ఒక్క పాయింట్ నమోదైన వాహనదారులు: 63000

2 పాయింట్‌లు	6500
3 పాయింట్‌లు	850
4 పాయింట్‌లు	330
5 పాయింట్‌లు	110
6 పాయింట్‌లు	13

8 పాయింట్‌లు నమోదైన వారు : ఒక్కరు.(రెండు సార్లు మద్యం తాగి వాహనం పట్టుబడిన కేసులో..)

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
గురువారం | ఆగస్టు | 31 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206;

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

ఘట్‌కేసర్ టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు రుణమిచ్చి ఉపాధి కల్పించాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భుజంగ్‌రావ్ కోరారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యలయంలో బుధవారం జరిగిన బ్యాంకర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సకాలంలో డ్వాక్రా సంఘాలు, రైతులకు పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయాలన్నారు. ఆధార్ సీడింగ్ 100 శాతం పూర్తి చేయాలని, డిజిటల్ ఇండియా, స్కిల్ డైవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలను ప్రోత్సాహించాలన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డీపీఓ శేఖర్, మండల విస్తరణ అధికారి సునంద, మండంల కార్యదర్శులు, ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీడ్ జిల్లా మేనేజర్ భుజంగ్‌రావ్

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ కీసర మండలంలోని దమ్మాయిగూడ, నాగారం గ్రామాల్లో గురువారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

నేడు జిల్లా స్థాయి ఖోఖో పోటీలు

శామీర్‌పేట్: మేడ్చల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14–17 విభాగాల్లో బాల బాలికల ఖోఖో పోటీలు ఈనెల 31న మండలంలోని బాబాగూడలోని శాంతినికేతన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతాయని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.

అక్రమ నిర్మాణాల అనుమతులపై విచారణ పూర్తి

కీసర: రాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు అనుమతులు, పంచాయతీ నిధుల దుర్వినియోగంపై రాంపల్లి సర్పంచ్, గ్రామ కార్యదర్శులపై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ పూర్తి చేశామని ఈఓపీఆర్‌డీ యుగేందర్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన గంగి అంజయ్యగౌడ్, రామారం మహేశ్, చెరుకు నరేందర్‌గౌడ్, మచ్చశ్రీనివాస్, నాగేశ్‌లు పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు, రెసిడెన్షియల్ పరిధిలో నిర్మిస్తున్న కంపెనీలకు ఎన్‌ఓసీల మంజూరు చేయడం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, డీపీఓలకు గతంలో ఫిర్యాదు చేశారని తెలిపారు. పంచాయతీ రికార్డులను మరో మారు పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదికను డీపీఓ జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ ఏర్పాటు


అత్వెల్లి విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ

మేడ్చల్: నగర పంచాయతీ పరిధిలోని అత్వెల్లి డివిజన్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని నియమించినట్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ విష్ణుచారి తెలిపారు. అధ్యక్షుడిగా రాంచందర్‌చారి, ఉపాధ్యక్షులుగా కమ్మరి యాదగిరిచారి, కార్తీక్ చారి, ప్రధాన కార్యదర్శిగా కృపాల్‌చారి, ప్రచార కార్యదర్శిగా వీరేశ్‌చారిలను ఎన్నుకున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14,18వ పేజీలో

సామూహిక సెలవుకు పీఆర్‌టీయూ మద్దతు

మేడ్చల్‌రూరల్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన తలపెట్టిన సామూహిక సెలవుకు పీఆర్‌టీయూ సంఘం తన మద్దతు ప్రకటించింది. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం మండల అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. సీపీఎస్ అంతమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంకల్పంతో సిద్ధిపై రైతులకు అవగాహన

మేడ్చల్: కేంద్ర ప్రభుత్వం రైతులకు కోసం చేపట్టిన '' సంకల్పంతో సిద్ధి న్యూ ఇండియాలో మధనం''పై మండల రైతులకు వ్యవసాయశాఖ అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు దీనిపై రూపొందించిన చలన చిత్రం ప్రదర్శించారు. ప్రధాని మోదీ సందేశాన్ని రైతులకు వినిపించారు. ఈ సమావేశంలో రైతులతో పాటు ఎంపీపీ విజయలక్ష్మీ, జెడ్పీటీసీ శైలజ, ఆత్మ ప్రాజెక్ట్ మేడ్చల్ జిల్లా చైర్మన్ సురేందర్ సింగ్, ఆత్మ పీడీ వై.సుధాక్‌రెడ్డి, ఏడీఎలు, ఏఓలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న రైతులు

చంపాలని చూస్తున్నారు..

• భర్త, అత్తపై మహిళ ఫిర్యాదు

బంజారాహిల్స్: భర్తతో పాటు అత్త తనను హత్య చేయడానికి ప్రయత్నిస్తోందని ఓ మహిళ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం మేరకు.. స్థానిక వెంకటేశ్వరనగర్‌కు చెందిన హరితకు శంకర్‌తో గత ఏడాది ఏప్రిల్ 27న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో ' రూ.10 లక్షల నగదు, 15 తులాల బంగారం, ఇంటి సామాగ్రి కానుకగా ఇచ్చారు. పెళ్లి జరిగిన మూడు నెలల నుంచే శంకర్‌తో అతడి తల్లి జన్నిబాయి హరితను వేధిస్తున్నారు. అదనపు కట్నం తేవాలంటూ కొట్టడమే కాకుండా గత ఏడాది జూలైలో దిండు ముఖంపై పెట్టి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు తెలిపింది. రెండు రోజుల క్రితం మంగళసూత్రంతో భర్త, అత్త కలిసి ఉరి బిగించి హత్య చేసేందుకు యత్నించగా, వారి నుంచి తప్పించుకుని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. శంకర్, జన్నిబాయిలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హుక్కా సెంటర్ యజమానిపై కేసు

బంజారాహిల్స్: నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు హుక్కా సరఫరా చేస్తున్న నిర్వాహకులపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 10లో కప్పా బిస్ట్రో కాఫీ షాప్ హుక్కా సెంటర్‌లో మంగళవారం రాత్రి మైనర్లకు హుక్కా సరఫరా చేస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్‌ఐ హరిందర్ దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా హుక్కా సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు సెంటర్ యజమాని సంజయ్, భాగస్వామి వినయ్, క్యాషియర్ దుర్గాప్రసాద్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

పుణ్యం వస్తుందని..

వినాయకుడి లడ్డూల చోరీ



బంజారాహిల్స్: పుణ్యం వస్తుందని వినాయకుడి చేతిలో ఉంచిన లడ్డూలు ఎత్తుకెళుతున్న సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 5లోని దుర్గాభవానీనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి చేతిలో ఉన్న లడ్డూ అదృశ్యం కావడంతో మండప నిర్వాహకులు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు దొంగిలించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా గణపయ్య చేతితో ఉన్న లడ్డూను దొంగిలిస్తే అరిష్టాలు పోతాయని చెప్పడంతో అవాక్కయ్యారు. తాజాగా బాబునాయుడునగర్ చర్చి గల్లీలో ఏర్పాటు చేసిన వినాయకుడి చేతిలో నుంచి లడ్డూ చోరీకి గురైంది. బైక్ దొంగిలించిన ఓ వ్యక్తి అదే బైక్‌పై వినాయకుడి లడ్డూ తీసుకొని పరారవుతుండగా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వెస్ట్‌జోన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో గత నాలుగు రోజులుగా ఎనిమిది ప్రాంతాల్లో లడ్డూలు చోరీకి గురయ్యాయి.

బాలానగర్ ఫ్లైఓవర్‌కు నిధుల గండం

- హెచ్‌ఎండీఏ తర్జనభర్జన
- 'ఉప్పల్ భగాయత్' ప్లాట్ల ఈ–వేలం జరిగేతేనే నిధులకు అవకాశం..
- వేలం పాటకు అనుమతివ్వని ప్రభుత్వం

సాక్షి, సిటీబ్యూరో: బాలానగర్ ఫ్లైఓవర్ పనులకు ఆదిలోనే అడ్డంకులు ఏర్పడుతున్నాయి. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 'బాలానగర్ ఫ్లైఓవర్' పనులు మొదలెట్టామని చెబుతున్న ప్రభుత్వం...ఇందుకు అవసరమయ్యే నిధులను సమకూర్చే యత్నాలు చేయడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఉప్పల్ భగాయత్ ప్లాట్లను విక్రయిస్తే వచ్చే రూ.250 కోట్ల నిధులను బాలానగర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి వెచ్చించాలని హెచ్‌ఎండీఏ భావిస్తోంది. కానీ ప్లాట్ల 'ఈ–వేలాని'కి ప్రభుత్వం ఇప్పటికీ క్లియరెన్స్ ఇవ్వ లేదు. ఉప్పల్ భగాయత్‌లో 1,25,963 చదరపు అడుగుల్లో అభివృద్ధి చేసిన ప్లాట్లను ఆన్‌లైన్ టెండర్ ద్వారా ఈ–వేలం వేస్తామని హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) దాదాపు నాలుగు నెలల క్రితం పంపించిన ప్రతిపాదనకు ఇప్పటివరకు అధికారిక మంజూరు రాలేదు. ఈ ప్లాట్ల విక్రయం ద్వారా వచ్చే దాదాపు రూ.250 కోట్లను బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కోసం వెచ్చించాలని భావించిన హెచ్‌ఎండీఏకు ఇప్పుడు ఏమీ చేయాలో పాలుపోలేని పరిస్థితి ఏర్పడింది.



బాలానగర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి కేటీఆర్ (ఫైల్)

గజానికి రూ.17 నుంచి రూ.30 వేలు

2005లో ప్రభుత్వం చేపట్టిన మూసీ రివర్ కన్సర్వేషన్ అండ్ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ల్యాండ్ పూలింగ్ కింద ఉప్పల్ భగాయత్ రైతుల నుంచి 733 ఎకరాలను సేకరించింది. ఇందులో మెట్రో రైలు డిపో, జలమండలి మురుగు శుద్ధి నీటి కేంద్రం, మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కొంత కేటాయించింది. మిగిలిన 413.32 ఎకరాల్లో 20,00,468 చదరపు గజాల్లో ఉప్పల్ భగాయత్ పేరు మీద లే అవుట్‌ను అభివృద్ధి చేసింది. రాష్ట్ర విభజన, కోర్టు కేసులు, యూఎల్సీ భూములు ఉండటంతో భూములు కోల్పోయిన రైతులకు ఆలస్యంగానైనా ఈ ఏడాది మార్చిలో 1,520 మంది రైతులకు లాటరీ రూపంలో ప్లాట్లు కేటాయించారు. ఎకరం భూమి కోల్పోయిన వారికి వేయిగజాలు చొప్పున కేటాయించారు. 8,84,205 చదరపు గజాల్లో లే అవుట్‌లు చేస్తే7,58,242 చదరపు గజాలు 1,520 మందికి ప్లాట్లు ఇచ్చారు. వీరికిపోను అభివృద్ధి చేసిన 1,25,963 చదరపు అడుగుల్లో ఉన్న ప్లాట్లను విక్రయించాలని భావించాలని హెచ్‌ఎండీఏ ఈ–వేలంకు అనుమతివ్వాలంటూ ఏప్రిల్ 13న హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులు ప్రతిపాదన పంపారు. అయితే ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఏ అనుమతి రాకపోవడంతో విక్రయాలను పక్కన పెట్టింది. అయితే ఇటీవల మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ఆరు లేన్ల ఫ్లైఓవర్ పనుల కోసం నిధుల అవసరం ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉప్పల్ భగాయత్ ప్లాట్ల ఈ–వేలంకు అనుమతిస్తే దాదాపు రూ.250 కోట్ల ఆదాయం రావొచ్చని హెచ్‌ఎండీఏ అధికారులు లెక్కలు వేస్తున్నారు.

పెండింగ్‌లో స్ట్రయిట్ బిట్స్ ప్లాట్ల విక్రయం...

హెచ్‌ఎండీఏ అభివృద్ధి చేసిన ఉప్పల్‌భగాయత్‌తో పాటు వివిధ లే అవుట్‌లలో చాలామటుకు స్ట్రయిట్ బిట్స్ ప్లాట్లు ఉన్నాయి. ఇప్పటికే స్థానికంగా ఉంటున్న చాలా మంది ఆ భూమిని తమ అవసరాల కోసం వినియోగించుకుంటున్నారు. అందుకే ఆ స్ట్రయిట్ బిట్స్ ప్లాట్లను విక్రయించేందుకు అనుమతివ్వాలంటూ గతేడాది డిసెంబర్‌లో హెచ్‌ఎండీఏ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపింది. రోజులు గడుస్తున్నా కానీ ఆ ప్రతిపాదనపై కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఈ స్ట్రయిట్ బిట్స్ ప్లాట్లను కూడా విక్రయానికి ప్రభుత్వం అనుమతిస్తే రూ.120 కోట్ల వరకు ఆదాయం రావొచ్చని హెచ్‌ఎండీఏ భావిస్తోంది.

కేటీఆర్ హామీ అమలయ్యేనా?

బాలానగర్ ఫ్లైఓవర్ పనులను 18 నుంచి 24 నెలల్లోనే పూర్తి చేసి వాహనదచోదకులకు అందుబాటులోకి తీసుకొస్తామని ఈ నెల 21న బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో శంకుస్థాపన కార్యక్రమంలో పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ఫ్లైఓవర్ హామీని నెరవేర్చబోతున్నామని వేలాది మంది ప్రజల ముందు ప్రకటించారు. అయితే ఈ ఫ్లైఓవర్‌కు కావాల్సిన నిధులను సమకూర్చే ఉప్పల్ భగాయత్ 'ఈ–వేలం'కు అనుమతివ్వాలంటూ పంపిన ప్రతిపాదన ప్రభుత్వం వద్దనే పెండింగ్‌లో ఉండటంతో కేటీఆర్ హామీ ఏమవుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

డ్రగ్స్ కేసులో ఈవెంట్ మేనేజర్ రిమాండ్

నాగోలు : డ్రగ్స్ కేసులో ఓ ఈవెంట్ మేనేజర్‌ను ఎల్‌బీనగర్ పోలీసులు, ఎస్‌ఓటీ పోలీసులు అరెస్ట్ చేసి బుధవారం రాత్రి రిమాండ్‌కు తరలించారు. ఎల్‌బీనగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ వెంకటేశ్వరరావు వివరాలు వెల్లడించారు. కడప జిల్లా మైదుకూరుకు చెందిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి బీటెక్ పూర్తి చేసి ఐటీ ఉద్యోగిగా పని చేసేవాడు. 2014లో ఉద్యోగం మానుకున్న అతను షేక్‌పేట్‌లో వర్షిత రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు. తరచూ జూబ్లీహిల్స్‌లోని ఓవర్ ది మూన్ పబ్‌కు వెళ్లే అతను డ్రగ్స్ అలవాటు పడ్డాడు. దీంతో గోవాకు చెందిన యెన్ అనే నైజీరియన్ వద్ద కొకైన్ కొనుగోలు చేసేవాడు. యెన్ ద్వారా అతడికి హైదరాబాద్‌లో ఉంటున్న కోస్మస్‌తో పరిచయం ఏర్పడింది. అతని నుంచి రూ.5000లకు గ్రామ్ చొప్పున కొనుగోలు చేసి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కలకత్తా నగరాల్లో ఈవెంట్ మేనేజర్‌ల ద్వారా మోడల్స్, జూనియర్ ఆర్టిస్టలతో పరిచయాలు పెంచుకుని వారికి సరఫరా చేశాడు. గత నెలలో ఎల్‌బీనగర్‌లో అరెస్ట్ చేసిన డ్రగ్స్ ముఠాను విచారించగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి విషయం వెలుగులోకి వచ్చింది. పరారీలో ఉన్న అతడిని బుధవారం ఎల్‌బీనగర్‌పోలీసులు దిల్‌సుఖ్‌నగర్‌లో అరెస్ట్ చేశారు. అతడిని కస్టడీకి తీసుకోని పూర్తి విచారణ జరుపుతామని డీసీపీ తెలిపారు. సమావేశంలో ఏసీపీ వేణుగోపాల్ రావు, సీఐ కాశీరెడ్డి పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ వెంకటేశ్వర రావు

కారు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

మారేడుపల్లి: నిర్లక్ష్యంగా కారు నడిపి ఓ ఆటో డ్రైవర్ మృతికి కారణమైన ఇంజినీరింగ్ విద్యార్థిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.. సీఐ అప్పల నాయుడు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వెస్ట్ మారేడుపల్లి ఎల్‌ఐసి కాలనీకి చెందిన కౌశిక్ (19) సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. మంగళవారం అతను తన ల్యాన్సర్ కారులో వేగంగా వస్తూ గౌతమ్ స్కూల్ వద్ద రోడ్డు పక్కన ఆటోలో టిఫిన్ తింటున్న డ్రైవర్ హబీబ్‌ను ఢీ కొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు బాధితుడిని గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. నిర్లక్ష్యంగా కారు నడిపిన కౌశిక్‌ను పోలీసులు అర్టెస్టు చేశారు.



హబీబ్ మృతదేహం

బెదిరింపులకు పాల్పడుతున్న విద్యార్థుల అరెస్టు



వినయ్‌కుమార్, ప్రవీణ్

మలక్‌పేట: ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన యువతిని బ్లాక్‌మెయిల్ చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న ఇద్దరు విద్యార్థులను మలక్‌పేట్ పోలీసులు అరెస్టు చేశారు. డీఐ గుజ్జ రమేష్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా, హవెలి గ్రామానికి చెందిన శ్రీపతి వినయ్‌కుమార్ బీటెక్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ ఎంసీఏ చదువుతున్నాడు. వినయ్‌కు సలీంనగర్‌కు చెందిన యువతితో ఫేస్‌బుక్ ద్వారా పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో అతను యువతి ఫోన్‌నంబర్ తీసుకున్నాడు. అనంతరం ఇద్దరూ కలిసి ఆమె ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతామంటూ బెదిరింపులకు దిగారు. ఈనెల 23న మలక్‌పేట ఆర్టీఏ కార్యాలయం వద్ద 16 గ్రాములు బంగారు గొలుసు ను తీసుకున్నారు. గొలుసు కన్పించకపోవడంతో యువతి తల్లిదండ్రులు నిలదీయగా ఆం దోళన చెందిన బాధితురాలు గొలుసు తిరిగి ఇవ్వాలని వారి కోరింది. అయితే రూ. 50 వేలు ఇస్తే, గొలుసు ఇస్తామని వేధించడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. డీఐఎస్సై శివశంకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి బంగారు గొలుసు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వద్ద బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

బంజారాహిల్స్: చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సమీపంలోని వినాయక మండపం వద్ద గత పది రోజులుగా అనుమానాస్పదంగా పార్కింగ్ చేసిన బైక్‌ను బాంబ్‌స్క్వాడ్ తనిఖీ చేసింది. జూబ్లీహిల్స్ రోడ్ నెం. 1లోని చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ వద్ద తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉన్న బైక్ పది రోజులుగా అక్కడే ఉండటంతో మండప నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. బాంబ్‌స్క్వాడ్ ఇన్‌చార్జి రమేష్ డాగ్‌స్క్వాడ్‌తో కలిసి తనిఖీలు చేశారు. బైక్‌ను స్థానిక పోలీసులకు అప్పగించారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆటకట్టు

అఫ్జల్‌గంజ్: నగదు, విలువైన వస్తువులు తీసుకెళుతున్నవారిని గుర్తించి వారి దృష్టి మళ్లించి దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను బుధవారం అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్లు జ్ఞానేందర్‌రెడ్డి, ప్రవీణ్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మహారాష్ట్రలోని కళ్యాన్‌తానేకు చెందిన ఐదుగురు, నాసిక్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడేవారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో నగరానికి చేరుకున్న వా రు స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాడ్జీల్లో ఉంటూ అదను చూసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ నెల 22న మందు లు, కారు పరికరాల కొనుగోలుకు నగరానికి వచ్చిన ఓ వ్యక్తిని ఉస్మానియా ఆసుపత్రి వద్ద దృష్టి మళ్లించి అతడి చేతిలోని రూ.50 వేల నగదుతో ఉన్న బ్యాగ్‌ను లాక్కున్నారు.



పోలీసుల అదుపులో నిందితులు



బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా బుధవారం స్థానిక గణేష్ మండపాల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను అదుపులోకి తీసుకుని విచారించ గా నేరం అంగీకరించారు. ఈ ముఠాలో ఆరుగురు పట్టుబడగా అందులో ఒకరు మైనర్‌గా పేర్కొన్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితు నుంచి రూ. 40 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఆయూబ్‌బాబు ఖురేషి, షేక్‌అఫ్జల్ ఇస్మాయిల్, జబ్బార్‌పఠాన్, అల్తాఫ్ భగ్‌వాన్, ముధుకర్‌సోలంకే, మరో మైనర్‌పై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. మరో నిందితుడు వాసీం పరారీలో ఉన్నట్లు తెలిపారు.

దొంగతనం, స్నాచింగ్ కేసుల్లో నిందితుల అరెస్టు

కంటోన్మెంట్ : చోరీలు, స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను బేగంపేట పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నార్త్‌జోన్ డీసీపీ సుమతి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మారేడ్‌పల్లికి చెందిన టమాటా సింగ్, మౌలాలికి చెందిన మనీష్ ఉపాధ్యాయ్, మల్కాజ్‌గిరికి చెందిన నిఖిల్, నాగోల్‌కు చెందిన మార్కా అరుణ్ కుమార్ ముఠాగా ఏర్పడి నగరంలోని పలు స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలు, స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. ఈ నెల 18న నాగోల్‌కు చెందిన అఖిల్ అనే వ్యక్తిని బ్రూక్‌బాండ్ చౌరస్తా సమీపంలో అడ్డగించి రూ.8000 నగదు లాక్కెళ్లారు. మేరకు బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం బాలంరాయి చౌరస్తాలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న టమాటా సింగ్, మనీష్ ఉపాధ్యాయ్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాలు అంగీకరించడంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందుతుల్లో మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సుమతి

బొల్లారం పీఎస్ పరిధిలో...

బైక్‌పై వెళుతున్న యువతిని బెదిరించి సెల్‌ఫోన్‌లు లాక్కున్న పాత నేరస్తుడిని బొల్లారం పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. రీసాల బజార్ భవానీ నగర్‌కు చెందిన సూర్య ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వ్యసనాలకు బానిసై చోరీలకు అలవాటు పడ్డాడు. గత నెల 30న బొల్లారం పయనీర్ బజార్‌కు చెందిన ప్రేక్ష జైన్ సికింద్రాబాద్ నుంచి వెళుతుండగా నిందితుడు సూర్య బొల్లారం మోడల్ మిషన్ హైస్కూల్ వద్ద ఆమెను అడ్డగించి ఆమె చేతిలోని హ్యాండ్‌బ్యాగ్ లాక్కుని రెండు సెల్‌ఫోన్‌లు, ఏటీఎం కార్డు, రూ.5,500 నగదు ఎత్తుకెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన బొల్లారం పోలీసులు బుధవారం ఉదయం అల్వాల్ రైతు బజార్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

కళ్ల నొప్పి భరించలేక..

• యువ సైంటిస్టు ఆత్మ హత్య

నల్లకుంట: కళ్ల నొప్పిని భరించలేక ఓ యువ సైంటిస్టు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సైదులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన చంద్రకాంత్ (25) డీఆర్‌డీఓలో సైంటిస్టుగా పనిచేస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అన్న దుర్గాప్రసాద్‌తో కలిసి నల్లకుంట టీఆర్టీ కాలనీలో ఉంటున్నాడు. కళ్ల సమస్యతో బాధపడుతున్న చంద్రకాంత్ రెండేళ్ల క్రితం ఆపరేషన్ చేయించుకున్నాడు. గత పది రోజులుగా నొప్పి మరింత తీవ్రం కావడం, నిద్ర పట్టక పోవడంతో ఇబ్బంది పడుతున్నాడు. మంగళవారం డ్యూటీ నుంచి వచ్చిన అతను నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైట్ నోట్ రాసి, ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి ఇంటికి వచ్చిన అతని సోదరుడు దుర్గాప్రసాద్ చంద్రకాంత్‌ను కిందకు దింపి చూడగా అప్పటికే మృతి చెందాడు. దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం



రాజశ్రీ మృతదేహం

ఘట్‌కేసర్: బైక్‌ను డీసీఎం ఢీకొనడంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు..నిజామాబాద్ జిల్లాకు చెందిన రాజశ్రీ(18), స్నేహితుడితో కలిసి ఘట్‌కేసర్‌లో ఉంటూ గుర్రం బాలనర్సయ్య కాలేజీలో బీఫార్మసీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం పరీక్షలు రాసేందుకు నల్ల నర్సింహారెడ్డి కాలేజీకి వెళ్లి తిరిగివస్తుండగా మార్గమధ్యంలో కొర్రెముల వద్ద డీసీఎం ఢీ కొనడంతో బైక్ నడుపుతున్న రాజశ్రీ తీవ్ర ంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

క్లాస్‌మేట్‌కు సైబర్ వేధింపులు

• ఓయూ విద్యార్థి అరెస్టు



నిందితుడు నరేష్

సాక్షి, సిటీబ్యూరో: తోటి విద్యార్థినికి అభ్యంతరకరంగా ఫేస్‌బుక్ ద్వారా సందేశాలు పంపుతున్న ఉస్మానియా వర్శిటీ విద్యార్థిని సీసీఎస్ ఆ. దీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. డీసీపీ అవినాష్ మహంతి కథనం ప్రకారం... వరంగల్ జిల్లా ఫతేపురానికి చెందిన నరేష్, నల్లగొండ జిల్లా దేవరకొండకు చెందిన సంధ్య ఓయూలో ఎమ్మెస్సీ జియో ఫిజిక్స్ చదువుతున్నారు. వర్శిటీలోని వేర్వేరు హాస్టల్స్‌లో ఉంటున్నారు. సంధ్య తొలినాళ్లల్లో నరేష్‌తో స్నేహంగా ఉండేది. ఈ నేపథ్యంలో స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేస్తానంటూ నరేష్ ఆమె మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్ తీసుకున్నాడు. కొన్నాళ్లుగా నరేష్ ప్రవర్తన శృతిమించడంతో సంధ్య అతడిని దూరంగా ఉంచుతోంది. తన సెల్‌ఫోన్ నెంబర్ సైతం మార్చుకుంది. దీంతో ఆమెపై కక్షకట్టిన నరేష్ తన ఫేస్‌బుక్ ఐడీ నుంచి స్నేహితులకు సంధ్యను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు పంపిస్తున్నాడు. దీనిపై బాధితురాలు షీ–టీమ్స్‌కు ఫిర్యాదు చేసినా అతను తన వైఖరి మార్చుకోలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం నిందితుడిని అరెస్టు చేశారు.

బాలికపై లైంగికదాడి

• యువకుడిపై కేసు నమోదు..

దుండిగల్: బాలికపై ఓ యువకుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సూరారం ప్రాంతానికి చెందిన బాలిక (13)ను బుధవారం అదే ప్రాంతానికి చెందిన మహేశ్ అనే యువకుడు తన గదిలోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలౌట్ లిక్విడ్ తాగించి..

• యువతిపై హత్యాయత్నం • భర్త, అత్తపై కేసు నమోదు

మారేడుపల్లి: ఆలౌట్ లిక్విడ్ తాగించి ఓ యువతిపై ఆమె భర్త, అత్త హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ అప్పలనాయుడు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మల్కాజ్‌గిరి కి చెందిన స్వప్నకు, మారేడుపల్లి దుర్గయ్యగార్డెన్ కు చెందిన మెడికల్ రెప్ శేఖర్‌తో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.4.5లక్షలు కట్నంగా ఇచ్చారు. ఏడాదిగా విడాకులు ఇవ్వాలని స్వప్నను ఆమె భర్త శేఖర్, అత్త కనకమ్మ వేధింపులకు గురి చేస్తున్నారు. దీనిపై బాధితురాలు పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కౌన్సెలింగ్ నిర్వహించారు. అయినా వేధింపులు మానుకోని శేఖర్, అతని తల్లి కనకమ్మ బుధవారం స్వప్నకు బలవంతంగా ఆలౌట్ ఆల్‌ఔట్ లిక్విడ్ తాగించి హత్యాయత్నానికి పాల్పడ్డారు. వారి నుంచి తప్పించుకున్న బాధితురాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ అసుపత్రికి తరలించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



చికిత్స పొందుతున్న స్వప్న

• 'శోభా' సందడి..



గణపతి శోభాయాత్రకు వివిధ జిల్లాల నుంచి డప్పు కళాకారులు నగరానికి తరలి వచ్చారు. సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్‌లో డప్పులను ఇలా కట్టి, ఫుట్‌పాత్‌పై సేదతీరుతున్న కళాకారుల దృశ్యం బుధవారం 'సాక్షి' కెమెరాకు చిక్కింది.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి



ఇమ్రాన్ మృతదేహం

చాంద్రాయణగుట్ట: విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఫలక్‌నుమా పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి వివరాల ప్రకారం...కాలాపత్తర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇమ్రాన్(20) ఎలక్ట్రిషియన్‌గా పని చేసేవాడు. జంగమ్మెట్ లోని తన బంధువు జుబేర్ ఇంట్లో శుభ కార్యం నిమిత్తం అతను సోమవారం ఫోకస్ లైట్లు ఏర్పాటు చేశాడు. బుధవారం భవనం పైకి ఎక్కి లైట్ల కనెక్షన్లు తీస్తుండగా కరెంట్ షాక్ తగడంతో అపస్మారకస్థితికి చేరుకున్నాడు. దీంతో బంధువులు అతడిని అస్రా ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక.. మా ఏలిక..

గణపతి నిమజ్జనోత్సవం నగరంలో ఊపందుకుంది. బుధవారం ట్యాంక్‌బండ్‌కు భారీగా విగ్రహాలు తరలి వచ్చాయి. ఊరేగింపుగా వెంట వచ్చిన యువత చివరి పూజలు చేసి గణనాథుడిని గంగ ఒడికి సాగనంపారు.



ఈ చిన్ని కోర్కె తీర్చు స్వామీ..



ఈ నీట కొలువుండు..



మా ఇంటి మట్టి గణపయ్య..



గణపతి బప్పా మోరియా.. వెళ్లి రావయ్యా..

సంగీత వేదిక.. ఆనంద డోలిక..

• సిటీలో పెరుగుతున్న 'మ్యూజర్స్' కల్చర్ • సంగీత ప్రియుల వేదికగా 'మ్యూజికల్లీ' యాప్

నగర మ్యూజిక్ లవర్స్ రూటు మార్చారు. ఒకప్పుడు ఎం–టీవీ, వి–టీవీ వంటి చానళ్లు చూస్తూ కేరింతలు కొట్టినవారు ఇప్పుడు స్వయంగా ఎవరికి వారు మ్యూజిక్ వీడియోల్లో తారల్లా మెరుస్తున్నారు. 'మ్యూజికల్లీ' యాప్ వేదికగా సిటీలోని సంగీతాభిమానులైన యువత ప్రతిభ ఎల్లలు దాటుతోంది. ఈ యాప్‌ని వినియోగించే వారంతా 'మ్యూజర్స్'గా సందడి చేస్తున్నారు. తరచుగా సిటీలో మ్యూజర్స్ మీట్‌లు సైతం నిర్వహిస్తూ తమ సంగీతానికి మరింత పదును పెడుతుండడం విశేషం. – సాక్షి, సిటీబ్యూరో





ఇంతకీ ఏమిటా యాప్..!

మ్యూసిక్ వీడియో మేకింగ్ యాప్ (మ్యూజికల్లీ).. యూత్‌కి లేటెస్ట్ క్రేజ్. దీనిని వినియోగించడంలో ఆరితేరిన వాళ్లని 'మ్యూజర్స్'గా వ్యవహరిస్తారు. ఇందులో వందలు, వేల సంఖ్యలో పలు భాషలకు చెందిన పాటలు ఉంటాయి. వాటిలో నచ్చినది ఎంచుకుని ప్లే చేస్తూ మన ముఖ కవళికలను పాటకు అనుగుణంగా మార్పు చేస్తూ మొబైల్‌లో వీడియో రికార్డ్ చేస్తారు. దీనికి డ్యాన్స్ కూడా యాడ్ చేయవచ్చు. దీనిలో 15 సెకన్లకు మించని మ్యూజిక్ వీడియోను తయారు చేసుకోవచ్చు. వచ్చే పాటకు అనుగుణంగా పెదాలు కదపడం ద్వారా తామే ఆ పాటను పాడామనే భావన కలిగించవచ్చు. అంతేకాదు.. పాపులర్ మ్యూజిక్‌కు అనుగుణంగా నృత్యం చేయడం ద్వారా మరింతగా ఆ వీడియోకు అందం తేవచ్చు. మనల్ని ఈ యాప్‌లో ఫాలో అవుతున్నవారితో కలిసి డిజిటల్ డ్యూయట్స్ కూడా రూపొందించవచ్చు. ఈ 15 సెకన్ల వీడియోలు ఎన్నో కథలు చెబుతాయి. దీనిద్వారా స్కిట్స్ చేయవచ్చు. కామెడీ బిట్స్ రూపొందించవచ్చు. ఇంకా ఎన్నో వీడియోలు రూపొందించుకోవచ్చు. విడివిడిగా ఇద్దరు మ్యూజర్స్ ఒకే పాటకు సంబంధించిన వీడియోలను రూపొందిస్తే.. ఈ యాప్ దానిని కంబైన్డ్ చేస్తుంది.

ఏడు కోట్ల మ్యూజర్స్..

ఇప్పటికే 7 కోట్లకు పైగా (వీరిలో అత్యధికులు యువతే) రిజిస్టర్ చేసుకున్న యాప్ ఇది. ఇందులో మన దేశంలోనూ, ప్రపంచవ్యాప్తంగానూ రిజిస్టర్ చేసుకున్న సంగీతాభిమానులున్నారు. మనం రూపొందించుకున్న వీడియోలను మనకు ఇష్టమైన రీతిలో ఇతరులు చూసేందుకు వీలుగా పోస్ట్ చేసుకోవచ్చు. సదరు వీడియోలకు వచ్చిన ఫాలోవర్స్‌ను బట్టి వారిలో అగ్రగాములుగా ఉన్నవారి జాబితా కూడా తయారవుతుంది. ప్రస్తుతం మన దేశంలో అత్యధిక ఫాలోవర్లు కలిగిన 150 మంది మ్యూజర్స్ జాబితా అందుబాటులో ఉంది. అంతేకాకుండా మ్యూజికల్లీ నిర్వాహకులు కొత్త కొత్త టాస్క్‌లు యాడ్ చేస్తూ ఉంటారు. నోటిఫికేషన్స్ ద్వారా వాటి గురించి తెలుసుకుని వాటి ద్వారా కూడా మన ప్రతిభను ప్రదర్శించవచ్చు.



మ్యూజిక్ మార్క్.. సోషల్ నెట్‌వర్క్..

ఈ డిఐవై మ్యూజిక్ వీడియో యాప్ తొలిసారి 2014లో మార్కెట్లోకి వచ్చింది. రెండేళ్లలోనే టాప్‌కి చేరింది. ఈ 15 సెకన్ల లిప్ సింకింగ్, లేదా డ్యాన్సింగ్‌కు సంబంధించిన వీడియోలను రూపొందించేవారు రోజుకు కోటి మందికి పైనే ఈ యాప్‌ని వినియోగిస్తున్నారు. అయితే డబ్‌స్మాష్ వంటి యాప్స్‌కు భిన్నంగా.. కేవలం మ్యూజిక్ వీడియోలు రూపొందించే వేదిక మాత్రమే కాకుండా.. పూర్తిస్థాయి సోషల్ నెట్‌వర్క్ కావడంతో దీనికి యూత్‌లో ఆదరణ బాగుంది. ఈ యాప్‌ను ఫాలో అవుతున్నవారంతా కమ్యూనిటీగా కొనసాగుతున్నారంటే దీనికి ఎంతటి ప్రాముఖ్యత ఇస్తున్నారో తెలుస్తోంది.

బోర్ టు హుషార్...



కాలక్షేపం కోసం మ్యూజికల్లీ యాప్‌ను వినియోగించడం ప్రారంభించాను. నాకు గుర్తున్న పాటలు, స్కిట్స్ చేయడం మొదలుపెట్టాను. ఇప్పుడు అది నాకు చాలా మంది ఫాలోయర్స్‌ను అందించింది. దీంతో మ్యూజర్‌గా మారిపోయా. ఇప్పటిదాకా డబ్‌స్మాష్‌లు, మ్యూజికల్లీలు కలిపి దాదాపు 300 వరకూ చేశాను.
– నందు



ఇటీవల నగరంలో కలిసిన మ్యూజర్స్ సందడి..

నెంబర్ వన్‌గా నిలవాలని..



నాకు డ్యాన్స్ అంటే ఇష్టం. లైఫ్‌లో డ్రమటిక్‌గా ఉండడం అంటే ఇంకా ఇష్టం. ఈ రెండు సరదాలూ కంబైన్డ్‌గా తీర్చుకోవడానికి మ్యూజికల్లీ ఉపయోగపడింది. నా భర్త నాకు బాగా మద్దతిస్తారు. ప్రస్తుతం నా ఫాలోయర్స్ సంఖ్య 24 వేలు దాటింది. మ్యూజర్స్ లీడర్ బోర్డ్‌లో ఇండియా తరపున 48 స్థానంలో ఉన్నా. లోటాప్‌లో నిలవాలన్నది నా కోరిక. – అఖిల

musical.ly

కొత్తగా ఉంది.. ఇదే బాగుంది..



అందరూ బతకడానికి ఆదాయాన్ని ఇచ్చే పనులు చేస్తుంటారు. ఆనందానికి కొన్ని నచ్చిన పనులూ చేస్తుంటారు. అతడు మాత్రం పురుగుల్లో కొత్త ప్రపంచాన్ని చూస్తున్నాడు. తన కెమెరాతో కొంగొత్తగా చూపిస్తున్నాడు. కీటకాలను అందంగా బందిస్తున్న అతడి పేరు 'ప్రశాంత్ పేటేరి'. చదివింది బీటెక్, చేసేది వ్యాపారం. హాబీ మాత్రం ఫొటోగ్రఫీ.
– సాక్షి, సిటీబ్యూరో



ప్రశాంత్

కీటకాలను పురుగుల్లా కాదు.. నా కళ్లతో చూడండి అచ్చం ఏజింల్స్‌లా ఉంటాయి. పచ్చలు పొదిగిన నెమలిలా బీటెల్.. పులిలా వేటాడే చీమలు.. చెప్పాలంటే చాలానే ఉన్నాయంటున్నాడు ప్రశాంత్. కీటకాల ప్రపంచంలోకి తొంగి చూస్తే ఎన్నో కొంత అందాలు కనిపిస్తాయి అంటున్నాడు. చార్మినార్, ట్యాంక్‌బండ్‌ను ఫొటోల్లో చాలామందే తీస్తారు. కానీ తనకు మాత్రం వీటన్నికన్నా కళ్లకు పెద్దగా కనిపించని కీటకాలంటే ఇష్టం అంటున్నాడు.



మెరుపుల అందం నా సొంతం.. కుకూ బీ



ఆకులో ఆకునై.. బీటెల్ అందం..



యుద్ధానికి సిద్ధం.. టైగర్ చీమ

రెండేళ్లుగా కీటకాల వెంటే..

నాలుగేళ్ల నుంచి ఫొటోగ్రఫీ చేస్తున్నాను. కానీ రెండేళ్లుగా మైక్రో ఫొటోగ్రఫీ ఎంచుకున్నాను. దేశంలో దాదాపు 59 వేల కీటక జాతులున్నాయని ఓ లెక్క. కీటకాలు ప్రతిచోటా ఉంటాయి. కానీ చిన్నగా ఉండడం వల్ల మనం వాటిని గుర్తిండం లేదు. వీటిని ఇలా ఫొటోలు తీసి వాటి ప్రపంచం ఎంత అందంగా ఉంటుందో చూపించాలన్నదే నా ప్రయత్నం. అంటూ తన అభిమతాన్ని చెప్పాడు. ఈ ఫొటోలతో ఎగ్జిబిషన్ సైతం నిర్వహిస్తానంటున్నాడు.

బహుమతులు కూడా..

ప్రశాంత్ కీటకాలను ఫొటోలు తీయడమే కాదు.. ఈ పోటీల్లో బహుమతులు సైతం గెలుచుకున్నాడు. 2014లో జిబిబిమ ఫొటో కాంటెస్ట్‌లో, 2016లో ట్రావెల్ ఫొటోగ్రఫీ కాంటెస్ట్‌లో బహుమతులు అందుకున్నాడు. లాంగ్ ఎక్స్‌పోజర్, ఆర్కిటెక్చర్ ఫొటోగ్రఫీలో అవార్డులు సైతం సొంతం చేసుకున్నాడు.



నవ్వుల లావణ్యం

సినీనటి లావణ్య త్రిపాఠి బుధవారం కేపీహెచ్‌బీకాలనీలోని మంజీరా మాల్‌లో సందడి చేసింది. రెడ్‌ఎఫ్‌ఎం 93.5 ఫిలిం గణేశ పేరుతో ఇక్కడ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో 'యుద్ధం శరణం' చిత్రం డైరెక్టర్ కృష్ణం మరిముత్తుతో కలిసి ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణం సినిమాలోని పాటలను గిటార్‌పై ప్లే చేసి వినిపించారు.
– మూసాపేట



గుర్తించండి

raft
hike
kiwi
branch
sweater
teacher
lolipop
log

b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



నిజమా!




డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం

కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి





సెప్టెంబర్ నెలాఖరుకు

ఇంటింటికీ నల్లా నీరు

- రూ. 3 వేల కోట్లతో ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలో మిషన్ భగీరథ
- తెల్ల రేషన్‌కార్డులున్న మహిళలందరికీ బతుకమ్మ చీరలు
- జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి. చిత్రంలో కలెక్టర్ ఎంవీ రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు తదితరులు

సాక్షి,మేడ్చల్ జిల్లా: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ నెలాఖరు కల్లా ఇంటింటికీ నల్లాల ద్వారా మంచి నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. ఇందు కోసం మిషన్ భగీరథ పథకం కింద రూ.3 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. బుధవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి మిషన్ భగీరథ పనులు సకాలంలో పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. మేడ్చల్ జిల్లా అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

దసరా కానుకగా చీరలు...

తెల్ల రేషన్‌కార్డులు కలిగి ఉండి..18 ఏళ్ల దాటిన మహిళలందరికి కుల, మతాలకు అతీతంగా దసరా కానుకగా రేషన్ దుకాణాల ద్వారా బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు పెట్టుబడి నిమిత్తం ఎకరానికి రూ.8 వేల నగదు అందజేస్తామని, ఇందుకోసం సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు పాలుపంచుకోవాలన్నారు.

అర్బన్ రైతులను కమిటీల్లో చేర్చాలి: ఉప్పల్ ఎమ్మెల్యే

అర్బన్ ప్రాంతంలోని రైతులను సమన్వయ కమిటీల్లోకి తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్ కోరారు. ఉప్పల్, కాప్రా ప్రాంతాల్లో వరి తదితర పంటలను రైతులు పండిస్తున్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అర్బన్‌లోని గొల్ల, కుర్మ, యాదవులకు కూడా గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలన్నారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ ఎంవీరెడ్డి పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతులందరికి రైతు కమిటీల్లో అవకాశం కల్పిస్తామన్నారు.

భగీరథ పనుల్లో జాప్యం: ఎమ్మెల్యేలు

మిషన్ భగీరథ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని కుత్బుల్లాపూర్, మేడ్చల్ ఎమ్మెల్యేలు వివేకానంద, సుధీర్‌రెడ్డి సమావేశం దృష్టి తెచ్చారు. ఇదే విషయంపై ఘట్‌కేసర్ ఎంపీపీ, జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సంజీవరెడ్డి, మేడ్చల్ జెడ్పీటీసీ సభ్యురాలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్, కీసర, కొండాపూర్ ప్రాంతాల్లో పనులు పూర్తి కాలేదన్నారు. మిషన్ భగీరథపై కలెక్టర్ ఎంవీరెడ్డి మాట్లాడుతూ..104 గ్రామాల్లో పనులు పూర్తైనా ఇంటింటికి ఇంకా నల్లాలు వేయలేదని, పైప్‌లైన్లు వేసి గుంతలు పూడ్చకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి మహేందర్‌రెడ్డి ఆదేశాల నేపథ్యంలో సెప్టెంబర్ 15 కల్లా మిషన్ భగీరథ పనులన్నీ పూర్తి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పేర్కొన్నారు.

రైతు కమిటీల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు: కలెక్టర్

జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. 1 నుంచి 5 వరకు గ్రామ కమిటీలు, 6,7 తేదీల్లో మండల కమిటీలు, 8న జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించటంతోపాటు నిర్వహణ కోసం అధికారులను నియమించామన్నారు. జిల్లాలో 15,926 మంది రైతులు పంట సాగు చేస్తున్నట్లు రైతు సమగ్ర సర్వేలో వెల్లడైనట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీకి కార్యాచరణ రూపొందించామని, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని, మరో 15 రోజులు కొనసాగే ఈ ప్రక్రియకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. సొసైటీలకు గడ్డకట్టిన ఎరువులను సరఫరా చేయటం వల్ల రైతులకు నష్టపోతున్నారని పలువురు సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ సీహెచ్ మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యం చేరేనా?

- ఇంకా గడువు 10 రోజులే
- నాటాల్సింది 40 లక్షల మొక్కలు
- ఇప్పటి వరకూ నాటింది 25.74 లక్షలు మాత్రమే
- ఇదీ జిల్లాలో 'హరితహారం' తీరు
- లక్ష్యం చేరకుంటే కఠిన చర్యలు: కలెక్టర్ హెచ్చరిక

సాక్షి,మేడ్చల్ జిల్లా: హరితహారంలో భాగంగా జిల్లాలో మూడో విడత 40 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటి వరకు 25.74 లక్షల మొక్కలు నాటినట్టు జిల్లా అధికార వర్గాలు స్పష్టం చేశాయి. నిర్దేశిత లక్ష్యం ప్రకారం మిగతా మొక్కలు సెప్టెంబర్ 10 వరకు నాటాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎంవీరెడ్డి సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని మంగళవారం సంబంధిత శాఖలు, మండలాలు, గ్రామ పంచాయతీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాలో పలు శాఖలు, ముఖ్యంగా గ్రామ పంచాయతీలు, మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు విమర్శలు రావడంతో కలెక్టర్ పలువురు సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు కొద్ది రోజుల క్రితం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, ఇరిగేషన్, సంక్షేమ శాఖలు హరితహారంలో భాగంగా మొక్కలు నాటడంలో అలసత్వం వహిస్తున్నాయి. అధికార వర్గాల లెక్కల ప్రకారం హరితహారంలో జిల్లాలో శాఖల వారీగా ప్రగతి నివేదిక ఇలా ఉంది. ఎక్సైజ్ శాఖ 43 శాతం, మైనింగ్ శాఖ 45 శాతం, డీఈఓ 52 శాతం, వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ ,ఇరిగేషన్ శాఖలు ఇప్పటిరకు 40 శాతానికి మించి మొక్కలు నాటలేదు. జిల్లాలో ఘట్‌కేసర్ మండలంలో వంద శాతానికి 56 శాతం మొక్కలను నాటగా, కీసర మండలంలో 58 శాతం, శామీర్‌పేటలో 51.70 శాతం, మేడ్చల్, కుత్బుల్లాపూర్ మండలాల్లో 64 శాతం మొక్కలను నాటారు. బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపాలిటీల్లో 100 శాతం, మేడ్చల్ నగర పంచాయతీలో 86.39 శాతం మొక్కలు నాటినట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. హరితహారంలో భాగంగా ఒక మోస్తరుగా అటవీశాఖ 78.24 శాతం, పరిశ్రమల శాఖలో 89.06 , పంచాయతీరాజ్ శాఖ 73.79 , ఇంటర్మీడియట్ బోర్డు 72 శాతం మొక్కలు నాటాయి. జిల్లాలో 77 గ్రామాలకు గానూ 15 గ్రామాల్లో ఇప్పటి వరకు 50 శాతం మొక్కలు కూడా నాటకపోవటంతో తగిన చర్యలకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో వంద శాతం మొక్కల లక్ష్యానికి ఇప్పటి వరకు 69.27 శాతం మొక్కలు నాటగా, సెప్టెంబర్ 10 వరకు ఇంకా 30.73 శాతం మొక్కలను నాటాల్సిఉంది.

కారు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



ఘటనా స్థలంలో ఆంజనేయులు

కీసర: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన బుధవారం సాయంత్రం రాంపల్లి దాయర గ్రామంలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... రాంపల్లి దాయర గ్రామానికి చెందిన ఆంజనేయులు (56) బుధవారం సాయంత్రం ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆంజనేయులు కాళ్లు విరిగిపోయాయి. పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి

సాక్షి,మేడ్చల్ జిల్లా: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి అన్నారు. ఆయన అధ్యక్షతన బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పరిశ్రమలను నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం డీఆర్డీఏ, జీఎండీఐసీ, డీపీఓ, ఎల్‌డీఎంలు కలిసి ఆదాయ, మార్కెట్ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. రవాణా రంగం కాకుండా ఉత్పత్తి రంగానికి ప్రాధాన్యతనిస్తూ రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఎక్కువ మొత్తంలో రవాణా వాహనాలను సబ్సిడీపై అందిస్తున్నారని, దీనివల్ల పెద్దగా ప్రయోజనం లేకపోగా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇతర రంగాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్టార్టప్, ముద్ర పథకాలపై ఎస్సీ, ఎస్టీలకు అవగాహన కల్పించి విరివిగా రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

ఎస్సీలకు రెండు పరిశ్రమలు, 50 రవాణా వాహనాలు, ఎస్టీలకు ఒక పరిశ్రమ, 24 రవాణా వాహనాల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశం లో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్, ఆర్డీఓలు హనుమంతరెడ్డి, మధు సూదన్, డీపీఓ సురేష్‌మోహన్, డీఆర్డీఏ కౌటి ల్య, అధికారులు జంగయ్య, మునీందర్, సునీ త, యూసుఫ్, ఛత్రునాయక్ పాల్గొన్నారు.

నేడు ప్రపంచ జానపద దినోత్సవం ముగింపు వేడుకలు

నాంపల్లి : ప్రపంచ జానపద దినోత్సవం ముగింపు వేడుకలు గురువారం రవీంద్ర భారతి ప్రధాన వేదికపై జరుగుతాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ బుధవారం తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ కవిత హాజరవుతారని తెలియజేశారు. గత తొమ్మిదిరోజులుగా రాష్ట్రంలోని 31 జిల్లాల్లో జానపద ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ ముగింపు వేడుకల్లో వందలాదిమంది కళాకారులు పాల్గొంటారని తెలిపారు. మంత్రి అజ్మీరా చందూలాల్, ప్రభుత్వ సలహాదారులు కె.వి. రమణాచారి, సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, తదితరులు పాల్గొంటారని వివరించారు.

మేడ్చల్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ సభ్యులు

మేడ్చల్: మేడ్చల్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల జర్నలిస్టులు బుధవారం ఎన్నుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సలహాదారుడిగా సీనియర్ జర్నలిస్ట్ మురళీధర్, గౌరవ అధ్యక్షుడిగా హరినాథ్, అధ్యక్షుడిగా రవికిరణ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా వెంకటేశ్, కార్యదర్శిగా గిరిబాబు, సంయుక్త కార్యదర్శిగా నవీన్, సహాయ కార్యదర్శిగా అశోక్, ఉపాధ్యక్షులుగా దేవేందర్‌రెడ్డి, ప్రవీణ్‌మైఖేల్, కోశాధికారిగా లక్ష్మణ్ యాదవ్, ప్రచార కార్యదర్శిగాభాస్కర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కమలాకర్‌రెడ్డి, మహే ష్, రాకేష్, తిరుపతి, లక్ష్మణ్, ఖాజ, బాబా, కిరణ్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీని పలువురు సన్మానించారు.

హైదరాబాద్ | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

రైతుల సంక్షేమానికి పెద్దపీట



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి



సమావేశానికి హాజరైన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు

మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

కీసర: కీసరలోని లలితా ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుంచి రైతులకు పెట్టుబడి నిమిత్తం ఎకరానికి 8 వేల నగదును అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేది వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 1 నుంచి 5వ తేది వరకు గ్రామ స్థాయిలో రైతు సమన్వయ కమిటీలు, 6, 7వ తేదిల్లో మండల కమిటీలు, 8న జిల్లాస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారన్నారు. ఈ కమిటీల ఏర్పాటు రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కమిటీల ఏర్పాటుకు రైతులు సహకరించాలని కోరారు. అదేవిధంగా దసరా కానుకగా 18ఏళ్ల నిండిన ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు, చీరల పంపిణీకి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నేతలు నందారెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు రమాదేవి, సంజీవరెడ్డి, ఎంపీపీలు సుజాత, శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్, కీసర రైతు సహకార సంఘం చైర్మన్ కౌకుట్ల కృష్ణారెడ్డి, మోర రవికాంత్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు కాపాడాలని వినతి

కీసర: కీసరదాయర రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్.181లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా చూడాలని కీసర ఆర్‌డీఓ, కీసర తహసీల్దార్‌లకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వేనెం.181లో ఉన్న 6 ఎకరాల ప్రభుత్వ స్థలంలోని 2 ఎకరాల స్థలాన్ని కొందరు రియల్టర్లు కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్న రెవెన్యూ అధికారులు, పాలకులు ఎందుకు స్పందించడం లేదన్నారు. కబ్జాకు గురవుతున్న స్థలాన్ని స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తిరుమల్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, శ్రీనివాస్, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కీసరటౌన్: మేడ్చల్ మండలం భౌరంపేట గ్రామ సర్వే నంబర్.166లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కోసం రైతుల నుంచి సేకరించిన 35 ఎకరాలకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గ్రామ సర్పంచ్ మంగమ్మ, ఉప సర్పంచ్ యాదిరెడ్డిలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి చెక్కు అందజేత



మృతుడి భార్యకు చెక్కు అందజేస్తున్న విద్యుత్ అధికారులు

శామీర్‌పేట్: గత మే నెలలో మండలంలోని ఉద్దమర్రి గ్రామానికి చెందిన నేమూరి శంకర్ విధి నిర్వహణలో విద్యుదాఘాతంతో మృతి చెందాడు. శామీర్‌పేట్ విద్యుత్ యాజమాన్యం తరపున ఏడీఈ శంకర్ బుధవారం మృతుడి భార్య నేమూరి నవనీతకు రూ.10 లక్షల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ మోషా, లైన్ ఇన్స్‌పెక్టర్ రాంచందర్, కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ యాత్రను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

మేడ్చల్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ చేపట్టనున్న యాత్రను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆచారి కోరారు. మేడ్చల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా ముఖ్యనేతల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ చేపట్టిన యాత్ర సెప్టెంబర్ 5న రాత్రి మండలానికి చేరుకుంటుందన్నారు. ఎల్లంపేట్ నుంచి మేడ్చల్ వరకు ర్యాలీ నిర్వహించి ఆ రాత్రి మేడ్చల్‌లో బస చేస్తారని తెలిపారు. సెప్టెంబర్ 6న మేడ్చల్‌లో సమావేశం ఉంటుందన్నారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, జిల్లా పార్టీ అధ్యక్షుడు కాంతారావు సమావేశం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నాయకులు మల్లారెడ్డి, అమరంమోహన్‌రెడ్డి, జగన్‌గౌడ్, విక్రంరెడ్డి, కేశవరెడ్డి, విజయలక్ష్మి, శాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఘట్‌కేసర్: మండలంలోని అంకుశాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మాధారంలో బుధవారం సీసీ రోడ్డు పనులను వార్డు సభ్యులు జంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూ. 5.80 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో ఈ పనులు చేపడుతున్నామన్నారు.

ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే గైర్హాజరు

కీసరటౌన్: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కనకారెడ్డి గైర్హాజరయ్యారు. మంత్రి మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రభాకర్, వివేక్, గాంధీ, సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు హాజరయ్యారు. దీంతో మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమస్యలు చర్చకు రాలేదు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



ఈత మొక్కను నాటుతున్న ఎక్సైజ్ ఎస్సై పద్మారావు



శామీర్‌పేట్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

ఘట్‌కేసర్/శామీర్‌పేట్: జిల్లాలోని పలు మండలాలో బుధవారం హరితహారంలో భాగంగా ఆ గ్రామ సర్పంచ్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. హరితహారం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని ఎక్సైజ్ ఎస్సై పద్మారావు అన్నారు. శామీర్‌పేట్ సర్పంచ్ బత్తుల కిశోర్‌యాదవ్ మండల కేంద్రంలో బుధవారం ఇంటింటికీ మొక్కల పంపిణీ చేశారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు.

మీజిల్స్, రుబెల్లా ప్రాణాంతక వ్యాధి

ఘట్‌కేసర్ టౌన్: మీజిల్స్, రుబెల్లా వ్యాధుల బారిన పడకుండా పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఆరోగ్య విద్యాబోధకుడు వీపూరి రవికుమార్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌పై బుధవారం అవగాహన కల్పించారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పల్ పద్మారెడ్డి, సత్యనారాయణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఆలయానికి వెండి వస్తువుల అందజేత



అర్చకుడికి వెండి వస్తువులు అందజేస్తున్న దృశ్యం

శామీర్‌పేట్: దేవరయాంజాల్ శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయానికి బుధవారం దాతలు ఇచ్చిన వెండితో తయారు చేయించిన వెండి పంచపాళి, ఉద్దెరిని, హారతిపళ్లెంను సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాంకిషన్, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చీరల పంపిణీపై రేషన్ డీలర్లతో సమావేశం

శామీర్‌పేట్: రాష్ట్ర ప్రభుత్వం 18ఏళ్లు నిండిన మహిళలకు బతుకమ్మ పండగ సందర్భంగా చీరల పంపిణీ చేయనున్నట్లు శామీర్‌పేట్ తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రేషన్ డీలర్లతో తహసీల్దార్ సమావేశమయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు గ్రామాల్లోని రేషన్ డీలర్ల ద్వారా చీరలు అందజేస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 18 నుంచి 20 తేదీల్లో చీరల పంపిణీ నిర్వహించేలా ప్రణాళికలు చేయాలన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

కీసర: గణేశ్ నిమజ్జనం సందర్భంగా కీసర పెద్దమ్మ చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని ఈఓపీఆర్‌డీ యుగేందర్‌రెడ్డి, కీసర సర్పంచ్ గణేశ్ తెలిపారు. బుధవారం చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. 24 గంటల పాటు పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు.

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
1) బెంగాలీ 2) సంస్కృతం
3) కన్నడం 4) మరాఠీ

2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) బెంగాల్ 4) కర్ణాటక

3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
1) కనోజ్ 2) త్రిపురి
3) మౌంట్ అబూ 4) ఢిల్లీ

4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
3) పొయ్యి సుంకం
4) తురుష్క దండన సుంకం

5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ

6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
1) సోలంకీలు 2) చౌహాన్‌లు
3) చందేలులు 4) గహద్వాలులు

7. కింది వాటిలో సరైన జత ఏది?
1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
4) పైవన్నీ సరైనవే

8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
3) ఫిరదౌసి 4) లేన్‌పూల్

9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

1) i-a, ii-b, iii-c, iv-d, v-e
2) i-e, ii-d, iii-a, iv-b, v-c
3) i-a, ii-d, iii-c, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
1) శీలమహాదేవి 2) సంయుక్త
3) మాచల్దేవి 4) పద్మిని

11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194

12. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
2) షానామా – ఫిరదౌసి
3) జగన్నాథాలయం – భువనేశ్వర్
4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్

13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
1) గజనీ మహమ్మద్
2) మహమ్మద్ ఘోరి
3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు

14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
1) ధారానగరం 2) ఢిల్లీ
3) అజ్మీర్ 4) జోధ్‌పూర్

15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
1) జనానా 2) జిజియా
3) జౌహార్ 4) సల్లేఖన

16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
3) యోగా అంశాలు
4) అలంకారశాస్త్ర అంశాలు

17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
3) విజయసేనుడు 4) జయసింహుడు

18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
1) సూర్యాలయం (మెంఢోరా)
2) సూర్యాలయం (అల్మోరా)
3) సూర్యాలయం (కోణార్క్)
4) కైలాసనాథాలయం (ఎల్లోరా)

19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
1) మహాయానం 2) హీనయానం
3) తాంత్రికయానం 4) వజ్రయానం

20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
1) ఆదిశంకరాచార్యులు
2) రామానుజాచార్యులు
3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు

21. 'ప్రతీహారులు' అంటే..?
1) శిల్పులు 2) వ్యాపారులు
3) నావికులు 4) ద్వార పాలకులు

22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతిహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
1) రాయచూర్ 2) కనోజ్
3) ఢిల్లీ 4) నవద్వీపం

23. కింది వాటిలో సరికాని జత ఏది?
1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
3) ఉడిపి – కర్ణాటక
4) విఠలాలయం – హంపీ

24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
3) సోలంకీలు 4) పరమారులు

25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
3) కల్హణుడు
4) మామిడిపూడి వెంకటరంగయ్య

26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
1) స్వయంవర వివాహం
2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
4) ప్రజాపత్య వివాహం

27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
1) రాణీబాయి 2) పరిమళదేవి
3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని

28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పాలితులను ఏమని వ్యవహరించారు?
1) జిమ్మీలు 2) తైవైఫ్‌లు
3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు

29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
1) కనోజ్ 2) మధుర
3) ముల్తాన్ 4) స్థానేశ్వరం

30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025

31. కింది వాటిలో సరైంది ఏది?
1) కితాబ్–ఉల్–యామ్ని గ్రంథం – ఉత్బి
2) కితాబ్–ఉల్–హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
4) పైవన్నీ సరైనవే

32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హింద్‌షాహీ రాజు ఎవరు?
1) జయపాలుడు 2) ఆనందపాలుడు
3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు

33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
1) ఇండో–గ్రీక్ 2) ఇండో–ఆర్యన్
3) ద్రావిడ 4) గోథిక్

34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరీ

1) i-e, ii-a, iii-d, iv-c, v-b
2) i-c, ii-e, iii-b, iv-a, v-d
3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
4) i-b, ii-c, iii-a, iv-e, v-d



35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
1) హరిసింగ్
2) లలితాదిత్య ముక్తాపీడుడు
3) బాలాదిత్య 4) జయపాలుడు

36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
3) జైపూర్ 4) జోధ్‌పూర్

37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
1) శ్రీహర్షుడు 2) దండి
3) పద్మగుప్తుడు 4) కల్హణుడు

38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
1) ఛంధేల 2) సోలంకీ
3) పాల 4) పరమార

40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
1) జె.ఎన్. సర్కార్
2) రాధాకుముద్ ముఖర్జీ
3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్

41. హర్షుడి పాలనాకాలం ఏది?
1) క్రీ.శ. 606 - 647
2) క్రీ.శ. 606 - 656
3) క్రీ.శ. 606 - 666
4) క్రీ.శ. 600 - 647

42. 'సూర్య శతకం' రాసిందెవరు?
1) బాణుడు 2) మతంగ దివాకరుడు
3) భర్తృహరి 4) మయూరుడు

43. కింది వాటిలో సరికాని జత?
1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
3) నలంద విశ్వవిదాలయం – రాజ్‌గిర్
4) కాదంబరి గ్రంథం – బాణుడు

44. హర్షుడి తొలి రాజధాని ఏది?
1) కనోజ్ 2) ఉజ్జయిని
3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం

45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
3) సి–యూ–కి 4) ఫో–కో–కి

46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు

47. హర్షుడి వంశం ఏది?
1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
3) ప్రతీహార 4) గహద్వాల

48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
1) నాగానందం 2) చండీ శతకం
3) రత్నావళి 4) ప్రియదర్శిక

49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
1) యమున 2) గోమతి
3) నర్మద 4) కావేరి

50. 'రాజశ్రీ' ఎవరు?
1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి

51. కింది వాటిలో సరైన జత ఏది?
1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
3) గృహవర్మ – మౌఖరి వంశం
4) పైవన్నీ సరైనవే

52. జతపరచండి.

పదజాలం
i) రాజస్తానీయ
ii) మహాబలాధీకృత
iii) భాండాగారాధీకృత
iv) తుల్యమేయ
v) ధ్రువాధికరణ

అర్థం
a) కోశాధికారి
b) అమ్మకం పన్ను
c) పన్ను వసూలు చేసే అధికారి
d) సేనాపతి
e) విదేశీ వ్యవహారాలు

1) i-e, ii-d, iii-c, iv-b, v-a
2) i-e, ii-b, iii-c, iv-d, v-a
3) i-c, ii-d, iii-a, iv-b, v-e
4) i-e, ii-d, iii-a, iv-b, v-c

53. సి–యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
1) ఉల్లి, వెల్లుల్లి
2) మిరపకాయ, కందిపప్పు
3) అల్లం, మెంతులు
4) పెసరపప్పు, మినప పప్పు

54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు

55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
1) కనోజ్ 2) అజ్మీర్
3) ప్రయాగ 4) శ్రీనగర్

56. హర్షుడి తండ్రి ఎవరు?
1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
3) ప్రభాకర వర్ధనుడు
4) భాస్కర వర్మ

57. కింది వాటిలో సరైన జత ఏది?
1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
2) కామరూప – అసోం
3) సోమోద్భవ – నర్మదా నది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

హైదరాబాద్ | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

మౌలికాంశాలపై పట్టు సాధిస్తే సమాధానాలు సులువే!

పదో తరగతి బయాలజీ ప్రత్యేకం



సూర సత్యనారాయణ
ప్రిన్సిపల్, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, శేరిలింగంపల్లి.

'నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని సమర్థంగా అమలు చేసేలా పదో తరగతి జీవ శాస్త్రంలో అధ్యాయాలను పొందుపర్చారు. విద్యార్థులు ప్రతి పాఠ్య భాగంలోని మౌలికాం శాలపై పట్టు సాధిస్తే, ప్రశ్నలను ఏ రూపంలో ఇచ్చినా సులభంగా సమాధానాలు రాయొచ్చు.

అధ్యాయాల విశ్లేషణ

జీవశాస్త్రంలో మొత్తం పది అధ్యాయాలున్నాయి. అవి

1) పోషణ – ఆహార సరఫరా వ్యవస్థ
2) శ్వాసక్రియ – శక్తి ఉత్పాదక వ్యవస్థ
3) ప్రసరణ – పదార్థ రవాణా వ్యవస్థ
4) విసర్జన – వ్యర్థాల తొలగింపు వ్యవస్థ
5) నియంత్రణ – సమన్వయ వ్యవస్థ
6) ప్రత్యుత్పత్తి – పునరుత్పాదక వ్యవస్థ
7) జీవక్రియలో సమన్వయం
8) అనువంశికత
9) మన పర్యావరణం – మన బాధ్యత
10) సహజ వనరులు

సీసీఈ విధానంలో అధ్యాయాల వారీగా వెయిటేజీ ఉండదు. పబ్లిక్ పరీక్షల్లో విద్యా ప్రమాణాలకు మాత్రమే వెయిటేజీ ఉంటుంది.

విద్యా ప్రమాణాలు

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పన చేయడం	10%	04
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	06
సమాచార సేకరణ, నైపుణ్యాలు, ప్రాజెక్ట్ పనులు	15%	06
బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం	10%	04
అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ కలిగి ఉండటం, విలువలు పాటించడం, నిజ జీవిత వినియోగం, జీవ వైవిధ్యంపై సానుభూతి కలిగి ఉండటం	10%	04
మొత్తం	**100%**	**40**

- విద్యార్థులు విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజీని దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశాలను అధ్యయనం చేయాలి.
- ప్రతి పాఠం చివర ఇచ్చిన కీలక పదాలను నిర్వచన రూపంలో చదవాలి.
- ప్రతి టాపిక్‌ను మైండ్ మ్యాపింగ్ విధానంలో చదివితే బాగా గుర్తుంటుంది.
- ప్రతి యూనిట్‌ను క్షుణ్నంగా చదవాలి, బట్టీపట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి.
- ప్రయోగాలు సొంతంగా చేయాలి. వాటికి సంబంధించిన అంశాలను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించి వివరంగా నమోదు చేసుకోవాలి.
- ప్రతి పాఠం చివర ఉన్న ప్రశ్నలను మాదిరి ప్రశ్నలుగా తీసుకొని అధ్యయనం చేయాలి.
- ఫ్లో చార్ట్‌లు, రేఖా చిత్రాలు, పటాలు, సరిపోల్చుకునే టేబుళ్లు, ప్యాసేజ్‌లకు సంబంధించినవి బాగా సాధన చేయాలి.
- పాఠ్యాంశంలోని విషయాల ఆధారంగా సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి.
- పాఠంలో ఇచ్చిన విషయాల గురించి ఆలోచించాలి, చర్చించాలి. ఆ విషయాలను నిత్య జీవిత అంశాలతో అన్వయించుకుంటూ చదవాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచారంతోపాటు గ్రంథాలయం, ప్రయోగశాల, ఇంటర్నెట్, క్షేత్ర పర్యటనలు, వృత్తి నిపుణులను కలవడం ద్వారా కావాల్సినంత సమాచారాన్ని సేకరించాలి.
- మూల్యాంకనానికి సంబంధించి నిర్దిష్ట నమూనాలో 'కీ' ఉండదు. కాబట్టి ప్రశ్నకు సంబంధించిన జవాబులు కచ్చితంగా ఇలానే రాయాలి అనే నియమం లేదు. అందువల్ల విద్యార్థులు స్వేచ్ఛగా, విశ్లేషణాత్మకంగా జవాబులు రాయొచ్చు.

ప్రశ్నపత్రం - ప్రశ్నల సరళి

టెన్త్ పబ్లిక్ పరీక్షలో జీవశాస్త్ర ప్రశ్నపత్రం 40 మార్కులకు ఉంటుంది. సమయం 2 గంటల 45 నిమిషాలు. ప్రశ్నపత్రం చదవడానికి 15 నిమిషాల సమయాన్ని అదనంగా ఇస్తున్నారు.

సెక్షన్-1

క్రమసంఖ్య 1 నుంచి 4 వరకు వ్యాస రూప ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు 4×4=16. ఈ నాలుగు ప్రశ్నలకు ఇంటర్నల్ చాయిస్ ఉంటుంది.

సెక్షన్-2

క్రమసంఖ్య 5 నుంచి 10 వరకు స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. వీటికి నాలుగు లేదా ఐదు వాక్యాల్లో జవాబులు రాయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు 2×6=12 వీటికి చాయిస్ ఉండదు.

సెక్షన్-3

క్రమ సంఖ్య 11 నుంచి 17 వరకు అతి స్వల్ప సమాధాన ప్రశ్నలుంటాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు 1×7=7. ఈ ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయాలి.

సెక్షన్-4

క్రమసంఖ్య 18 నుంచి 27 వరకు బహుళైచ్ఛిక సమాధాన తరహా (మల్టిపుల్ చాయిస్) ప్రశ్నలుంటాయి. ఒక్కో ప్రశ్నకు అరమార్కు కేటాయించారు. ½×10=5.

పరీక్ష విధానం - ఉత్తీర్ణత లక్ష్యం

వార్షిక పబ్లిక్ పరీక్షలో భౌతిక, రసాయన శాస్త్రం 40 మార్కులకు, జీవశాస్త్రం 40 మార్కులకు ఉంటాయి. రెండు పేపర్లు కలిపి 80 మార్కుల్లో ప్రతి విద్యార్థి కనీసం 28 మార్కులు (35 శాతం) సాధిస్తే ఉత్తీర్ణులుగా పరిగణిస్తారు.

నిర్మాణాత్మక మూల్యాంకనం

భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు సంబంధించి 20 మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనానికి (Formative Assesment) కేటాయించారు. ఈ నిర్మాణాత్మక మూల్యాంకనంలో కనీస మార్కులు సాధించాలనే నియమం లేదు.

The validity of the GST registration?

BANK POs, Clerks
Banking Awareness Special



K.V. Gnana Kumar
Director, DBS, Hyderabad

Model Questions

1. The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
   a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
   b) If it requires consideration of elaborate documentary and oral evidence
   c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
   d) If the complaint is without any sufficient cause
   e) All the above
2. Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
   a) GOI b) Ministry of MSME
   c) SIDBI d) a & c
   e) Reserve Bank of India
3. Who among the following can issue Commercial Paper(CP)?
   a) Corporates
   b) Primary Dealers
   c) All India Financial Institutions
   d) a, b, & c e) a & b only
4. As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
   a) 4 b) 3 c) 2
   d) 5 e) None of these
5. Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
   a) 1 b) 2 c) 3
   d) 5 e) None of these
6. As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
   a) Export Credit b) Agriculture
   c) Social Infrastructure
   d) Renewable Energy
   e) All of these
7. Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
   a) 3 b) 4 c) 6 d) 7 e) 8
8. Which of the following forms are used for Acknowledgement of registration for GST?
   a) Form GSTR -1
   b) Form GSTR -2
   c) Form GST REG-02
   d) Form GST REG
   e) None of these
9. If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
   a) Company b) Firm
   c) Person d) Trust
   e) HUF
10. The validity of the GST registration certificate is:
    a) One year b) Two years
    c) Five years
    d) Valid till it is canceled
    e) None of these
11. The Headquarters of TransUnion CIBIL is located in _________ :
    a) Chennai b) Kolkatta
    c) Mumbai d) Bengaluru
    e) None of these
12. Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
    a) 100 Lakh b) 150 Lakh
    c) 200 Lakh d) 250 Lakh
    e) None of these
13. In NRE account "R" stands for:
    a) Residential b) Recoverable
    c) Resident d) Residual
    e) None of these
14. Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
    a) Irrigation & water supply
    b) Electrification c) Housing
    d) Telecommunication & connectivity
    e) All the above
15. NIXI stands for:
    a) National & International Exchange of India
    b) National Internet Exchange of India
    c) National Inter Exchange Interest
    d) None of the above
    e) National Industrial Exchange of India
16. The present chairman of the US Federal Reserve is:
    a) Alan Greenspan
    b) Gordon Brounes
    c) Janet Yellen d) George Bush
    e) Ben Bernanke
17. The name of Microsoft Corporation India's IT initiative for setting up IT kiosks in rural areas is named:
    a) Aadhar b) Saksham
    c) Swadhan d) Shakthi
    e) Pradhan
18. The Demutualisation Ordinance amending the Securities Contracts (Regulation) Act, 1956 deals with:
    a) Operations of foreign mutual funds in India
    b) Rules and regulations for issue of different securities in the capital market
    c) Compulsory corporatisation of stock exchanges to bring about transparency and efficiency in their operations
    d) Process of converting paper based securities into electronic form
    e) Only a & b

KEY

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c
17) b	18) c		

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేసీఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

GEMINI

07.00 సకల సిద్ధి
07.30 అనుగ్రహం
08.00 శ్రీ ఆంజనేయం
08.30 నాటు వైద్యం
09.00 **ఇంగ్లీష్ పెళ్ళాం ఈస్ట్ గోదావరి మొగుడు (సినిమా)**
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 నాగిని 2
15.00 **వీడే (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 నాగిని 2
20.00 నువ్వు నాకు నచ్చావ్
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 **జేమ్స్ బాండ్ (సినిమా)**

maa

06.30 సిల్వర్ స్క్రీన్
07.00 మహాభారతం
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 శ్రీ వినాయక చరితం
09.00 **రాజా రాణి (సినిమా)**
12.00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా
12.30 చిన్నారి పెళ్లికూతురు
13.00 కుంకుమ పువ్వు
13.30 బిగ్ బాస్
15.00 **అందరివాడు (సినిమా)**
17.30 ఓకే జాను
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 చిన్నారి పెళ్లికూతురు
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 అష్టా చమ్మా
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 మల్లీశ్వరి
21.30 బిగ్ బాస్

Z తెలుగు

07.30 శుభమస్తు
08.00 **త్రిపుర (సినిమా)**
11.00 కామెడీ ఖిలాడీలు
12.00 గోల్డ్ రష్
13.00 బతుకు జట్కాబండి
14.00 గృహప్రవేశం
14.30 నా కోడలు బంగారం
15.00 సూర్యవంశం
15.30 వారెవ్వా
16.00 కామెడీ ఖిలాడీలు
17.00 జయ కృష్ణా ముకుంద మురారి
17.30 కుంకుమ భాగ్య
18.00 పక్కింటి అమ్మాయి
18.30 రామా... సీత...
19.00 అమెరికా అమ్మాయి
19.30 ముద్దమందారం
20.00 దటీజ్ మహాలక్ష్మి
20.30 పున్నాగ
21.00 కళ్యాణవైభోగం
21.30 ముత్యాల ముగ్గు
22.00 సూర్యవంశం
22.30 ఇన్‌స్పెక్టర్ కిరణ్

STAR SPORTS 1

07.30 ఐసీసీ క్రికెట్ 360
08.00 ప్రో కబడ్డీ లీగ్ 2017 హైలైట్స్
09.00 బ్యాడ్మింటన్ అన్‌లిమిటెడ్
09.30 ఆస్ట్రేలియా టూరాఫ్ ఇండియా 2013 హైలైట్స్: 7వ వన్డే
11.00 వెస్టిండీస్ టూర్ ఆఫ్ ఇంగ్లండ్ 2017 హైలైట్స్: టెస్ట్ రివ్యూ
15.00 బెస్ట్ ఆఫ్ క్రికెట్ లైవ్
17.00 కేబీడీ జూనియర్స్: లక్నో

STAR SPORTS 2

19.30 ప్రో కబడ్డీ లీగ్ 2017: ప్రీ షో లైవ్
19.50 ప్రో కబడ్డీ లీగ్ 2017: లైవ్ తెలుగు టైటన్స్ వర్సెస్ తమిళ్ తలైవాస్
20.50 ప్రో కబడ్డీ లీగ్ 2017: పోస్ట్ షో లైవ్
21.00 ప్రో కబడ్డీ లీగ్ 2017: లైవ్ యు ముంబా వర్సెస్ జైపూర్ పింక్ ప్యాంథర్స్
22.00 ప్రో కబడ్డీ లీగ్ 2017 హైలైట్స్

TEN 1

13.00 డబ్ల్యూడబ్ల్యూఈ: స్మాక్‌డౌన్
15.00 రెడ్ బుల్ ఎయిర్ రేస్ 2017 హైలైట్స్: హంగేరీ
17.00 డబ్ల్యూడబ్ల్యూఈ: రా

SONY SIX

04.00 కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2017: ప్రీ స్టూడియో లైవ్
04.30 కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2017: జమైకా తలైవాస్ వర్సెస్ సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ ప్యాట్రియాట్స్ లైవ్
13.30 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్: ప్రీ షో లైవ్
14.30 ఇండియా టూర్ ఆఫ్ శ్రీలంక 2017: 4వ వన్డే లైవ్
22.00 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్:పోస్ట్ షో లైవ్



స్టార్ స్పోర్ట్స్ 2
రా.07.50: ప్రో కబడ్డీ లీగ్ 2017: తెలుగు టైటన్స్ × తమిళ్ తలైవాస్ లైవ్




సోనీ సిక్స్
మ.02.30: ఇండియా టూర్ ఆఫ్ శ్రీలంక 2017: 4వ వన్డే లైవ్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రినాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు



మూవీస్ నౌ
ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ




హెచ్‌బీవో
ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్



సోనీ పిక్స్
ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్
ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా
ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



అర్జున్ రెడ్డి: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.9.50, మ.1.15, సా.4.05, రా.7.15, 10.45; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.9.50, మ.1.15, సా.4.00, రా.7.05, 10.15, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.00, మ.1.25, సా.4.10, రా.7.00, 10.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.9.45, మ.1.10, రా.7.00, 10.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.00, మ.1.50, రా.7.20, 10.55; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.9.50, మ.1.25, సా.4.05, రా.7.15, 10.35; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.00, 10.55, మ.1.25, సా.4.45, రా.7.05, 11.00; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.15, సా.4.00, రా.7.10, 11.00; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.15; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; గణేశ్ (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; జ్యోతి (ఐడీఏ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, మ.12.50, సా.5.55, 6.10, రా.7.15, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.05, మ.1.45, 3.35, సా.6.10, రా.9.50; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) మ.2.15, సా.6.00, రా.9.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.00, 11.00, మ.12.45, 3.45, సా.4.15, 6.45, రా.7.15, 10.20, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00, మ.1.10, సా.4.40, రా.7.15, 11.00; ప్రశాంత్ (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ ఉ.9.00, రా.7.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.9.15, 10.30, మ.12.45, సా.4.00, 5.45, రా.10.15; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; రాజ్యలక్ష్మి కాంప్లెక్స్ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.9.50, మ.1.25, సా.4.00, రా.7.00, 10.35; రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.00, మ.2.00; రాజధాని కాంప్లెక్స్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.10.45, సా.5.45, రా.9.30; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; సూపర్ (బాలాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.10.45, మ.2.15, సా.5.45, రా.9.15; శ్రీసాయిరంగ (మియాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; శివరంజని డీలక్స్ (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) ఉ.11.00, మ.2.00; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ 11.00, 2.00, 6.00, 9.00; శ్రీసాయిపూజ (సూరారం) 11.00, 2.00, 6.00, 9.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.45, మ.2.15, సా.5.45, రా.9.15; శ్రీదేవి (చిలకలగూడ) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీలక్ష్మి కళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) ఉ.11.00, మ.2.00, రా.9.00; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 6.00, 9.00; విమల్ (బాలానగర్) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.10.45, మ.2.15, సా.5.45, రా.9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.10.00, మ.1.25, రా.7.20, 10.45; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00;



వీఐపీ 2: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.30, రా.7.40; అంబ (మెహదీపట్నం) 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, రా.7.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.30, రా.10.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.50, రా.10.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, రా.7.30, 10.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10, రా.7.45; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.00, రా.7.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.00, మ.2.30, రా.9.30; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.30, రా.7.20; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.40, రా.7.45; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.12.30, రా.8.15; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) ఉ.11.15, మ.2.15; సప్తగిరి (చిక్కడపల్లి) 11.00, 2.00, 6.00, 9.00; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.2.30; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) సా.6.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.15, 2.15, 6.15, 9.15; సంతోష్ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) మ.2.30; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.7.35; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.30, సా.6.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) సా.6.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.2.00; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00;

ఫిదా: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.10; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.1.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) రా.7.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.5.10; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.50; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.15; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ సా.5.00; పి.వి.ఆర్. సెంట్రల్ రా.10.40; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.12.45, రా.10.30; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ మ.1.15; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.6.00; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) మ.2.15, రా.9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.45; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00;

నేనే రాజు నేనే మంత్రి: ఆసియన్ జీపీఆర్ మ.1.40, రా.10.25; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.40; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.50, సా.4.40, రా.7.20; అర్జున్ (కూకట్‌పల్లి) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.15; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) రా.10.40; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.10, రా.7.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.30, రా.7.30, 11.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.7.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.1.40; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; లక్ష్మీకళ (మూసాపేట్) మ.2.40, రా.9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.45; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.2.00, రా.7.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.00, రా.7.30; పి.వి.ఆర్. సెంట్రల్ సా.4.00; రాఘవేంద్ర డీలక్స్ (మల్కాజ్‌గిరి) సా.6.15, రా.9.15; రాజధాని కాంప్లెక్స్ (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; సంపూర్ణ (వనస్థలిపురం) ఉ.11.15, మ.2.15, రా.9.15; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శాంతి (నారాయణగూడ) 11.00, 2.00, 6.00, 9.00;

వివేకం:




ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.40, సా.4.35, రా.10.40; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, రా.10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.35; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.10.45, రా.7.30; బిగ్ సినిమాస్ సా.4.20, రా.10.40; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.10.20, రా.10.40; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.00, మ.1.05, రా.10.20; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.00, రా.7.15, 10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.25, మ.1.20, రా.7.10, 10.50; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.40, సా.4.35; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.15, రా.7.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.05, మ.1.40, రా.7.10, 10.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.35, సా.4.45, రా.10.00; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) ఉ.11.15, సా.6.15; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; కళ్యాణి మూవీమ్యాక్స్ (బోయిన్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.10.15, సా.4.10, రా.10.30; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.00, రా.10.30; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.25, రా.7.10, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.20, సా.4.40, రా.7.50, 11.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.40, సా.4.40; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) ఉ.11.15, మ.2.15; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శ్రీనివాస (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, మ.2.30; శ్రీకృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, సా.4.45; టాకీటౌన్ (ఈసీఐఎల్) ఉ.11.15, సా.6.00;

జయ జానకి నాయక: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.40, రా.7.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.40, మ.1.40, రా.7.35; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) రా.7.15; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీపొలీస్ (కూకట్‌పల్లి) మ.2.15, రా.10.40; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.20; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.1.35; సినీపొలీస్ (అత్తాపూర్) రా.7.15; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.40, రా.10.40; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, సా.4.10; ఇంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మి (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.35, సా.4.25, రా.10.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.30, రా.10.30; మంజు (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; మల్లికార్జున (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30;



పి.వి.ఆర్. సెంట్రల్ రా.10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.20; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.7.25; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) సా.6.00, రా.9.00; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; ఎస్.వి.సి. సంగీత ఉ.11.15, మ.2.15, సా.6.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; విష్ణు (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) ఉ.11.00, సా.6.00;



ఆనందో బ్రహ్మ: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.20, సా.4.40, రా.10.20; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.40, రా.7.50; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30, రా.10.40; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.30, రా.7.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, సా.4.30; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.40, మ.2.15, రా.7.50; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.00, మ.2.20, రా.7.55, 10.45; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.10, మ.2.00, రా.7.35; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.45, సా.4.45, రా.10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.35, మ.2.20, రా.7.35, 10.20; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.35, రా.8.00; దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, సా.6.30, రా.9.45; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) రా.8.00; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05, సా.4.35, రా.10.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.45, రా.7.45; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.45, సా.4.30, రా.10.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.25, మ.2.20, సా.4.30, రా.7.35, 10.45; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.15, సా.4.15, రా.10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) సా.4.50, రా.10.40; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 9.00; సెలెక్ట్ (మచ్చబొల్లారం) 12.00, 3.00, 7.00, 10.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) సా.6.00, రా.9.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) రా.9.45; శివపార్వతి (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) ఉ.11.15, మ.2.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.45, రా.7.45, 10.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) రా.9.45;

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

ఆనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

చాంప్ సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్

ఐసీఎస్ఈ, ఐఎస్సీ స్కూల్స్ అథ్లెటిక్స్ మీట్



ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ సీనియర్ బాలికల జట్టు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఏపీ రీజియన్ ఐసీఎస్ఈ, ఐఎస్సీ స్కూల్స్ అథ్లెటిక్స్ మీట్‌లో సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్, కింగ్ కోఠి జట్టు సత్తా చాటింది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన ఈ చాంపియన్‌షిప్ సీనియర్ బాలికల టీమ్ విభాగంలో ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. సీనియర్ బాలికల కేటగిరీలో సెయింట్ జోసెఫ్ జట్టు 40 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. జూనియర్ బాలికల టీమ్ విభాగంలో 63 పాయింట్లు స్కోర్ చేసిన శ్రీసాయి పబ్లిక్ స్కూల్ జట్టు ఓవరాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను దక్కించుకుంది. సీనియర్ బాలుర విభాగంలో జాన్సన్ గ్రామర్ స్కూల్ (51 పాయింట్లు), జూనియర్ బాలుర విభాగంలో శ్రీసాయి పబ్లిక్ స్కూల్ (54 పాయింట్లు) తమ విభాగాల్లో ఓవరాల్ చాంపియన్లుగా నిలిచాయి. వ్యక్తిగత విభాగాల్లో కె. హర్షిత (సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్), జి. తేజస్విని, నిఖితా రెడ్డి (శ్రీసాయి పబ్లిక్ స్కూల్), హృషి అగస్త్య (జాన్సన్ గ్రామర్ స్కూల్), సాకేత్‌రెడ్డి, విభాస్కర్ (శ్రీ సాయి పబ్లిక్ స్కూల్) తమ తమ విభాగాల్లో ఓవరాల్ చాంపియన్‌లుగా నిలిచారు.

ఇతర ఈవెంట్‌ల విజేతల వివరాలు

- 5కి.మీ రేస్ వాక్ జూనియర్ బాలురు: 1. ఆర్. సాకేత్‌రెడ్డి, 2. విజయ్ ప్రతాప్ సింగ్, 3. భువనేశ్‌రెడ్డి.
- సీనియర్ బాలురు: 1. హృషికేశ్, 2. రవి కిరణ్, 3. పృథ్వీ నాయక్.
- 3కి.మీ రేస్ వాక్ సీనియర్ బాలికలు: 1. రక్ష నంద, 2. హంపి వర్ధిని, 3. జియా.
- జూనియర్ బాలికలు: 1. వాసవి, 2. వైష్ణవి, 3. శ్రీయ రెడ్డి.
- 200మీ. పరుగు జూనియర్ బాలికలు: 1. టి. నిఖితా రెడ్డి, 2. శ్రీ వర్షిణి, 3. ఎ. కృతి.
- సీనియర్ బాలికలు: 1. కె. హర్షిత, 2. టి. ప్రణల్లిక, 3. విన్నీ మాథ్యూ.
- సీనియర్ బాలురు: 1. హృషి అగస్త్య, 2. రుత్విక్ రెడ్డి, 3. రూపేశ్.
- హైజంప్ జూనియర్ బాలికలు: 1. కె. బేబిశ్రీ, 2. మాధురి, 3. సూర్య చంద్ర ప్రభ లేఖ.
- సీనియర్ బాలికలు: 1. కసక్ విజయ్‌వర్గీ, 2. టి. ప్రణల్లిక, 3. హనియా అహ్మద్.
- జూనియర్ బాలురు: 1. కె. యశ్వంత్, 2. విష్ణు రేవంత్ రెడ్డి, 3. భీమ్ భరత్.
- సీనియర్ బాలురు: 1. ఆర్యన్, 2. హృషికేశ్, 3. రవి వేద్య.
- ట్రిపుల్ జంప్ సీనియర్ బాలురు: 1. హృషి అగస్త్య, 2. కార్తీక్ సింగ్, 3. బి. రోహిత్.
- జూనియర్ బాలురు: 1. బి. భీమ్ భరత్, 2. ఉజ్వల్ ప్రకాశ్, 3. నితిన్ కుమార్.
- సీనియ్ బాలికలు: 1. టి. ప్రణల్లిక, 2. కె. హర్షిత, 3. మూవికా రెడ్డి.
- 80మీ. హర్డిల్స్ జూనియర్ బాలికలు: 1. సూర్యచంద్ర ప్రభలేఖ, 2. కె. దివ్య, 3. పి. లీనా మార్గరేట్.
- సీనియర్ బాలికలు: 1. కసక్ విజయ్‌వర్గీ, 2. హనియా అహ్మద్, 3. మడీహున్నిసా బేగం.
- 100మీ. హర్డిల్స్ జూనియర్ బాలికలు: 1. బాలాజీ కృష్ణ, 2. ఆర్. శ్రేయాంక్‌రెడ్డి, 3. శ్రౌనక్ రెడ్డి.
- 110మీ. హర్డిల్స్ సీనియర్ బాలురు: 1. కార్తీక్‌సింగ్, 2. పి. వంశీ, 3. రుత్విక్ రెడ్డి.
- జావెలిన్ త్రో సీనియర్ బాలురు: 1. పి. వంశీ, 2. పి. రోహిత్, 3. సత్య వర్ధన్ రెడ్డి.
- జూనియర్ బాలురు: 1. సందీప్ రెడ్డి, 2. నితిన్ కుమార్, 3. రాకీ కుమార్.
- జూనియర్ బాలికలు: 1. జి. తేజస్విని, 2. నందిని, 3. అనన్య.
- సీనియర్ బాలికలు: 1. హనా రెహమాన్, 2. బి. నిహారిక, 3. శ్రీనిత్య.
- 400మీ. పరుగు సీనియర్ బాలికలు: 1. వింధ్య, 2. టి. ప్రణల్లిక, 3. అలీనా సఫీ.
- సీనియర్ బాలురు: 1. హృషి అగస్త్య, 2. రూపేశ్, 3. శ్రీనివాస్.
- జూనియర్ బాలురు: 1. విభాస్కర్ కుమార్, 2. వంశీధర్‌రెడ్డి, 3. విష్ణు రేవంత్.
- జూనియర్ బాలికలు: 1. టి. నిఖితా రెడ్డి, 2. సుమయ్యా ఫాతిమా, 3. ప్రేరణ లక్ష్మి.

24 నుంచి ఎలైట్ బాస్కెట్‌బాల్ క్యాంప్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

పంజగుట్ట: హైదరాబాద్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం (హెచ్‌డీబీఏ) ఆధ్వర్యంలో అమేజింగ్ తెలంగాణ, ఒమేగా బాస్కెట్ బాల్ క్లబ్ సంయుక్త సహకారంతో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 4 వరకు 'ఎలైట్ బాస్కెట్‌బాల్ క్యాంప్' నిర్వహించనున్నట్లు హెచ్‌డీబీఏ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించే ఈ శిబిరంలో సెర్బియా దేశానికి చెందిన ప్రముఖ బాస్కెట్‌బాల్ కోచ్ హునర్ హర్మామ్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అండర్–13, అండర్–16, అండర్–18, సీనియర్ విభాగాల్లో ఉదయం 2 గంటలు, సాయంత్రం 2 గంటలు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. బాస్కెట్‌బాల్ పట్ల ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ప్రేమ్‌కుమార్, కోచింగ్ సెంటర్ కో–ఆర్డినేటర్ ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పాల్స్ జట్లకు టైటిల్స్

ఇంటర్ స్కూల్ టీటీ టోర్నమెంట్


సెయింట్ పాల్స్ సీనియర్ బాలుర జట్టు

సాక్షి, హైదరాబాద్: ఇంటర్ స్కూల్ టేబుల్ టెన్నిస్ (టీటీ) టోర్నమెంట్‌లో సెయింట్ పాల్స్ స్కూల్ జట్లు సత్తా చాటాయి. మలక్‌పేట్‌లోని స్టాగ్ అకాడమీలో జరిగిన ఈ టోర్నీలో జూనియర్, సీనియర్ బాలుర టీమ్ విభాగాల్లో విజేతగా నిలిచి టైటిళ్లను దక్కించుకున్నాయి. బుధవారం జరిగిన జూనియర్ బాలుర టీమ్ ఈవెంట్‌లో సెయింట్ పాల్స్ హైస్కూల్ 3–1తో చిరెక్ పబ్లిక్ స్కూల్‌పై విజయం సాధించింది. సెయింట్ పాల్స్ తరపున జతిన్ 3–2తో అథర్వ్‌పై, త్రిశూల్ 3–2తో ఆయుశ్‌పై, త్రిశూల్ 3–2తో అథర్వ్‌పై గెలుపొందారు. సీనియర్ బాలుర టీమ్ ఫైనల్లోనూ సెయింట్ పాల్స్ హైస్కూల్ జట్టు 3–1తో ప్రకాశం విద్యానికేతన్ హైస్కూల్‌ను ఓడించింది. విజేత జట్టు తరపున అనూప్ 3–1తో రాజుపై, యశ్ 3–0తో నితిన్‌పై, అనూప్ 3–0తో నితిన్‌పై విజయం సాధించారు. బాలికల విభాగంలో చిరెక్ ఇంటర్నేషనల్, గీతాంజలి దేవాశ్రయ్ జట్లు విజేతలుగా నిలిచాయి. జూనియర్ బాలికల టీమ్ ఈవెంట్ ఫైనల్లో చిరెక్ పబ్లిక్ స్కూల్ (కొండాపూర్) 3–0తో సెయింట్ పాల్స్ హైస్కూల్‌పై నెగ్గింది. చిరెక్ తరపున సింగిల్స్ మ్యాచ్‌ల్లో అనన్య 3–0తో ఆశ్లేషపై, పూజ 3–2తో ప్రియాంక రాజ్‌పై గెలుపొందగా, డబుల్స్ కేటగిరీలో అనన్య–పూజ ద్వయం 3–0తో ఆశ్లేష–ప్రియాంక రాజ్ జంటపై నెగ్గింది. సీనియర్ బాలికల ఫైనల్లో గీతాంజలి దేవాశ్రయ్ 3–2తో రోజరీ కాన్వెంట్ హైస్కూల్‌ను ఓడించి చాంపియన్‌గా నిలిచింది. గీతాంజలి జట్టులో భవిత 3–1తో కీర్తనపై, 3–0తో ఇక్షితపై విజయం సాధించగా, డబుల్స్ కేటగిరీలో విధి–భవిత జంట 3–1తో ఇక్షిత–కీర్తన జోడీపై నెగ్గింది.

క్వార్టర్స్‌లో ఫ్యూచర్ కిడ్స్ జట్లు

ఇంటర్ స్కూల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్


సాక్షి, హైదరాబాద్: దేవసియా స్మారక ఇంటర్ స్కూల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో ఫ్యూచర్ కిడ్స్ జట్లు నిలకడగా రాణిస్తున్నాయి. సెయింట్ ప్యాట్రిక్స్ స్కూల్ వేదికగా జరుగుతోన్న ఈ టోర్నీలో ఫ్యూచర్ కిడ్స్ బాలబాలికల జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాయి. బుధవారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో ఫ్యూచర్ కిడ్స్ బాలుర జట్టు 22–12తో భారతీయ విద్యాభవన్‌పై గెలుపొందగా, బాలికల జట్టు 16– 10తో సెయింట్ ఆంథోని హైస్కూల్ 'ఎ' జట్టును ఓడించింది. ఫ్యూచర్ కిడ్స్ బాలుర జట్టులో ఆద్యన్, ప్రణవ్ చెరో 6 పాయింట్లతో ఆకట్టుకోగా, బాలికల జట్టులో శ్రీయ, మేథ చెరో 4 పాయింట్లతో రాణించారు. ఇతర బాలుర మ్యాచ్‌ల్లో గీతాంజలి దేవాశ్రయ్ 23–22తో పల్లవి మోడల్ స్కూల్‌పై, జాన్సన్ గ్రామర్ స్కూల్ 24–14తో సెయింట్ జోసెఫ్ హబ్సిగూడపై, ఆల్ సెయింట్స్ 35–22తో పల్లవి మోడల్ స్కూల్‌పై, జాన్సన్ గ్రామర్ స్కూల్ 35–22తో ఆర్మీ పబ్లిక్ స్కూల్‌పై విజయం సాధించాయి.


ఇటీవల జరిగిన జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి చెందిన వై. రాఘవేంద్ర గౌడ్ రెండు పతకాలు సాధించాడు. కేరళలోని అలెప్పీలో జరిగిన ఈ టోర్నీలో రాఘవేంద్ర రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా బుధవారం శాట్స్ చైర్మన్ ఎ. వెంకటేశ్వర్ రెడ్డి ఆయన కార్యాలయంలో రాఘవేంద్రను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: దీర్ఘకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ
వసంతోత్సవం	– 150 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	– 200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

32.0°/22.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

సమాచారం

కంప్యూటర్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ

సాక్షి, సిటీబ్యూరో: ఐఆఈటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆ సంస్థ కో ఆర్డినేటర్ అబుద్ బుధవారం తెలిపారు. కంప్యూటర్, డీటీపీ, మల్టీమీడియా, పీపీటీ, నర్సరీ టీచర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ఇంటర్ పాసై 18 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు ఉన్న నిరుద్యోగులు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ప్రత్యేక రిజర్వేషన్ ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు మలక్‌పేటగంజ్ వద్ద గల ఐఆఈటీలో సెప్టెంబర్ 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 9346469310ను సంప్రదించాలి.

నేడు ఆర్టీఓ జీపీఎన్ ఉద్యోగ విరమణ



జీపీఎన్ ప్రసాద్

సాక్షి, సిటీబ్యూరో: ఆర్టీఏ ఖైరతాబాద్ ప్రాంతీయ రవాణా అధికారి జీపీఎన్ ప్రసాద్ గురువారం ఉద్యోగ విరమణ చేయనున్నారు. వివిధ హోదాల్లో 34 ఏళ్ల పాటు విధులు నిర్వహించిన ఆయన పౌరసేవల్లో పారదర్శకతకు పెద్ద పీట వేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఖైరతాబాద్ కేంద్రంగా ఆర్టీఏలో చోటుచేసుకున్న అనేక కీలక పరిణామాల్లో జీపీఎన్ ప్రసాద్ ఇతోధికంగా సేవలందించారు. ముఖ్యంగా వాహనాలకు ప్రత్యే క నెంబర్ల వేలం ద్వారా రవాణాశాఖకు గణనీయంగా ఆదాయాన్ని ఆర్జించి పెట్టారు. అలాగే లెర్నింగ్, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్‌లు, తదితర పౌరసేవల్లో మధ్యవర్తుల ప్రమేయాన్ని కట్టడి చేయడమే కాకుండా ఆన్‌లైన్ సేవలను పూర్తిస్థాయిలో అమల్లోకి తెచ్చారు. సుమారు 54 రకాల పౌరసేవలను ఆన్‌లైన్ ద్వారా వినియోగదారులకు అందుబాటులోకి తేవడంలో ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం రాష్ట్రంలోనే ఆదర్శప్రాయంగా నిలిచింది. నగదురహిత సేవలను అందుబాటులోకి తేవడంలోనూ ఖైరతాబాద్‌ను మొదటి స్థానంలో నిలిపారు.

రైల్వే కాంట్రాక్టర్ల రిలే దీక్ష



హైదరాబాద్ భవన్ వద్ద రిలే దీక్ష చేపట్టిన రైల్వే కాంట్రాక్టర్లు

అడ్డగుట్ట: తమ డిమాండ్లను ఆమోదించాలని కోరుతూ పది రోజు క్రితం ఆందోళన బాటపట్టిన రైల్వే కాంట్రాక్టర్లు రెండు రోజులుగా రిలే దీక్షకు దిగారు. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్ భవన్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అఫ్సర్ రియాజ్, కార్యదర్శి సురేందర్‌రావు మాట్లాడారు. జూలై 1వ తేదీకి ముందు చేపట్టిన రైల్వే పనుల టెండర్లకు జీఎస్‌టీ వర్తింప వద్దని, ఆ తర్వాత మంజూరైన టెండర్లకు జీఎస్‌టీని ఎండ్ యూజర్ భరించాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షలో రైల్వే కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు రాధాకృష్ణ, పీవీజీఎన్ రెడ్డి, డి.శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, రత్నాకర్, కృష్ణారావు, ఎల్ఎన్ రెడ్డి, చిట్టి వీరయ్య, చరన్‌సురేష్, ఆంజనేయులు, ఆశ్రమం, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న 'సూపర్ ఉమెన్ ఇండియా' సదస్సు



బ్రౌచర్‌ను ఆవిష్కరిస్తున్న గీతాంజలి తదితరులు

బంజారాహిల్స్: వచ్చే నెల 16న కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'సూపర్ ఉమెన్ ఇండియా' పేరిట సదస్సు నిర్వహించనున్నట్లు సూపర్ ఇండియా సంస్థ చైర్‌పర్సన్ డాక్టర్ గీతాంజలి తెలిపారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, వాటికి పరిష్కార మార్గాల అన్వేషణ, మహిళా సాధికారత, మహిళలకు స్వయం ఉపాధి ఈ సమావేశ ప్రధాన లక్ష్యమన్నారు. బుధవారం జూబ్లీహిల్స్‌లో పలువురు ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలతో కలిసి సదస్సు బ్రోచర్‌ను ఆమె ఆవిష్కరించారు. సదస్సులో పాల్గొన్న మహిళల్లో అర్హులైన వారికి ఏదైనా వ్యాపారం చేసుకొనేందుకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇప్పిస్తామన్నారు. ఆసక్తిగల వారంతా ఉచితంగా సదస్సులో పాల్గొనవచ్చన్నారు.

ఖాతిబుర్ రబ్‌కు డాక్టరేట్



రాయదుర్గం: మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దు విశ్వ విద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థి ఖాతిబుర్ రబ్‌కు వర్సిటీ పీహెచ్‌డీ ప్రకటించింది. 'ఫైనాన్షియల్ పర్ఫార్మెన్స్ అనాలసిస్ ఆఫ్ సెలెక్ట్ కంపెనీస్ విత్ రెఫరెన్స్ టూ స్టీల్ ఇండస్ట్రీ ఇన్ ఇండియా' అనే అంశం పై పరిశోధనాత్మకత థీసిస్‌ను సమర్పించిన రబ్‌కు పీహెచ్‌డీ పట్టా ఇంచేందుకు ఎంపిక చేసింది. ఆయన మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రొ.బదీయుద్దీన్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు.

జీప్ కంపాస్‌కు విశేష స్పందన



సాక్షి, సిటీబ్యూరో: ఫ్రైడ్ ఎఫ్‌సీఏ, ఫియట్ క్రిస్లర్ ఆటో మొబైల్స్ ఇండియా ఆథరైజ్డ్ డీలర్ ఆధ్వర్యంలో బుధవారం 100వ, 101వ జీప్‌కంపాస్‌లను ఈ ప్రదీప్‌కుమార్, డి.దేవేందర్‌రావు అనే వినియోగదారులకు అందజేసింది. ఈ సందర్భంగా ఫ్రైడ్ సంస్థ ఎండీ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ...జీప్ కంపాస్ వాహనానికి నగరంలో వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. నగరంలో ఇప్పటికే 400 బుకింగ్‌లు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, ఎఫ్‌సీఏ ఇండియా మేనేజర్ అన్వేష్, ఫ్రైడ్ గ్రూప్ సీఈఓ రాకేష్ పాల్గొన్నారు.

ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలి



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

రాయదుర్గం: నేటి యువత ఇతరులకు ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని కార్వీ గ్రూప్ ఫండమెంటల్ రీసెర్చ్ హెడ్ టి.జగన్నాథమ్ అన్నారు. గోపన్‌పల్లిలోని సెయింట్ జేవియర్స్ పీజీ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథమ్ మాట్లాడుతూ.. వినూత్న ఆలోచనా విధానంతో వ్యాపార రంగంలోకి అడుగుపెడితే నలుగురికి ఉపాధి కల్పించే అవకాశం వస్తుందన్నారు. ఆర్థికంగా ప్రతి వ్యక్తి ఎదిగితేనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఎస్ఏపీ ప్రొఫెషనల్ సజ్జా యుగంధర్‌బాబు మాట్లాడుతూ... పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కళాశాల ప్రి న్సిపాల్ ఎస్. చంద్రమౌళి, అధ్యాపకురాలు డి. వాణి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

'చెరుకు' ఉద్యమ స్ఫూర్తిని పాఠ్యాంశాల్లో చేర్చాలి: టీఎస్‌యూ



ఉస్మానియా యూనివర్సిటీ: డాక్టర్ చెరుకు సుధాకర్ లాంటి నిజాయితీ గల ఉద్యమకారుడి గురించి భావితరాలకు తెలిసేందుకు ఆయన జీవిత, ఉద్యమ చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ (టీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమాదిగ పేర్కొన్నారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలను విద్యార్థులు కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థి నేతల కృష్ణమాదిగ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన చెరుకు సుధాకర్ పీడీ యాక్ట్ కేసులో జైలు జీవితం గడిపారన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత ఎలాంటి పదవి ఆశించకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు సామాజిక న్యాయం, రాజ్యాధికారం కోసం ఇంటి పార్టీని స్థాపించి నేటికీ పోరాడుతున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో భాస్కర్‌గౌడ్, ప్రవీన్, నరేష్, సాయి, సత్యనారాయణ, హరికృష్ణ, ప్రవీణ్, వెంకటేష్ పాల్గొన్నారు.



సిల్క్.. లుక్

వర్ధమాన తారలు చీరకట్టులో మెరిసిపోయారు. కంటోన్మెంట్‌లోని ఇంపీరియల్ గార్డెన్స్‌లో హస్తశిల్పి ఆర్టిసాన్ అండ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సిల్క్ ఇండియా ఎక్స్‌పో'ను సినీతారలు హర్షితా చౌదరి, స్వాతి, సోషలైట్ ఆకాంక్ష బుధవారం ప్రారంభించారు. చీరకట్టు మగువల అందాన్ని మరింత ఇనుమడింప జేస్తుందని హర్షిత అన్నారు. సెప్టెంబర్ 4 వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. - కంటోన్మెంట్



మెట్రో పిల్లర్లపై తెలంగాణ కళాకృతులు

కళాకారులకు హెచ్‌ఎంఆర్ ఆహ్వానం



సాక్షి, సిటీబ్యూరో: నగరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు ప్రాజెక్టు పిల్లర్లపై తెలంగాణ కళాకృతులు ఏర్పాటు చేయనున్నట్లు హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. కళాకృతులు తీర్చిదిద్దేందుకు ఔత్సాహిక(ప్రముఖ, వర్ధమాన) కళాకారులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. మెట్రో నిర్మాణాలు, పరిసరాల సుందరీకరణలో భాగంగా ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మెట్రో స్తంభాల్లో రెండు వైపులను వాణిజ్య ప్రకటనలకు, ఇక ట్రాఫిక్‌కు సమాంతరంగా ఉండే మరో రెండు వైపులను కళాకృతులు, వర్టికల్ గార్డెన్లు ఏర్పాటు చేసేందుకు వినియోగిస్తామని వెల్లడించారు. మొత్తం ప్రాజెక్టులో భాగంగా మూడు కారిడార్లలో 72 కి.మీ మార్గంలో 2,800 పిల్లర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇందులో ప్రతి ఐదో మెట్రో స్తంభాన్ని వర్టికల్ గార్డెనింగ్‌కు ఉపయోగిస్తామన్నారు. మిగిలిన నాలుగు స్తంభాలపై తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, చరిత్ర, స్మారకచిహ్నాలు, శిలాకృతులు, ప్రకృతి దృశ్యాలు, వన్యప్రాణులు, సాంకేతిక, ఆధునిక, సమకాలీన అంశాలపై కళాకారులు రూపొందించిన కళాకృతులు ఏర్పాటు చేస్తామన్నారు. వీటిని సిమెంట్, మొజాయిక్, సిరామిక్, రాయి, టెర్రకోట, ఫైబర్ గ్లాస్ మెటీరియల్‌తో నెలకొల్పుతామన్నారు. కళాకృతుల రూపకల్పనకు సంబంధించి వివరాలను హెచ్‌ఎంఆర్‌ఎల్ వెబ్‌సైట్ **(www.hmrl.telangana.gov.in)** లో తెలుసుకోవచ్చన్నారు. ఎంపిక చేసిన కళాకృతులు, కళాకారుల నైపుణ్యానికి అనుగుణంగా సరైన పారితోషికం చెల్లిస్తామన్నారు. మరిన్ని వివరాలకు బీఎన్ రాజేశ్వర్ (జనరల్ మేనేజర్)ను 8008456866 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.



• బాలె.. అదిరె

ప్రముఖ అమెరికన్ బాలె డ్యాన్సర్ టేలర్ గోర్డాన్ ప్రదర్శించిన నాట్యం ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసింది. స్టెప్స్ డ్యాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో 'న్యూయార్క్ సిటీ ఇన్ హైదరాబాద్' పేరుతో బుధవారం రవీంద్రభారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహూతులను అలరించింది. 45 నిమిషాల పాటు సాగిన ఈ క్లాసికల్ డ్యాన్స్ అందర్నీ కట్టిపడేసింది. స్టూడియో డైరెక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ మాధురి, అనూహ్య, ఛోయిలా, రోహిత్ తదితరులు పాల్గొన్నారు. - సాక్షి, సిటీబ్యూరో

స్వల్ప సవరణ

- పెంచిన ట్యాంకర్ ధరల్లో మార్పు
- ప్రజాందోళన, మంత్రి కేటీఆర్ ఆదేశంతో వెనక్కి తగ్గిన జలమండలి

సాక్షి, సిటీబ్యూరో: నీటి ట్యాంకర్ ధరలు పెంచిన జలమండలి ప్రజాందోళనల నేపథ్యంలో కాస్త వెనక్కి తగ్గింది. ధరలను స్వల్పంగా తగ్గిస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ధరలు తగ్గించాలని మున్సిపల్ మంత్రి కేటీఆర్ కూడా ఆదేశించడంతో ధరల తగ్గింపు అనివార్యమైంది. గృహావసరాలకు వినియోగించే నీటికి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి రూ.100 నుంచి రూ.150 వరకు తగ్గించారు. ఈ ధరలు సెప్టెంబర్ ఒకటి నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించింది. ధరల తగ్గింపుతో ఏర్పడిన లోటును జలమండలి భరిస్తుందని బోర్డు వర్గాలు తెలిపాయి. ధరలు సవరించడంతో సామాన్యుడిపై ఎలాంటి భారం పడదని పేర్కొన్నాయి. వందల కిలోమీటర్ల దూరం నుంచి గ్రేటర్‌కు తరలిస్తున్న కృష్ణా, గోదావరి జలాల శుద్ధికి ప్రతి వేయి లీటర్లకు బోర్డు రూ.55 ఖర్చు చేస్తుండగా, వినియోగదారుడికి రూ.10కే సరఫరా చేస్తున్నట్లు తెలిపాయి.

సవరించిన ధరలు..

కేటగిరీ	సామర్థ్యం	పాత ధర	పెంచిన రేటు	సవరణ రేటు
గృహావసరం	5వేల లీ.	రూ.400	రూ.600	రూ.500
గృహావసరం	10వేల లీ.	రూ.800	రూ.1,150	రూ.1,000
వాణిజ్యం	10వేల లీ.	రూ.1,400	రూ.1,750	రూ.1,700
వాణిజ్యం	20వేల లీ.	రూ.2,800	రూ.3,500	రూ.3,400



సాక్షి కూకట్‌పల్లి
హైదరాబాద్
గురువారం | ఆగస్టు | 31 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

కూకట్‌పల్లి: 97053 48167; బాలానగర్: 92905 93520
మూసాపేట: 90100 14344; కేపీహెచ్‌బీ కాలనీ: 97058 57777
మలేసియా టౌన్‌షిప్: 90101 13337; ఆల్విన్‌కాలనీ: 90102 02317
మోతీనగర్: 99083 62320; భాగ్యనగర్ కాలనీ: 90100 13692
జగద్గిరిగుట్ట 95055 07588; ఓల్డ్ బోయిన్‌పల్లి 9705347205

న్యూస్ బాక్స్

నిరుద్యోగులకు శిక్షణ, ఉపాధి అవకాశాలు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్–20, చందానగర్ సర్కిల్ –21 పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు డీసీలు వి.మమత, టి.వెంకన్నలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 1వ తేదీన ఎంపిక ప్రక్రియ ఉంటుందని, జీహెచ్‌ఎంసీ పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 18 నుంచి 30 ఏళ్ల వరకు ఉన్న నిరుద్యోగులకు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. 8వ తరగతి, ఇంటర్, డిగ్రీ వరకు చదివిన వారు అర్హులన్నారు. ప్రొడక్షన్ మెషీన్ ఆపరేటర్, సోలార్ పానెల్ ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్, నర్సింగ్ హెడ్, ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్‌ల పోస్టులకు శిక్షణ ఇస్తామమని తెలిపారు. అభ్యర్థులు క్వాలిఫికేషన్ సర్టిఫికెట్స్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్స్ జిరాక్స్‌లతో చందానగర్‌లోని బీఆర్ అంబేడ్కర్ కల్యాణ మండపంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 81217 91872లో సంప్రదించాలని సూచించారు.

దశల వారీగా సీసీరోడ్లుగా మారుస్తాం..



అంతర్గత రోడ్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సాయిబాబా

రాయదుర్గం: అంతర్గత రోడ్లను దశల వారీగా సీసీరోడ్లుగా మారుస్తామని గచ్చిబౌలి కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. డివిజన్ పరిధిలో ఎన్టీఆర్‌కాలనీలో అంతర్గత రోడ్లను ఆయన బుధవారం పరిశీలించారు. డివిజన్ పరిధిలో అన్ని కాలనీలు, బస్తీలలో సీసీ రోడ్లు వేసే వాటిని గుర్తించామని, దశల వారీగా సీసీరోడ్లుగా మారుస్తామన్నారు. ఎన్టీఆర్‌కాలనీలో ఇప్పటికే రెండు చోట్ల సీసీరోడ్లు వేశామని, త్వరలో మరిన్నింటిని వేస్తామమని చెప్పారు. ఆయన వెంట వార్డు కమిటీ సభ్యులు రాజునాయక్, రాగం జంగయ్యయాదవ్, టీఆర్‌ఎస్ నాయకులు వినోద్, జగదీష్, శ్రీనివాస్, అద్దంకి జయవంత్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయండి

మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్

ఆల్విన్‌కాలనీ: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ చెప్పారు. పీజేఆర్ ఫంక్షన్‌హాల్‌లో గణేష్ నిమజ్జన సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీని పునరజ్జీవనం చేసే దిశగా అన్ని డివిజన్‌లో కార్యకర్తలతో ముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేయాలని భిక్షపతి యాదవ్ సూచించారు. బస్తీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లటమే కాకుండా స్థానిక ప్రజా ప్రతినిధుల తీరును ఎండగడుతూ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని చెప్పారు. అనంతరం వివేకానంద నగర్ డివిజన్ జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్ పీజేఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు చిరుమర్తి రాజు వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో నాయకులు లింగం, ఎర్ర లక్ష్మయ్య, బాసిపాక యాదగిరి, వెంకటేష్, శ్రీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలు



ఐటీ స్టార్టప్ కంపెనీల వ్యవస్థాపకుడు, టీఆర్‌ఎస్ ఐటీ సెల్ ప్రతినిధి ఎల్.శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డిని స్వయంగా కలిసి మొక్కను కానుకగా ఇచ్చి అభినందనలు తెలిపారు.
–భాగ్యనగర్‌కాలనీ

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన



కూకట్‌పల్లి: వినాయక నిమజ్జన ఉత్సవాల సందర్భంగా కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు ఇన్‌చార్జిగా నియమితులైన ఆర్.చలపతిరావు బుధవారం నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలో ట్రాఫిక్ సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బయో టాయ్‌లెట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట భాగ్యనగర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ శర్మ, కోకన్వీనర్ భిక్షపతి ఉన్నారు.



జేఎన్‌టీయూహెచ్ బోధనేతర సిబ్బంది సంఘం ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ బోధనేతర సిబ్బంది సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా డి.శివశంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్.రవికుమార్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా కె.సంతోష్, సహాయ కార్యదర్శిగా బి.వసంతకుమార్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా శ్రీలక్ష్మీ, కోశాధికారిగా భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రతినిధులు వీసీ వేణుగోపాల్ రెడ్డిని కలిశారు.



వీసీ వేణుగోపాల్‌రెడ్డిని కలిసిన బోధనేతర సిబ్బంది



ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలని ఆందోళన

కేపీహెచ్‌బీకాలనీ: విద్యార్థినిలను అసభ్య పదజాలంతో దూషించిన ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలు బుధవారం జేఎన్‌టీయూహెచ్‌లో ధర్నా నిర్వహించారు. స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రొఫెసర్ శాంతిశ్రీ విద్యార్థినిలను అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఎస్ఐటీ భవనంలో బైఠాయించి ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



ధర్నా చేస్తున్న విద్యార్థినులు





Complete Community



పార్వతీ తనయుడి సేవలో నగరవాసులు తరిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తిభావంతో గడుపుతున్నారు. ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణమే.. ఏ గల్లీలో వెతికినా ఆనంద సందోహమే..! ఆ చిత్రాల్నే పలువురు 'సాక్షి' డివిజన్ వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.


మూసాపేటలో.. గణనాథునితో చిన్నారి శ్రీవర్ష (మూసాపేట డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)


హైదర్‌నగర్ డివిజన్ శుభోదయా కాలనీలో.. (సుధాకర్ రెడ్డి, హైదర్‌నగర్ వాట్సప్ గ్రూపు)


శివాకల్పరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. (ఉదయ్, బాలాజీనగర్ వాట్సప్ గ్రూపు)


ఫతేనగర్‌లో బాలవినాయకుడిని పూజిస్తున్న చిన్నారులు (శశి, ఫతేనగర్ డివిజన్ వాట్సప్ గ్రూపు)


274
హరిక, వివేకనంద్ నగర్ కాలనీ, కూకట్‌పల్లి


276
వరలక్ష్మి, రామాలయం రోడ్డు, కూకట్‌పల్లి


275
వినయ్‌కుమార్, మూసాపేట్


277
లక్ష్మి సాహితి, శేషాద్రి నగర్, కూకట్‌పల్లి


278
రవీందర్ రెడ్డి, కేపీహెచ్‌బీ


279
భాను ప్రకాశ్ రెడ్డి, వివేకానంద్‌నగర్


ఫతేనగర్‌లోని 'సాక్షి' ప్రింటింగ్ ప్రెస్ ఆధ్వర్యంలో గణనాథుని ఊరేగింపులో పాల్గొన్న ఉద్యోగస్తులు (ఫతేనగర్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)


హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ హిల్స్ యూత్ ఆధ్వర్యంలో.. (కూకట్‌పల్లి డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)


బాలానగర్‌లోని శోభనా కాలనీలో.. (సాయి, బాలానగర్ డివిజన్ వాట్సప్ గ్రూపు)


బాలజీనగర్‌లో పూజలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి


మూసాపేట జనతానగర్‌లో పూజలు చేస్తున్న కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్


కూకట్‌పల్లి డివిజన్ ప్రశాంతినగర్ కాలనీలో.. పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సంజీవరావు


యాదిరెడ్డి కాలనీలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్


భాగ్యనగర్‌కాలనీలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద అన్నదానం కార్యక్రమం (గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, హైదర్‌నగర్ డివిజన్ వాట్సప్ గ్రూపు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.

వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.

హైదరాబాద్ | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

నిమజ్జనాలు షురూ

- అందుబాటులోకి వచ్చిన క్రేన్లు
- ఇప్పటికే 3 వేల విగ్రహాలకు పైగా నిమజ్జనాలు
- పగడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు

రాయదుర్గం/మియాపూర్: నియోజకవర్గ వ్యాప్తంగా లంబోదరుడి నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. బుధవారం నాటికే దాదాపు మూడు వేలకు పైగా గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేశారు. ఈ ఏడాది పెరిగిన విగ్రహాల సంఖ్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. జీహెచ్ఎంసీ, నీటిపారుదల విభాగం, విద్యుత్, పోలీసు, రోడ్లు భవనాల శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి, జోనల్ కమిషనర్ హరిచందన, సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యా, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, డీసీలు మమత, వెంకన్న, ఇతర అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.

8 చెరువులు.. 3 కోనేర్ల వద్ద ఏర్పాటు

గణేష నిమజ్జనానికి జంటసర్కిళ్ల పరిధిలో నిమజ్జనానికి ఎనిమిది చెరువులు, మూడు కోనేర్ల సిద్ధం చేశారు. ప్రధానంగా దుర్గం చెరువు, మల్కం చెరువు, భగీరథ చెరువు, నల్లగండ్ల చెరువు, గోపి చెరువు, గంగారం చెరువు, కాయిదమ్మకుంట, గుర్నాథమ్ చెరువు వద్ద ఏర్పాట్లు పూర్తయ్యాయి. అదేవిధంగా మల్కం చెరువు, నల్లగండ్ల చెరువు, గంగారం చెరువుల వద్ద వినాయక నిమజ్జన కోనేర్లను ఏర్పాట్లు చేశారు. దుర్గంచెరువు వద్ద రెండు క్రేన్లు గణేషుల నిమజ్జనం కోసం, ఒక హిటాచీని విగ్రహలను తొలగించేందుకు అందుబాటులో ఉంచారు. కాగా ఆయా చెరువులు, కోనేర్ల వద్ద వినాయక ప్రతిమల నిమజ్జనం అనంతరం వాటిని, ఇతర పూజా సామాగ్రిని వెంటనే తొలగించేందుకు శానిటరీ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. తొమ్మిదో రోజు, పదకొండో రోజు గణేషుల ప్రతిమలను నిమజ్జనం చేస్తుండడంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు.


కాయిదమ్మకుంట గణేష్ నిమజ్జనాలు


నిమజ్జనానికి సిద్ధమైన కోనేరు


దుర్గం చెరువు వద్ద ఏర్పాటు చేసిన క్రేన్

ఎల్ఈడీ బల్బులు ప్రారంభం



భాగ్యనగర్ కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలో సాయి ప్రశాంత్‌నగర్, కృష్ణవేణి నగర్, శ్రీరాం నగర్ కాలనీల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ విద్యుత్ దీపాలను కార్పొరేటర్ జానకి రామరాజు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ విజయ, భాస్కర్ గౌడ్, చందూనాయక్, సత్యనారాయణ, నర్సింహా, రాజశేఖర్, లక్ష్మీ, జ్యోతిర్మయి, శ్రీనాథ్, పి.వి.రావ్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ వేడుక



ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనీలోని సొసైటీ భవన్‌లో బుధవారం టెలీకం టెక్నిషియన్ సిహెచ్.సుబ్బిరెడ్డి పదవీ విరమణ వేడుక జరిగింది. డీజీఎం దుర్గామల్లేశ్వరరావు, రాజేంద్రప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయనను పట్టు వస్త్రాలతో సన్మానించారు. సనగరంలోని టెలికంకు సంబంధించిన వివిధ డిపార్టుమెంట్ల నుంచి పెద్ద సంఖ్యలో సిబ్బంది పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

శేరిలింగంపల్లి: భారతీనగర్ డివిజన్ పరిధిలోని భెల్ ఎంఐజీ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ వి.సింధుఆదర్శ్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శానిటేషన్‌పై సమీక్షించి, సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, డీఈ సంగప్ప, కాలనీ రెడ్డి, వార్డు కమిటీ సభ్యులు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్ పాల్గొన్నారు.


అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న సింధు ఆదర్శ్‌రెడ్డి

విద్యార్థులకు వ్యాక్సినేషన్

గచ్చిబౌలి: కొండాపూర్‌లోని ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు తట్టు, రూబెల్లా టీకాను బుధవారం వేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టీకా కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తోందని ప్రధానోపాధ్యాయుడు బాల్‌రాజ్‌గౌడ్ తెలిపారు. 500 మంది విద్యార్థులకు టీకా ఇప్పించామని చెప్పారు.

శ్రీరామ హై స్కూల్‌లో..

కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీ ఏ బ్లాక్‌లోని శ్రీరామ హై స్కూల్‌లో తట్టు, రూబెల్లా ప్రత్యేక టీకాను విద్యార్థులకు వేశారు. వార్డు కమిటీ సభ్యుడు చాంద్‌పాషా మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన చిన్నారులంతా తప్పకుండా టీకా వేయించుకోవాలని సూచించారు. 750 మంది విద్యార్థులకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేంకటేశ్వర్లు, అంగన్‌వాడీలు భాగ్య, స్వప్న, కమిటీ సభ్యులు డాక్టర్ మల్లేశం, మీరావళి తదితరులు పాల్గొన్నారు.

గౌతమీనగర్ గణేష్ లడ్డూ రూ.3.05 లక్షలు

శేరిలింగంపల్లి/రాయదుర్గం: చందానగర్ గౌతమీనగర్ పార్కులో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను రూ.3.05 లక్షలకు వేలం పాటలో స్థానికురాలు జి.ధనలక్ష్మి దక్కించుకున్నారు. లడ్డూను వరుసగా 8వ సారి ధనలక్ష్మి దక్కించుకున్నట్లు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సురేందర్ తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూ వేలం పాటలో రూ.75 వేలు ధర పలికింది. బుధవారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ఎస్కీ హౌస్‌కీపింగ్ కాంట్రాక్టర్ గంగుల మల్లారెడ్డి దక్కించుకున్నారు.

కార్మికులకు రిక్షాల పంపిణీ

బాలానగర్ : డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీ నగర్, శ్రీశ్రీ నగర్, ఇందిరానగర్, బాలానగర్, ఫిరోజ్‌గూడ, దిల్‌ఖుష్ నగర్ తదితర బస్తీలలో చెత్త సేకరణకు పారిశుధ్య కార్మికులకు చెత్త తరలించే రిక్షాలను కార్పొరేటర్ నండూరి నరేంద్రాచార్య పంపిణీ చేశారు. బస్తీలు, కాలనీలు తిరిగి క్రమబద్ధంగా చెత్తను సేకరించాలని ఆయన సూచించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కూతాడి రవికుమార్, కె.నాగరాజు గౌడ్, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీషియన్ ఆత్మహత్య

కేపీహెచ్‌బీకాలనీ: ఆర్థిక ఇబ్బందులు తాలలేక ఓ బ్యూటీషియన్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. నిజాంపేట గ్రామంలోని బండారి లే ఆవుట్ ఫ్లాట్ నంబర్ 445లో రాంరెడ్డి భార్య స్రవంతి నివాసం ఉంటున్నారు. ఉపాధి రీత్యా కేపీహెచ్‌బీకాలనీలో బ్యూటీషియన్‌గా పని చేస్తుంది. ఆర్థిక ఇబ్బందులు తట్టుకొలేక బుధవారం తన షాపులో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నాలలో కొట్టుకొచ్చిన మృతదేహం


గుర్తుతెలియని మృతదేహం

భాగ్యనగర్‌కాలనీ: గుర్తు తెలియని మృతదేహం నాలలో కొట్టుకొచ్చిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ గోపి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహన్ని బయటకు తీయించారు. మృతుడికి 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు. మృతుడి వద్ద సెల్‌ఫోన్ సిమ్ కార్డు ఆధారంగా మృతుడి వివరాలు సేకరిస్తామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహన్ని పోస్టుమర్టం కోసం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు.

కూలీ డబ్బులు చెల్లించాలని కార్మికుల ధర్నా

శేరిలింగంపల్లి: కూలీ డబ్బులు చెల్లించాలంటూ శేరిలింగంపల్లిలోని ఓ నిర్మాణ సంస్థ ముందు కార్మికులు బుధవారం ధర్నా చేశారు. శేరిలింగంపల్లి గుల్‌మొహర్‌పార్కు సమీపంలోని నిర్మాణ (లిజెండ్) సంస్థ ముందు 30 మంది కూలీలు గేట్ ముందు బైఠాయించారు. రాయి కొట్టే పనులు చేశామని, ఆరు నెలలుగా రేపు మాపు అంటూ ఇంత వరకు డబ్బు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్ కేడీయా మాట్లాడుతూ కూలీ డబ్బులు కాంట్రాక్టర్ చెల్లిస్తారన్నారు.

సాక్షి
మల్కాజిగిరి
హైదరాబాద్
గురువారం । ఆగస్టు । 31 । 2017



తైబజార్
మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్‌మెట్ జేజేనగర్, పీవీఎన్ కాలనీలలో గురువారం తైబజార్ (వారాంతపు సంత)లు జరుగుతాయి. ఆయా తైబజార్‌లలో తాజా కూరగాయలు, సరుకులు సరసమైన ధరలకు లభిస్తాయి.

వైద్యసేవలు.. అల్వాల్, మల్కాజిగిరి, జవహర్‌నగర్, మౌలాలి ప్రభుత్వ ఆస్పత్రులలో గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, దంత పరీక్షలు నిర్వహిస్తారు. గర్భనిరోధానికి సూచనలు ఇస్తారు.

సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

అల్వాల్: 95539 55674, మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674, మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713

కొనసాగుతున్న నిమజ్జనం

మల్కాజిగిరి: సఫిల్‌గూడ నిమజ్జన ఘాట్ వద్ద వినాయకుల నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగుతున్నది. నాలుగు రోజులుగా సుమారు 623 విగ్రహాలను నిమజ్జనం చేశారు. సర్కిల్ డీసీ వేణుగోపాల్, నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ జగదీష్ చందర్ స్వయంగా నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నిమజ్జన ఘాట్‌కు సమీపంలోనే ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ట్రాఫిక్ నియంత్రణను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య పర్యవేక్షిస్తున్నారు. జలమండలి అధికారులు నిమజ్జన ఘాట్ వద్దకు వచ్చే భక్తుల కోసం మంచినీటి ప్యాకెట్లను సరఫరా చేస్తున్నారు. ఘాట్‌వద్ద ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తెలియజేయడానికి అన్ని విభాగాల అధికారులకు సంబంధించిన వివరాలు, ఫోన్ నెంబర్లతో ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. నిమజ్జన ఘాట్ వద్ద ప్రతి రోజూ అంతకు ముందు రోజు నిమజ్జనమైన విగ్రహాలను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు.





తోపుడు బండి.. ఆటో మీద నిమజ్జనానికి...



నిమజ్జమైన విగ్రహాలను తరలిస్తున్న దృశ్యం

సికింద్రాబాద్-నిజామాబాద్ రైలు మర్గాన్ని అభివృద్ధి చేయండి
గౌతంనగర్: సికింద్రాబాద్–నిజామాబాద్ రైలు మర్గాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని మల్కాజిగిరికి చెందిన జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యులు నూర్, డీఆర్‌యూసీసీ సభ్యులు వెంకట్ నర్స్ గౌడ్ కోరారు. ఈ మేరకు నిజామాబాద్ ఎంపీ కవితకు బుధవారం వినతి పత్రం సమర్పించారు. నవంబర్‌లో ప్రారంభమవుతున్న నిజామాబాద్–తిరుపతి–రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌తో పాటు అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను మల్కాజిగిరి స్టేషన్‌లో ఆపేందుకు, నిజామాబాద్–మేడ్చల్ మార్గన్ని డబ్లింగ్, నాందేడ్–మేడ్చల్ రైల్‌ను మల్కాజిగిరి వరకు పొడిగించేలా రైల్వే మంత్రిత్వ శాఖపై ఒత్తిడి తేవాలని వినతి పత్రంలో పేర్కొన్నామని నూర్ తెలిపారు.

సన్మానం


అల్వాల్: బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభను కనబర్చి రెండు పతకాలు సాధించిన అల్వాల్‌కు చెందిన రామకృష్ణను బుధవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ నెల 20 నుంచి 26 వరకు సియోల్‌లో నిర్వహించిన ఆసియా బాడీ బిల్డింగ్ పోటీల్లో రజత పతకంతో పాటు 70 కేజీల విభాగంలో వెండి పతకం సాధించి త్వరలో జరుగనున్న ఆసియా చాంపియన్ షిప్ పోటీలకు రామకృష్ణ ఎంపికయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, టీఎస్ బీబీఎఫ్ చైర్మన్ చింతల శ్రీనివాస్‌రెడ్డి, జార్జి ఫ్రాన్సిస్, బి.సురేందర్‌రెడ్డి, పి.కె.నరేందర్‌కుమార్, శంషేర్‌సింగ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

ఆకట్టుకుంటున్న సిల్క్ అండ్ కాటన్ ఎగ్జిబిషన్



ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సిల్క్ అండ్ కాటన్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ సందర్శకులతో కిటకిటలాడుతుంది. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు అక్బర్ మాట్లాడుతూ..ఎగ్జిబిషన్‌లో ఉప్పాడ, చందేరి సిల్క్ శారీస్, కలమ్‌కారి, వెంకటగిరి సిల్క్ శారీస్, రాజస్తాన్ కాటన్ శారీస్, జైపూర్ స్టోన్ జ్యూయలరీ, కొండపల్లి టాయ్స్ తదితర వస్తువులు సరసమైన ధరలకు లభిస్తామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు.

బీజేపీ నేత రమణారెడ్డికి మదర్‌థెరిసా అవార్డు

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్‌కే పురానికి చెందిన బీజేపీ రాష్ట్ర ఎక్స్–సర్వీమెన్ సెల్ కో–కన్వీనర్ గోపు రమణారెడ్డికి మదర్‌థెరిసా ఉత్తమ సామాజిక సేవా కార్యకర్త 2017 అవార్డు దక్కింది. సూర్యచంద్ర స్వచ్ఛంద సంస్థ ఏటా సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేసే వారిని మదర్ థెరిసా అవార్డుతో సత్కరిస్తుంది. ఇందులో భాగంగా ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు వైద్య సేవలందించినందుకుగా రమణారెడ్డి అవార్డుకు ఎంపికయ్యారు. మంగళవారం రాత్రి ఉస్మానియా క్యాంపస్ పరిధిలో ఉన్న నేషనల్ బుక్ ట్రస్ట్ ఆంధ్రా మహిళా సభలో నిర్వహించిన కార్యక్రమంలో తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య చేతుల మీదుగా గోపు రమణారెడ్డి అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య, సూర్యచంద్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం మేరకే డ్రైనేజీ నిర్మించండి

నేరేడ్‌మెట్: కాలనీ ప్రజల అభిప్రాయం మేరకు డ్రైనేజీ నిర్మాణ పనులు జరిగేలా చూడాలని జీహెచ్‌ఎంసీ డీసీ వేణుగోపాల్‌ను మల్కాజిగిరి ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి ఆదేశించారు. బుధవారం కార్పొరేటర్ కె.శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే ఆర్‌కే పురాన్ని సందర్శించారు. డ్రైనేజీ నిర్మాణాన్ని మరోచోట చేపట్టాలని కోరుతూ కాలనీ ప్రజలు ఎమెల్యే, కార్పొరేటర్లకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ప్రతిపాదిత స్థలంలో డ్రైనేజీ నిర్మిస్తే ఇతర కాలనీల మురుగునీరు పారుదలకు ఇబ్బందులు వస్తాయని కాలనీ వాసులు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అక్కడే ఉన్న మల్కాజిగిరి సర్కిల్ డీసీ వేణుగోపాల్‌తోపాటు ఇతర అధికారులకు పైమేరకు సూచించారు. కాలనీ వాసులు, కార్పొరేటర్ సూచనల ప్రకారం డ్రైనేజీ నిర్మాణం జరిగేలా చూడాలని అధికారులతో ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నారన్నారు.

జై జై గణేశ...



వెస్ట్ వెంకటాపురం దినకర్‌నగర్ కాలనీలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు



సఫిల్‌గూడ చంద్రగిరి కాలనీ లక్ష్మి రెసిడెన్సీలో...



ఓల్డ్ సఫిల్‌గూడలో..



గౌతంనగర్‌లోని టాలెంట్ యుత్ అసోసియేషన్ గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న శిరీషా



గోపాల్‌నగర్ వినాయక ఆలయంలో కూచిపూడి నాట్య గురువు శేషుబాబు ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శన







రాజు.ఎస్, ఓల్డ్ అల్వాల్



జి.సాయికార్తీక్, ద్వారకామయి కాలనీ







సైనిక్‌పురి శంకరమఠంలో గణనాథుడు

5న ద్విచక్రవాహనం వేలం

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్న కేసులో స్వాధీనం చేసుకున్న హీరో హోండా ఫ్యాషన్‌ప్రో వాహనాన్ని సెప్టెంబర్ 5న పోలీస్‌స్టేషన్ ఆవరణంలో వేలం వేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ సింగ్ తెలిపారు. ఆసక్తిగల వారు ఉదయం 11 గంటలకు వేలంలో పాల్గొన వచ్చున్నారు. ఇతర వివరాలకు స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



అల్వాల్‌లో నారాయణ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నేతలు

అల్వాల్: నారాయణ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలపై సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అల్వాల్ జోనల్ ఇంచార్జి జోగారావు డిమాండ్ చేశారు. నారాయణ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న నాగసాయి మృతికి కారకులైన యాజమాన్యం, నారాయణ విద్యా సంస్థల అధినేత, ఏపీ మంత్రి నారాయణను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అల్వాల్ చౌరస్తాలో బుధవారం మంత్రి నారాయణ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జోగారావు మాట్లాడుతూ... నారాయణ కళాశాలలలో యాజమాన్యం పెట్టే బాధలు భరించలేక గడచిన 15 రోజులలో ముగ్గురు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళాశాల యాజయాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, ప్రేమ్, నరేందర్ షబ్బీర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బండచెరువు ఆక్రమణలపై కొరడా



- నిర్మాణాలను కూల్చివేస్తాం
- త్వరలో సంయుక్త తనిఖీలు
- 278 సర్వే నంబర్‌లో నిబంధనల పాటించకపోతే చర్యలు
- సిబ్బంది నిర్లక్ష్యాన్నీ ఊపేక్షించం
- మల్కాజిగిరి ఆర్డీవో మధుసూదన్ స్పష్టీకరణ

నేరేడ్‌మెట్: డివిజన్ పరిధిలోని బండచెరువు ఆక్రమణలపై కొరడాఝుళిపిస్తామని మల్కాజిగిరి డివిజన్ ఆర్డీవో మధుసూదన్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. చెరువు ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్‌తోపాటు శిఖం భూమిలో నిర్మాణాలు నిషేధమన్నారు. ఎవరైనా చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, శిఖంను ఆక్రమించి భవన నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని ఆయన స్పష్టం చేశారు. చెరువులో ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. బండచెరువు ఆక్రమణకు గురవుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని వివరించారు. ఆక్రమణల విషయంలో కిందిస్థాయి సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లేతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో త్వరలోనే మున్సిపల్, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. 278 సర్వే నంబర్ పరిధిలో 58, 59 జీవోల ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సర్వే నంబర్‌లో కూడా విచారణ జరుపుతామని వెల్లడించారు. ఆయా జీవోల ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ, అనుమతులతో నిర్మాణాలు చేపట్టాలన్నారు.

సాక్షి మేడ్చల్

హైదరాబాద్

గురువారం | ఆగస్టు | 31 | 2017



సాక్షి మీ సేవలో... మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

మేడ్చల్: **98491 37477**; మేడ్చల్ రూరల్: **99125 61272**
కీసర: **98480 45565**; ఘట్‌కేసర్: **92462 08881**
ఘట్‌కేసర్ టౌన్: **93900 05133**; శామీర్‌పేట్: **98486 20417**
జవహర్‌నగర్: **97053 47206**;

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్య సేవలు

ఘట్‌కేసర్ టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ కీసర మండలంలోని దమ్మాయిగూడ, నాగారం గ్రామాల్లో గురువారం 104 వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

నేడు జిల్లా స్థాయి ఖోఖో పోటీలు

శామీర్‌పేట్: మేడ్చల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14–17 విభాగాల్లో బాల బాలికల ఖోఖో పోటీలు ఈనెల 31న మండలంలోని బాబాగూడలోని శాంతినికేతన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతాయని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు.

అక్రమ నిర్మాణాల అనుమతులపై విచారణ పూర్తి

కీసర: రాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు అనుమతులు, పంచాయతీ నిధుల దుర్వినియోగంపై రాంపల్లి సర్పంచ్, గ్రామ కార్యదర్శులపై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ పూర్తి చేశామని ఈఓపీఆర్‌డీ యుగేందర్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన గంగి అంజయ్యగౌడ్, రామారం మహేశ్, చెరుకు నరేందర్‌గౌడ్, మచ్చశ్రీనివాస్, నాగేశ్‌లు పంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు, రెసిడెన్షియల్ పరిధిలో నిర్మిస్తున్న కంపెనీలకు ఎన్‌ఓసీల మంజూరు చేయడం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, డీపీఓలకు గతంలో ఫిర్యాదు చేశారని తెలిపారు. పంచాయతీ రికార్డులను మరో మారు పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదికను డీపీఓ జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు.

విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ ఏర్పాటు



అత్వెల్లి విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ

మేడ్చల్: నగర పంచాయతీ పరిధిలోని అత్వెల్లి డివిజన్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని నియమించినట్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ విష్ణుచారి తెలిపారు. అధ్యక్షుడిగా రాంచందర్‌చారి, ఉపాధ్యక్షులుగా కమ్మరి యాదగిరిచారి, కార్తీక్ చారి, ప్రధాన కార్యదర్శిగా కృపాల్‌చారి, ప్రచార కార్యదర్శిగా వీరేశ్‌చారిలను ఎన్నుకున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 14,18వ పేజీలో

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

ఘట్‌కేసర్ టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు రుణమిచ్చి ఉపాధి కల్పించాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ భుజంగ్‌రావ్ కోరారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యలయంలో బుధవారం జరిగిన బ్యాంకర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సకాలంలో డ్వాక్రా సంఘాలు, రైతులకు పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయాలన్నారు. ఆధార్ సీడింగ్ 100 శాతం పూర్తి చేయాలని, డిజిటల్ ఇండియా, స్కిల్ డైవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలను ప్రోత్సాహించాలన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో డీపీఓ శేఖర్, మండల విస్తరణ అధికారి సునంద, మండంల కార్యదర్శులు, ప్రైవేట్, ప్రభుత్వ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీడ్ జిల్లా మేనేజర్ భుజంగ్‌రావ్

సామూహిక సెలవుకు పీఆర్‌టీయూ మద్దతు

మేడ్చల్‌రూరల్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన తలపెట్టిన సామూహిక సెలవుకు పీఆర్‌టీయూ సంఘం తన మద్దతు ప్రకటించింది. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం మండల అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. సీపీఎస్ అంతమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సంకల్పంతో సిద్ధిపై రైతులకు అవగాహన

మేడ్చల్: కేంద్ర ప్రభుత్వం రైతులకు కోసం చేపట్టిన '' సంకల్పంతో సిద్ధి న్యూ ఇండియాలో మధనం''పై మండల రైతులకు వ్యవసాయశాఖ అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు దీనిపై రూపొందించిన చలన చిత్రం ప్రదర్శించారు. ప్రధాని మోదీ సందేశాన్ని రైతులకు వినిపించారు. ఈ సమావేశంలో రైతులతో పాటు ఎంపీపీ విజయలక్ష్మీ, జెడ్పీటీసీ శైలజ, ఆత్మ ప్రాజెక్ట్ మేడ్చల్ జిల్లా చైర్మన్ సురేందర్ సింగ్, ఆత్మ పీడీ వై.సుధాక్‌రెడ్డి, ఏడీఎలు, ఏఓలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రైతులు

సాక్షి 24|7
మేడ్చల్ జిల్లా
గురువారం | ఆగస్టు | 31 | 2017
13



సెప్టెంబర్ నెలాఖరుకు
ఇంటింటికీ నల్లా నీరు

- రూ. 3 వేల కోట్లతో ఉమ్మడి రంగారెడ్డిజిల్లాలో మిషన్ భగీరథ
- తెల్ల రేషన్‌కార్డున్న మహిళలందరికీ బతుకమ్మ చీరలు
- జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి. చిత్రంలో కలెక్టర్ ఎంవీ రెడ్డి, ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు తదితరులు

సాక్షి,మేడ్చల్ జిల్లా: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సెప్టెంబర్ నెలాఖరు కల్లా ఇంటింటికీ నల్లాల ద్వారా మంచి నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. ఇందు కోసం మిషన్ భగీరథ పథకం కింద రూ.3 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. బుధవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడు తూ... కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి మిషన్ భగీరథ పనులు సకాలంలో పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. మేడ్చల్ జిల్లా అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

దసరా కానుకగా చీరలు...

తెల్ల రేషన్‌కార్డులు కలిగి ఉండి..18 ఏళ్ల దాటిన మహిళలందరికి కుల, మతాలకు అతీతంగా దసరా కానుకగా రేషన్ దుకాణాల ద్వారా బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు పెట్టుబడి నిమిత్తం ఎకరానికి రూ.8 వేల నగదు అందజేస్తామని, ఇందుకోసం సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు, ప్రజాప్రతినిధులు పాలుపంచుకోవాలన్నారు.

అర్బన్ రైతులను కమిటీల్లో చేర్చాలి: ఉప్పల్ ఎమ్మెల్యే

అర్బన్ ప్రాంతంలోని రైతులను సమన్వయ కమిటీల్లోకి తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే ప్రభాకర్ కోరారు. ఉప్పల్, కాప్రా ప్రాంతాల్లో వరి తదితర పంటలను రైతులు పండిస్తున్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అర్బన్‌లోని గొల్ల, కుర్మ, యాదవులకు కూడా గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాలన్నారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ ఎంవీరెడ్డి పట్టాదారు పాసు పుస్తకం ఉన్న రైతులందరికి రైతు కమిటీల్లో అవకాశం కల్పిస్తామన్నారు.

భగీరథ పనుల్లో జాప్యం: ఎమ్మెల్యేలు

మిషన్ భగీరథ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని కుత్బుల్లాపూర్, మేడ్చల్ ఎమ్మెల్యేలు వివేకానంద, సుధీర్‌రెడ్డి సమావేశం దృష్టి తెచ్చారు. ఇదే విషయంపై ఘట్‌కేసర్ ఎంపీపీ, జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సంజీవరెడ్డి, మేడ్చల్ జెడ్పీటీసీ సభ్యురాలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్, కీసర, కొండాపూర్ ప్రాంతాల్లో పనులు పూర్తి కాలేదన్నారు. మిషన్ భగీరథపై కలెక్టర్ ఎంవీరెడ్డి మాట్లాడుతూ..104 గ్రామాల్లో పనులు పూర్తైనా ఇంటింటికి ఇంకా నల్లాలు వేయలేదని, పైప్‌లైన్లు వేసి గుంతలు పూడ్చకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి మహేందర్‌రెడ్డి ఆదేశాల నేపథ్యంలో సెప్టెంబర్ 15 కల్లా మిషన్ భగీరథ పనులన్నీ పూర్తి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పేర్కొన్నారు.

రైతు కమిటీల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు: కలెక్టర్

జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. 1 నుంచి 5 వరకు గ్రామ కమిటీలు, 6,7 తేదీల్లో మండల కమిటీలు, 8న జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించటం తోపాటు నిర్వహణ కోసం అధికారులను నియమించామన్నారు. జిల్లాలో 15,926 మంది రైతులు పంట సాగు చేస్తున్నట్లు రైతు సమగ్ర సర్వేలో వెల్లడైనట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీకి కార్యాచరణ రూపొందించామని, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని, మరో 15 రోజులు కొనసాగే ఈ ప్రక్రియకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. సొసైటీలకు గడ్డకట్టిన ఎరువులను సరఫరా చేయటం వల్ల రైతులకు నష్టపోతున్నారని పలువురు సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మల్కాజిగిరి ఎంపీ సీహెచ్ మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యం చేరేనా?

- ఇంకా గడువు 10 రోజులే
- నాటాల్సింది 40 లక్షల మొక్కలు
- ఇప్పటి వరకూ నాటింది 25.74 లక్షలు మాత్రమే
- ఇదీ జిల్లాలో 'హరితహారం' తీరు
- లక్ష్యం చేరకుంటే కఠిన చర్యలు: కలెక్టర్ హెచ్చరిక

సాక్షి,మేడ్చల్ జిల్లా: హరితహారంలో భాగంగా జిల్లాలో మూడో విడత 40 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటి వరకు 25.74 లక్షల మొక్కలు నాటినట్లు జిల్లా అధికార వర్గాలు స్పష్టం చేశాయి. నిర్దేశిత లక్ష్యం ప్రకారం మిగతా మొక్కలు సెప్టెంబర్ 10 వరకు నాటాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎంవీరెడ్డి సంబంధిత జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని మంగళవారం సంబంధిత శాఖలు, మండలాలు, గ్రామ పంచాయతీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లాలో పలు శాఖలు, ముఖ్యంగా గ్రామ పంచాయతీలు, మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు విమర్శలు రావడంతో కలెక్టర్ పలువురు సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు కొద్ది రోజుల క్రితం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, ఇరిగేషన్, సంక్షేమ శాఖలు హరితహారంలో భాగంగా మొక్కలు నాటడంలో అలసత్వం వహిస్తున్నాయి. అధికార వర్గాల లెక్కల ప్రకారం హరితహారంలో జిల్లాలో శాఖల వారీగా ప్రగతి నివేదిక ఇలా ఉంది. ఎక్సైజ్ శాఖ 43 శాతం, మైనింగ్ శాఖ 45 శాతం, డీఈఓ 52 శాతం, వ్యవసాయశాఖ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ ,ఇరిగేషన్ శాఖలు ఇప్పటిరకు 40 శాతానికి మించి మొక్కలు నాటలేదు. జిల్లాలో ఘట్‌కేసర్ మండలంలో వంద శాతానికి 56 శాతం మొక్కలను నాటగా, కీసర మండలంలో 58 శాతం, శామీర్‌పేటలో 51.70 శాతం, మేడ్చల్, కుత్బుల్లాపూర్ మండలాల్లో 64 శాతం మొక్కలను నాటారు. బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపాలిటీల్లో 100 శాతం, మేడ్చల్ నగర పంచాయతీలో 86.39 శాతం మొక్కలు నాటినట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. హరితహారంలో భాగంగా ఒక మోస్తరుగా అటవీశాఖ 78.24 శాతం, పరిశ్రమల శాఖలో 89.06 , పంచాయతీరాజ్ శాఖ 73.79 , ఇంటర్మీడియట్ బోర్డు 72 శాతం మొక్కలు నాటాయి. జిల్లాలో 77 గ్రామాలకు గానూ 15 గ్రామాల్లో ఇప్పటి వరకు 50 శాతం మొక్కలు కూడా నాటకపోవటంతో తగిన చర్యలకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో వంద శాతం మొక్కల లక్ష్యానికి ఇప్పటి వరకు 69.27 శాతం మొక్కలు నాటగా, సెప్టెంబర్ 10 వరకు ఇంకా 30.73 శాతం మొక్కలను నాటాల్సిఉంది.

కారు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు


ఘటనా స్థలంలో ఆంజనేయులు

కీసర: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన బుధవారం సాయంత్రం రాంపల్లి దాయర గ్రామంలోని ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డుపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... రాంపల్లి దాయర గ్రామానికి చెందిన ఆంజనేయులు (56) బుధవారం సాయంత్రం ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆంజనేయులు కాళ్లు విరిగిపోయాయి. పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి

సాక్షి,మేడ్చల్ జిల్లా: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి అన్నారు. ఆయన అధ్యక్షతన బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పరిశ్రమలను నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం డీఆర్డీఏ, జీఎండీఐసీ, డీపీఓ, ఎల్‌డీఎంలు కలిసి ఆదాయ, మార్కెట్ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. రవాణా రంగం కాకుండా ఉత్పత్తి రంగానికి ప్రాధాన్యతనిస్తూ రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఎక్కువ మొత్తంలో రవాణా వాహనాలను సబ్సిడీపై అందిస్తున్నారని, దీనివల్ల పెద్దగా ప్రయోజనం లేకపోగా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇతర రంగాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్టార్టప్, ముద్ర పథకాలపై ఎస్సీ, ఎస్టీలకు అవగాహన కల్పించి విరివిగా రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

ఎస్సీలకు రెండు పరిశ్రమలు, 50 రవాణా వాహనాలు, ఎస్టీలకు ఒక పరిశ్రమ, 24 రవాణా వాహనాల మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశం లో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్, ఆర్‌డీఓలు హనుమంత్‌రెడ్డి, మధు సూదన్, డీపీఓ సురేష్‌మోహన్, డీఆర్డీఏ కౌటి ల్య, అధికారులు జంగయ్య, మునీందర్, సునీ త, యూసుఫ్, ఛత్రునాయక్ పాల్గొన్నారు.

నేడు ప్రపంచ జానపద దినోత్సవం ముగింపు వేడుకలు

నాంపల్లి : ప్రపంచ జానపద దినోత్సవం ముగింపు వేడుకలు గురువారం రవీంద్ర భారతి ప్రధాన వేదికపై జరుగుతాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ బుధవారం తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ కవిత హాజరవుతారని తెలియజేశారు. గత తొమ్మిదిరోజులుగా రాష్ట్రంలోని 31 జిల్లాల్లో జానపద ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ ముగింపు వేడుకల్లో వందలాదిమంది కళాకారులు పాల్గొంటారని తెలిపారు. మంత్రి అజ్మీరా చందూలాల్, ప్రభుత్వ సలహాదారులు కె.వి. రమణాచారి, సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, తదితరులు పాల్గొంటారని వివరించారు.

మేడ్చల్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక


ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ సభ్యులు

మేడ్చల్: మేడ్చల్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల జర్నలిస్టులు బుధవారం ఎన్నుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సలహాదారుడిగా సీనియర్ జర్నలిస్ట్ మురళీధర్, గౌరవ అధ్యక్షుడిగా హరినాథ్, అధ్యక్షుడిగా రవికిరణ్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా వెంకటేశ్, కార్యదర్శిగా గిరిబాబు, సంయుక్త కార్యదర్శిగా నవీన్, సహాయ కార్యదర్శిగా అశోక్, ఉపాధ్యక్షులుగా దేవేందర్‌రెడ్డి, ప్రవీణ్‌మైఖేల్, కోశాధికారిగా లక్ష్మణ్ యాదవ్, ప్రచార కార్యదర్శిగాభాస్కర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కమలాకర్‌రెడ్డి, మహే ష్, రాకేష్, తిరుపతి, లక్ష్మణ్, ఖాజ, బాబా, కిరణ్‌లను ఎన్నుకున్నారు. నూతన కమిటీని పలువురు సన్మానించారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి


సమావేశానికి హాజరైన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు

మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

కీసర: కీసరలోని లలితా ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుంచి రైతులకు పెట్టుబడి నిమిత్తం ఎకరానికి 8 వేల నగదును అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేది వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 1 నుంచి 5వ తేది వరకు గ్రామ స్థాయిలో రైతు సమన్వయ కమిటీలు, 6, 7వ తేదిల్లో మండల కమిటీలు, 8న జిల్లాస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారన్నారు. ఈ కమిటీల ఏర్పాటు రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కమిటీల ఏర్పాటుకు రైతులు సహకరించాలని కోరారు. అదేవిధంగా దసరా కానుకగా 18ఏళ్లు నిండిన ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతు సమన్వయ కమిటీల ఏర్పాటు, చీరల పంపిణీకి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో టీఆర్‌ఎస్ నేతలు నందారెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు రమాదేవి, సంజీవరెడ్డి, ఎంపీపీలు సుజాత, శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్, కీసర రైతు సహకార సంఘం చైర్మన్ కౌకుట్ల కృష్ణారెడ్డి, మోర రవికాంత్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి చెక్కు అందజేత


మృతుడి భార్యకు చెక్కు అందజేస్తున్న విద్యుత్ అధికారులు

శామీర్‌పేట్: గత మే నెలలో మండలంలోని ఉద్దమర్రి గ్రామానికి చెందిన నేమూరి శంకర్ విధి నిర్వహణలో విద్యుదాఘాతంతో మృతి చెందాడు. శామీర్‌పేట్ విద్యుత్ యాజమాన్యం తరపున ఏడీఈ శంకర్ బుధవారం మృతుడి భార్య నేమూరి నవనీతకు రూ.10 లక్షల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ మోషా, లైన్ ఇన్స్‌పెక్టర్ రాంచందర్, కార్మికులు పాల్గొన్నారు.

ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే గైర్హాజరు

కీసరటౌన్: జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కనకారెడ్డి గైర్హాజరయ్యారు. మంత్రి మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రభాకర్, వివేక్, గాంధీ, సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తదితరులు హాజరయ్యారు. దీంతో మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమస్యలు చర్చకు రాలేదు.

ఆలయానికి వెండి వస్తువుల అందజేత


అర్చకుడికి వెండి వస్తువులు అందజేస్తున్న దృశ్యం

శామీర్‌పేట్: దేవరయాంజాల్ శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయానికి బుధవారం దాతలు ఇచ్చిన వెండితో తయారు చేయించిన వెండి పంచపాళి, ఉద్దేరిని, హారతిపళ్లెంను సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాంకిషన్, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

కీసర: గణేశ్ నిమజ్జనం సందర్భంగా కీసర పెద్దమ్మ చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని ఈఓపీఆర్‌డీ యుగేందర్‌రెడ్డి, కీసర సర్పంచ్ గణేశ్ తెలిపారు. బుధవారం చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. 24 గంటల పాటు పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు.

బీజేపీ యాత్రను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

మేడ్చల్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ చేపట్టనున్న యాత్రను విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆచారి కోరారు. మేడ్చల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్‌లో బుధవారం నిర్వహించిన జిల్లా ముఖ్యనేతల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ చేపట్టిన యాత్ర సెప్టెంబర్ 5న రాత్రి మండలానికి చేరుకుంటుందన్నారు. ఎల్లంపేట్ నుంచి మేడ్చల్ వరకు ర్యాలీ నిర్వహించి ఆ రాత్రి మేడ్చల్‌లో బస చేస్తారని తెలిపారు. సెప్టెంబర్ 6న మేడ్చల్‌లో సమావేశం ఉంటుందన్నారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, జిల్లా పార్టీ అధ్యక్షుడు కాంతారావు సమావేశం నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నాయకులు మల్లారెడ్డి, అమరంమోహన్‌రెడ్డి, జగన్‌గౌడ్, విక్రంరెడ్డి, కేశవరెడ్డి, విజయలక్ష్మి, శాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి


ఈత మొక్కను నాటుతున్న ఎక్సైజ్ ఎస్సై పద్మారావు


శామీర్‌పేట్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

ఘట్‌కేసర్/శామీర్‌పేట్: జిల్లాలోని పలు మండలాలో బుధవారం హరితహారంలో భాగంగా ఆ గ్రామ సర్పంచ్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. హరితహారం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని ఎక్సైజ్ ఎస్సై పద్మారావు అన్నారు. శామీర్‌పేట సర్పంచ్ బత్తుల కిశోర్‌యాదవ్ మండల కేంద్రంలో బుధవారం ఇంటింటికీ మొక్కల పంపిణీ చేశారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు.

చీరల పంపిణీపై రేషన్ డీలర్లతో సమావేశం

శామీర్‌పేట్: రాష్ట్ర ప్రభుత్వం 18ఏళ్లు నిండిన మహిళలకు బతుకమ్మ పండగ సందర్భంగా చీరల పంపిణీ చేయనున్నట్లు శామీర్‌పేట్ తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రేషన్ డీలర్లతో తహసీల్దార్ సమావేశమయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు గ్రామాల్లోని రేషన్ డీలర్ల ద్వారా చీరలు అందజేస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 18 నుంచి 20 తేదీల్లో చీరల పంపిణీ నిర్వహించేలా ప్రణాళికలు చేయాలన్నారు.

ప్రభుత్వ స్థలాలు కాపాడాలని వినతి

కీసర: కీసరదాయర రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్.181లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా కాకుండా చూడాలని కీసర ఆర్‌డీఓ, కీసర తహసీల్దార్‌లకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వేనెం.181లో ఉన్న 6 ఎకరాల ప్రభుత్వ స్థలంలోని 2 ఎకరాల స్థలాన్ని కొందరు రియల్టర్లు కబ్జాకు యత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్న రెవెన్యూ అధికారులు, పాలకులు ఎందుకు స్పందించడం లేదన్నారు. కబ్జాకు గురవుతున్న స్థలాన్ని స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తిరుమల్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, శ్రీనివాస్, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

కీసరటౌన్: మేడ్చల్ మండలం భౌరంపేట గ్రామ సర్వే నంబర్.166లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కోసం రైతుల నుంచి సేకరించిన 35 ఎకరాలకు తగిన నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గ్రామ సర్పంచ్ మంగమ్మ, ఉప సర్పంచ్ యాదిరెడ్డిలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఘట్‌కేసర్: మండలంలోని అంకుశాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మాధారంలో బుధవారం సీసీ రోడ్డు పనులను వార్డు సభ్యులు జంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూ. 5.80 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో ఈ పనులు చేపడుతున్నామన్నారు.

మీజిల్స్, రుబెల్లా ప్రాణాంతక వ్యాధి

ఘట్‌కేసర్ టౌన్: మీజిల్స్, రుబెల్లా వ్యాధుల బారిన పడకుండా పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఆరోగ్య విద్యాబోధకుడు వీపూరి రవికుమార్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌పై బుధవారం అవగాహన కల్పించారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పల్ పద్మారెడ్డి, సత్యనారాయణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఇంగ్లిష్

ద డార్క్ టవర్:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.2.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.2.30, రా.8.10; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.35;

ఆనబెల్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.30, రా.8.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, మ.2.15, రా.8.30; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.20, మ.3.40, రా.11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.15, సా.5.25, రా.10.20; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, రా.10.45; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ మ.12.30, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.30, సా.4.55, రా.8.20; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.15, మ.1.45, సా.5.05, రా.10.40; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.4.55;

హిందీ

ఏ జెంటిల్‌మ్యాన్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.30, రా.7.45; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) సా.4.30; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.2.00, రా.7.30, 10.20; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.40, మ.1.35, రా.7.15, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25, రా.11.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.00, మ.12.50, రా.7.35, 10.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.00, మ.3.20, రా.7.45, 10.30; లక్ష్మీకళ సినీప్రైడ్ (మూసాపేట్) సా.5.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.55, రా.7.45, 10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.10, మ.1.05, రా.7.25, 10.50; రామకృష్ణ (అబిడ్స్) సా.6.00, రా.9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.00, మ.3.15, సా.5.45, రా.11.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.45, మ.12.50, సా.5.00, రా.7.55, 10.50; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) రా.10.45; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) మ.12.00, రా.7.00, 10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, రా.9.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.7.40, 10.30; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15;

ఖైదీ బ్యాండ్:
బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.5.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) మ.1.55, రా.10.55; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.45; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.30; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) ఉ.11.30, మ.2.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.05; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.5.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.8.15; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.05; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.40, రా.8.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.12.50, రా.7.30;

బరేలీ కీ బర్ఫీ:
సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.10; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.20; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.5.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.00;

బాబు మొషాయ్ బందూక్ బాజ్:
ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) సా.4.40;బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.2.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) రా.10.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) సా.5.00;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:
ఐనాక్స్ (బంజారాహిల్స్) రా.10.20; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) రా.10.10; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) మ.1.40;

స్నిఫ్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.55; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.12.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.35; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.3.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.3.45; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.3.00;

చాంప్ సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఏపీ రీజియన్ ఐసీఎస్‌ఈ, ఐఎస్‌సీ స్కూల్స్ అథ్లెటిక్స్ మీట్‌లో సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్, కింగ్ కోఠి జట్టు సత్తా చాటింది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన ఈ చాంపియన్‌షిప్ సీనియర్ బాలికల టీమ్ విభాగంలో ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. సీనియర్ బాలికల కేటగిరీలో సెయింట్ జోసెఫ్ జట్టు 40 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. జూనియర్ బాలికల టీమ్ విభాగంలో 63 పాయింట్లు స్కోర్ చేసిన శ్రీసాయి పబ్లిక్ స్కూల్ జట్టు ఓవరాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను దక్కించుకుంది. సీనియర్ బాలుర విభాగంలో జాన్సన్ గ్రామర్ స్కూల్ (51 పాయింట్లు), జూనియర్ బాలుర విభాగంలో శ్రీసాయి పబ్లిక్ స్కూల్ (54 పాయింట్లు) తమ విభాగాల్లో ఓవరాల్ చాంపియన్లుగా నిలిచాయి. వ్యక్తిగత విభాగాల్లో కె. హర్షిత (సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్), జి. తేజస్విని, నిఖితా రెడ్డి (శ్రీసాయి పబ్లిక్ స్కూల్), హృషి అగస్త్య (జాన్సన్ గ్రామర్ స్కూల్), సాకేత్‌రెడ్డి, విభాస్కర్ (శ్రీ సాయి పబ్లిక్ స్కూల్) తమ తమ విభాగాల్లో ఓవరాల్ చాంపియన్‌లుగా నిలిచారు.



ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్ సీనియర్ బాలికల జట్టు

ఇతర ఈవెంట్‌ల విజేతల వివరాలు

» 5కి.మీ రేస్ వాక్ జూనియర్ బాలురు: 1. ఆర్. సాకేత్‌రెడ్డి, 2. విజయ్ ప్రతాప్ సింగ్, 3. భువనేశ్‌రెడ్డి. » సీనియర్ బాలురు: 1. హృషికేశ్, 2. రవి కిరణ్, 3. పృథ్వీ నాయక్. » 3కి.మీ రేస్ వాక్ సీనియర్ బాలికలు: 1. రక్ష నంద, 2. హంపి వర్ధిని, 3. జియా. » జూనియర్ బాలికలు: 1. వాసవి, 2. వైష్ణవి, 3. శ్రీయ రెడ్డి. » 200మీ. పరుగు జూనియర్ బాలికలు: 1. టి. నిఖితా రెడ్డి, 2. శ్రీ వర్షిణి, 3. ఎ. కృతి. » సీనియర్ బాలికలు: 1. కె. హర్షిత, 2. టి. ప్రణల్లిక, 3. విన్నీ మాథ్యూ. » సీనియర్ బాలురు: 1. హృషి అగస్త్య, 2. రుత్విక్ రెడ్డి, 3. రూపేశ్. » హైజంప్ జూనియర్ బాలికలు: 1. కె. బేబిశ్రీ, 2. మాధురి, 3. సూర్య చంద్ర ప్రభ లేఖ. » సీనియర్ బాలికలు: 1. కసక్ విజయ్‌వర్గీ, 2. టి. ప్రణల్లిక, 3. హనియా అహ్మద్. » జూనియర్ బాలురు: 1. కె. యశ్వంత్, 2. విష్ణు రేవంత్ రెడ్డి, 3. భీమ్ భరత్. » సీనియర్ బాలురు: 1. ఆర్యన్, 2. హృషికేశ్, 3. రవి వేద్య. » ట్రిపుల్ జంప్ సీనియర్ బాలురు: 1. హృషి అగస్త్య, 2. కార్తీక్ సింగ్, 3. బి. రోహిత్. » జూనియర్ బాలురు: 1. బి. భీమ్ భరత్, 2. ఉజ్వల్ ప్రకాశ్, 3. నితిన్ కుమార్. » సీనియ్ బాలికలు: 1. టి. ప్రణల్లిక, 2. కె. హర్షిత, 3. మూవికా రెడ్డి. » 80మీ. హర్డిల్స్ జూనియర్ బాలికలు: 1. సూర్యచంద్ర ప్రభలేఖ, 2. కె. దివ్య, 3. పి. లీనా మార్గరేట్. » సీనియర్ బాలికలు: 1. కసక్ విజయ్‌వర్గీ, 2. హనియా అహ్మద్, 3. మడీహున్నిసా బేగం. » 100మీ. హర్డిల్స్ జూనియర్ బాలికలు: 1. బాలాజీ కృష్ణ, 2. ఆర్. శ్రేయాంక్‌రెడ్డి, 3. శౌనక్ రెడ్డి. » 110మీ. హర్డిల్స్ సీనియర్ బాలురు: 1. కార్తీక్‌సింగ్, 2. పి. వంశీ, 3. రుత్విక్ రెడ్డి. » జావెలిన్ త్రో సీనియర్ బాలురు: 1. పి. వంశీ, 2. పి. రోహిత్, 3. సత్య వర్ధన్ రెడ్డి. » జూనియర్ బాలురు: 1. సందీప్ రెడ్డి, 2. నితిన్ కుమార్, 3. రాకీ కుమార్. » జూనియర్ బాలికలు: 1. జి. తేజస్విని, 2. నందిని, 3. అనన్య. » సీనియర్ బాలికలు: 1. హనా రెహమాన్, 2. బి. నిహారిక, 3. శ్రీనిత్య. » 400మీ. పరుగు సీనియర్ బాలికలు: 1. వింధ్య, 2. టి. ప్రణల్లిక, 3. అలీనా సఫి. » సీనియర్ బాలురు: 1. హృషి అగస్త్య, 2. రూపేశ్, 3. శ్రీనివాస్. » జూనియర్ బాలురు: 1. విభాస్కర్ కుమార్, 2. వంశీధర్‌రెడ్డి, 3. విష్ణు రేవంత్. » జూనియర్ బాలికలు: 1. టి. నిఖితా రెడ్డి, 2. సుమయ్యా ఫాతిమా, 3. ప్రేరణ లక్ష్మి.

గణనాథుడికి ఘనమైన పూజలు

మేడ్చల్ జోన్ పరిధిలో బుధవారం గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. పలు చోట్ల నిర్వహించిన గణేశ్ నిమజ్జన ఊరేగింపు ఆకట్టుకుంది. మండప నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు గణేశ్ మండపాలను ప్రజాప్రతినిధులు సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

- మేడ్చల్ జోన్ బృందం


నాగారం గ్రామంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బెంబడి శ్రీనివాస్‌రెడ్డి.


దమ్మాయిగూడ వేదాంద్రినగర్‌కాలనీలో...


దమ్మాయిగూడలో...


ఘట్‌కేసర్‌టౌన్‌లో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం


ఘట్‌కేసర్‌వినాయక నిమజ్జన ఊరేగింపులో యువత


అలియాబాద్ సాబ్‌నైఫ్ కంపెనీలోని వినాయక మండపం వద్ద అన్నదానం


కొంపల్లి గ్రామంలో సర్పంచ్ నాగమణి దేవేందర్

సాక్షి కుత్బుల్లాపూర్
హైదరాబాద్
గురువారం | ఆగస్టు | 31 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

చింతల్ సాక్షి కార్యాలయం: 23081086, కుత్బుల్లాపూర్: 97053 47192, జగద్గిరిగుట్ట: 95530 22224, సుభాష్‌నగర్: 7989383158 దుండిగల్: 93908 40390, సూరారం: 98493 50144, గాజులరామారం: 99516 16081, చింతల్: 98666 59286, జీడిమెట్ల: 99085 05819, రంగారెడ్డినగర్: 9346431550, నిజాంపేట్: 97053 48167

న్యూస్ బాక్స్

పండగలు శాంతియుతంగా జరుపుకోవాలి



పీఎస్ కమిటీ మీటింగ్‌లో మాట్లాడుతున్న సీఐ శంకర్‌రెడ్డి

చింతల్: వినాయక విగ్రహాల నిమజ్జనం, బక్రీద్ పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని జీడిమెట్ల సీఐ శంకర్ రెడ్డి అన్నారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లోని స్పైటాన్ ఫంక్షన్ హాలులో బుధవారం వినాయ మండప నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలతో పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నా నిర్వాహకులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానికులు అబ్దుల్ ఖాదర్, రంగ శ్రీనివాస్‌గౌడ్, రషీద్, పాషా, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

చింతల్: నీడ్స్ వెల్ఫేర్ సొసైటీ, మల్లారెడ్డి ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నీడ్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ఓ ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డినగర్ గురుమూర్తినగర్ కమ్యూనిటీ హాలులో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

పదవీ విరమణ



కేక్ కట్ చేస్తున్న హరిబాబు

సూరారం: విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా సహనంతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించినందుకు సంతృప్తికరంగా ఉందని ఎస్‌బీఐ ఐడీపీఎల్ బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ మునలూరి హరిగోపాల్ అన్నారు. పదవీ విరమణ పొందుతున్న ఆయనను బుధవారం ఐడీపీఎల్ కాలనీలోని ఎస్‌బీఐ బ్రాంచ్ సిబ్బంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అదే విధంగా 60వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ అజిత్‌కుమార్, అకౌంటింగ్ మేనేజర్ గురురాజ్, క్యాష్ ఆఫీసర్ వాసుదేవచారి, డిప్యూటీ మేనేజర్ నాయుడు, హెడ్ క్యాషియర్ ఇ.శ్రీనివాస్, క్యాషి యర్లు విశ్వనాథ్, శంకరయ్య, అడ్వాన్స్ సెక్షన్ మేనేజర్ హరీష్, హిమబిందు, శశికళ తదితరులు ఉన్నారు.

పుట్టిన రోజు వేడుక

జగద్గిరిగుట్ట:

కుత్బుల్లాపూర్ టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు శ్రావణ్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు బుధవారం యువత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగద్గిరిగుట్ట షిర్డీహిల్స్‌లోని ఆయన నివాసంలో యూత్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో శ్రావణ్ కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో రాజు, సాయి, శివ, శేఖర్, బస్వంత్‌రెడ్డి, మహేష్, పండు, మాధవ్, భాస్కర్, మురళి, అశోక్, భరత్, నందు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న శ్రావణ్ ముదిరాజ్

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

జై జై గణేశా..

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వివిధ మండపాల వద్ద గణేశులను నిమజ్జనానికి తరలించే క్రమంలో అన్నదానాలు చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. - కుత్బుల్లాపూర్



గణపతితో చిన్నారి..



టీఎస్ఐఐసీ కాలనీలో తాపీ మేస్త్రీ సంఘం ఏర్పాటు చేసిన గణనాథుడి పూజల్లో కూన శ్రీశైలంగౌడ్



మల్లంపేటలోని శ్రీచైతన్య యూత్ ఆధ్వర్యంలో భారీ వినాయకుడు



జీడిమెట్ల ప్రకృతి అపార్టుమెంట్‌లో పూజల్లో పాల్గొన్న అపార్టుమెంట్ వాసులు



గండిమైసమ్మలోని శ్రీశ్లోక స్కూల్‌లో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు



కొంపల్లి పోచమ్మగడ్డ వద్ద పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి



చింతల్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో..



కొంపల్లి గ్రామంలో సర్పంచ్ నాగమణి దేవేందర్

గుర్తుతెలియని వృద్ధుడి మృతి



జగద్గిరిగుట్ట: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. 4వ తేదీన జగద్గిరిగుట్టలో గుర్తుతెలియని వృద్ధుడు(62) పడిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అతడిని గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పైపులైన్ పనులు

చింతల్: ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ ధ్వంసం కాగా తామేమీ తక్కువ కాదంటూ జలమండలి, అటు జీహెచ్ఎంసీ విభాగాలతో పాటు ఇతర ప్రైవేట్ సంస్థలు రోడ్లను ఇష్టారాజ్యంగా తవ్వి వదిలేసిన విషయం తెలిసిందే. కాగా షాపూర్‌నగర్‌లో చేపడుతున్న 7.5 ఎంఎల్ రిజర్వాయర్ నుంచి బాలానగర్‌కు 1100 ఎంఎం డయా పైపులైన్ వెళ్తోంది. ఇఎస్ఐ ఆస్పత్రి నుంచి రోడ్డు అవతలి వైపుకు పైపులు వేసేందుకు ఆర్ అండ్‌బీ ఇప్పట్లో అనుమతులు ఇవ్వలేమని చేతులెత్తేసింది. దీంతో పనులు దక్కించుకున్న మెగా ఇంజనీరింగ్ సంస్థ బుధవారం రోడ్డును ధ్వంసం చేయకుండా 30 మీటర్ల పొడవులో సొరంగం మార్గం గుండా పైపులైన్ పనులు చేపట్టింది.




జీడిమెట్ల ఇఎస్ఐ ఆస్పత్రి ముందు గోదావరి పైపులైన్ టన్నెలింగ్ పనులు

ఆ గొడవకు వీరి ప్రేమయం లేదు

కుత్బుల్లాపూర్: ఓ ప్లాట్ వివాదంలో టీఆర్ఎస్ నేతలపై పెట్టిన కేసు తప్పుడు కేసుగా పోలీసులు నిర్ధారించారు. సూరారం ప్రాంతంలో గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి జూన్ నెలలో ఇంటి నిర్మాణం చేపడుతుండగా స్థానికంగా ఉండే టీఆర్ఎస్ నేతలు మన్నె బాలేష్, వారాల వినోద్, మన్నె రాజు అడ్డుకుని గొడవ చేసినట్లుగా అదే నెల 29న దుండిగల్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వారిపై 447, 504, 506 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి విచారణ జరిపారు. గొడవ విషయంలో వీరి ప్రమేయం లేదని ఈ నెల 19న తప్పుడు కేసుగా నిర్ధారించారు. ఈ మేరకు వారికి ఉత్తర్వుల కాపీని ఎస్సై శ్రీనివాస్ అందజేశారు. కొంత మంది తమ రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తప్పుడు కేసులు పెట్టారని, కోర్టు ద్వారా అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని తాము భావించామని, అనుకున్నట్లుగా తమ ప్రమేయం లేదని తేలడం సంతోషంగా ఉందని వారాల వినోద్, మన్నె రాజు బుధవారం 'సాక్షి'తో అన్నారు.

కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్టు

చింతల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లతో పాటు చెట్లు కూడా ప్రమాదకరంగా మారాయి. నర్సాపూర్ రాష్ట్ర రహదారి ఐడీపీఎల్– బాలానగర్ ప్రధాన రోడ్డులో ఆదర్శ్‌నగర్ వద్ద ఓ చెట్టు రోడ్డుపైకి వంగింది. నగరానికి వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.



ఆదర్శ్‌నగర్ ప్రధాన రోడ్డులో కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్టు



రాజీవ్‌గాంధీనగర్‌లో ఇంద్రకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూజలు..



జీడిమెట్ల ఫోరస్ ల్యాబ్ పరిశ్రమ వద్ద వినాయకుడికి పూజలు చేస్తున్న టీఆర్ఎస్‌కేవీ నేత మదన్‌గౌడ్

నియామకం

జీడిమెట్ల: తెలంగాణ జాగృతి కుత్బుల్లాపూర్ యూత్ ప్రెసిడెంట్‌గా జీడిమెట్ల గ్రామానికి చెందిన ఎర్రోళ్ల క్రాంతికిరణ్‌ను నియమించారు. తెలంగాణ జాగృతి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఈగ సంతోష్ ముదిరాజ్ బుధవారం క్రాంతికిరణ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు.

సాక్షి ఉప్పల్
హైదరాబాద్
గురువారం | ఆగస్టు | 31 | 2017



న్యూస్ బాక్స్

అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భిక్షపతిగౌడ్, భాన్‌ప్రకాశ్‌గౌడ్

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని అశోక్‌నగర్‌లో భాన్‌ప్రకాశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యాదాద్రి జిల్లా బేగంపేట్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు జెల్ల భిక్షపతిగౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోత్కుపల్లి ప్రవీణ్, డాక్టర్ యాదగిరిగౌడ్, కుమార్ స్వామి, ఉపేందర్‌గౌడ్, జిమ్మిగౌడ్, నరేష్ రెడ్డి, చింటు, సాయి తరుణ్, సాయి పవన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీపీఎస్ వ్యతిరేక మహాధర్నాను విజయవంతం చేయండి

మేడిపల్లి: ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న 'మహాధర్నా' కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతిరావులు బుధవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులయు సెప్టెంబర్ 1, 2004 నుంచి అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

వికలాంగులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలి

బోడుప్పల్: వికలాంగులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) జాతీయ మహిళా అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ అన్నారు. బోడుప్పల్ వీరారెడ్డినగర్‌లోని వీహెచ్‌పీఎస్ కార్యాలయంలో బుధవారం జరిగిన 11వ వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వికలాంగులకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 4శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. వీహెచ్‌పీఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గోవర్దన్, అధ్యక్షురాలు మంగమ్మ, జిల్లా కార్యదర్శి దుర్గాప్రసాద్, శ్రీధర్, యాదగిరిచారి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుజాత సూర్యవంశీ

పెయింటింగ్‌లో ఉచిత శిక్షణ

ఏఎస్‌రావునగర్: అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్, పిడిలైట్ పరిశ్రమ సంయుక్తాధ్వర్యంలో బుధవారం మహిళలకు పెయింటింగ్ కోర్సులో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 30 మంది మహిళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు ధీరం ఉషా మాట్లాడుతూ..మహిళలకు పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, మొరల్ ఆర్ట్, జ్యూయలరీ మేకింగ్ తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకురాలు శశికళ, అపర్ణ రఘురామ్, శేషు, పద్మ పాల్గొన్నారు.



శిక్షణకు హాజరైన మహిళలు

నూతన కార్యవర్గం ఎన్నిక

ఉప్పల్: చిలుకానగర్ గౌడ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నికోవడం జరిగింది. సొసైటీ అధ్యక్షులిగా బూర్గుల రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా రమేష్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా రవీందర్‌గౌడ్, బాలరాజుగౌడ్, ప్రచార కార్యదర్శిగా ప్రసాద్‌గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం నూతన సొసైటీ ఎమ్మెల్యే ప్రభాకర్, ఎంబీసీ చైర్మన్ శ్రీనివాస్‌లను కలిశారు.



పోస్టర్ ఆవిష్కరణ

ఏఎస్‌రావునగర్: సెప్టెంబర్ 10న మేడ్చల్ పట్టణంలో జరగనున్న టీ-మాస్ ఫోరం ఆవిర్భావసభకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం కమలానగర్‌లోని ఎన్‌వీ భాస్కర్‌రావు భవన్‌లో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి రవి, టీ మాస్ ఫోరం జిల్లా నాయకులు యాదయ్య. చైర్మన్ భాస్కర్‌రావు, కోశాధికారి రమణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమ్స్, సీఐటీయూ నాయకులు సత్యం, చంద్రశేఖర్, బాబురావు, బీసీ సబ్ ప్లాన్‌నాయకులు వెంకట్, ఐద్వా నాయకురాలు. సృజన, వినోద పాల్గొన్నారు. సభకు ప్రజాగాయకులు గద్దర్, విమలక్క, మేడి పాపయ్య, తమ్మినేని వీరభద్రం, అద్దంకి దయాకర్, కంచె అయిలయ్య, జాన్‌వెస్లీ, కాకి మాధవరావు హాజరవుతున్నారని తెలిపారు.

ట్రై సెకిల్ అందజేత

కుషాయిగూడ: కుషాయిగూడ ప్రాంతానికి చెందిన కాశి అప్పారావు అనే వికలాంగుడికి స్థానిక బీజేపీ నేతలు బుధవారం ట్రై సైకిల్‌ను అందజేశారు. కదలలేని స్థితిలో ఉన్న వికలాంగుడైన అప్పారావు తన సమస్యను ఎమ్మెల్యే ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో మాట్లాడి ట్రై సైకిల్ అందేలా చూసినట్లు వారు తెలిపారు. బీజేపీ నాయకులు లక్ష్మణ్‌గౌడ్, వెంకులు ఇస్లావత్ హరి నాయక్, కృష్ణ పాల్గొన్నారు.

POST
Click మీ పేజీ ఇష్టం
సాక్షి
Complete Community



లంబోదర నమోస్తుతే..!

పార్వతీ తనయుడి సేవలో నగరవాసులు తరిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తిభావంతో గడుపుతున్నారు. ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణమే.. ఏ గల్లీలో వెతికినా ఆనంద సందోహమే! ఆ చిత్రాల్నే పలువురు 'సాక్షి' డివిజన్ వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేశారు.



రామంతాపూర్ శారదానగర్ డిలైట్ అపార్టుమెంట్‌లో కార్పొరేటర్ జ్యోత్స్న
(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)



మల్లికార్జున్‌నగర్‌లో పూజలు చేస్తున్న రవీందర్‌సాగర్
(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)



చక్రిపురంలో ఆకుల ఆంజనేయులు కుటుంబ సభ్యులు..
(చర్లపల్లి వాట్సప్ గ్రూప్)



పెద్ద చర్లపల్లిలో రుద్రగోని రాంచందర్‌గౌడ్ కుటుంబ సభ్యులు
(చర్లపల్లి వాట్సాప్ గ్రూప్)



హబ్సిగూడ డివిజన్ రామంతాపూర్ గణేష్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ భేతి స్వప్న
(రామంతాపూర్ వాట్సాప్ గ్రూప్)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...


మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48172
నంబర్‌లో సంప్రదించండి.



308 నిషాంత్, బోడుప్పల్



309 పానుగంటి, బోడుప్పల్



310 నాగరాజు, నాచారం



311 రాము, కాప్రా



312 సత్యదేవ్, నాచారం



314 శివ, రామంతాపూర్



315 శ్రావణి, రామంతాపూర్



316 దేవేంద్రగౌడ్, బోడుప్పల్



317 వర్ష, రామంతాపూర్



319 నరేష్, మల్లాపూర్



321 హాసిని, హబ్సిగూడ

నమో ఏకదంతాయ

నియోజక వర్గం పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లోని గణనాథులకు స్థానికులు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. మధ్యాహ్నం మండపాల వద్ద ఏర్పాటు చేస్తున్న అన్నదానలు పలువురి ఆకలిని తీరుస్తున్నాయి. సాయంత్ర మండపాల వద్ద నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. పలువురు నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.

–ఉప్పల్ జోన్ బృందం


గోకులేనగర్‌లో .. టీఆర్‌ఎస్ రాష్ట్ర యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, గడ్డం రవికుమార్


ఉప్పల్ లక్ష్మినారాయణ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న మేకల అనలారెడ్డి


రామంతాపూర్ యాదవ సంఘం వినాయక మండపంలో..


నాచారం నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు


నాచారం విలేజ్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న టీఆర్‌ఎస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి భేతి సుభాష్ రెడ్డి


ఉప్పల్ అంజనా మాలతి కాంప్లెక్స్‌లో వినాయకునికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు


గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా సత్యప్రసాద్


సత్యప్రసాద్

ఏఎస్‌రావునగర్: అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా సత్యప్రసాద్ (కాప్రా) ఎన్నికయ్యారు. కమలానగర్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జరిగిన ఎఐవైఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మహేష్ (కుత్బుల్లాపూర్), ఉపాధ్యక్షులుగా సోమాచారి (మేడిపల్లి), సదానంద్‌చారి(కుత్బుల్లాపూర్), సహాయకార్యదర్శులుగా బాలు (ఘట్‌కేసర్) సల్మాన్(అల్వాల్), కోశాధికారిగా మల్లిక (మేడిపల్లి)లతో పాటు 14 మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు.

108 నైవేధ్యాలతో గణేషుడికి పూజలు



నాచారం: నాచారం సాయిదుర్గా అపార్ట్‌మెంట్ వాసులు గణేష్ నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. బుధవారం 108 వంటకాలతో గణేష్‌కు నైవేధ్యాలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రవీందర్ గౌడ్ అపార్ట్‌మెంట్ కార్యదర్శి రామానందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

బోడుప్పల్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యాజ్యోతి ఇ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. చెంగిచర్లలోని విద్యాజ్యోతి ఇ టెక్నో స్కూల్‌లో బుధవారం నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ నీలిమా, పీఈటీ జ్ఞానేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కనుల పండువగా గణపతి నవరాత్రి ఉత్సవాలు


భవానీనగర్‌లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్

ఏఎస్‌రావునగర్: భవానీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భేతి సుభాష్‌రెడ్డి, కొత్త రామారావు, కాసం మహిపాల్‌రెడ్డి, మురళీపంతులు, సురేంధర్, కొత్త అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరాజు, సదాలక్ష్మీ, భుజంగంరెడ్డి, గోవింద్, ఈవీ. రమణ, రామకోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

చట్టాలకు మరింత పదును పెట్టాలి

ఎమ్మెల్యే ప్రభాకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్, సుబ్బారావు

ఉప్పల్: ప్రస్తుతం ఉన్న చట్టాలకు మరింత పదును పెట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఉప్పల్ కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్‌లో ఆలిండియా దళిత్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్‌లోను ఇవ్వడంతో బ్యాంకులు ఇబ్బందులు పెడుతున్నాయని దీంతో సకాలంలో లోన్లు అందక నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. బ్యాంకు లింకేజీలను తీసివేయాలని సూచించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆర్.సుబ్బారావు ఐఏఎస్ అధికారి చట్టం అమలు తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దేవేందర్, దళిత ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు జేబీ.రాజు, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు, వెంకటేశ్వర్లు, ఉప్పల్ తహసీల్దార్ రమేష్‌కుమార్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న సిల్క్ అండ్ కాటన్ ఎగ్జిబిషన్



ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సిల్క్ అండ్ కాటన్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ సందర్శకులతో కిటకిటలాడుతుంది. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు అక్బర్ మాట్లాడుతూ..ఎగ్జిబిషన్‌లో ఉప్పాడ, చందేరి సిల్క్ శారీస్, కలమ్‌కారి, వెంకటగిరి సిల్క్ శారీస్, రాజస్తాన్ కాటన్ శారీస్, జైపూర్ స్టోన్ జ్యూయలరీ, కొండపల్లి టాయ్స్ తదితర వస్తువులు సరసమైన ధరలకు లభిస్తామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 10.30 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుందని వివరించారు.

కాప్రా చెరువు వద్ద అర్ధరాత్రి టీఆర్‌ఎస్ నాయకుల హంగామా

ఏఎస్‌రావునగర్: కాప్రా చెరువు వద్ద గణేష ఉత్సవ సమితి, హెచ్‌బీకాలనీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య అనుచరుల మధ్య మంగళవారం అర్ధరాత్రి వాగ్వివాదం జరిగింది. తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వటం లేదంటూ కార్పొరేటర్ అనుచరులు వీరంగం సృష్టించారు. పోలీసులు జోక్యం చేసుకుని గొడవను సద్దుమణిగించారు. కాప్రా, ఏఎస్‌రావునగర్ కార్పొరేటర్లను దూషించటంతో వివాదం పెద్దదైంది. దీంతో ఆయా డివిజన్ నాయకులు విషయాన్ని టీఆర్‌ఎస్ ఉప్పల్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం భేతి ఇరువర్గాలను సముదాయించినట్లు తెలిసింది.

మహిళ అదృశ్యం


మహేశ్వరి (ఫైల్)

ఉప్పల్: భార్యభర్తలు గొడవ పడి భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 29న రామంతాపూర్ గణేష్‌నగర్‌కు చెందిన పోతాలు శ్రీను, ఇతని భార్య మహేశ్వరి (28) ఇద్దరు గొడవ పడ్డారు. మహేశ్వరీ ఓ ప్రైవేట్ కళాశాలలో ఉద్యోగిని. ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయిన మహేశ్వరి తన అమ్మవారి ఇంటికి వెళ్తున్నట్లు ఫోన్ చేసి తనకు మళ్లీ ఫోన్ చేయవద్దంటూ భర్తకు సమాచారం ఇచ్చి వెళ్లిపోయింది. తల్లిగారి ఇంట్లో సైతం మహేశ్వరి లేకపోవడంతో శ్రీను బుధవారం ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.